ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 26.02.2026 | సంపుటి :12 సంచిక : 218 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# పోలీసుల అదుపులో గణపతి!?



## స్టేట్‌గెస్ట్‌గా ప్రకటించాలని సర్కారు నిర్ణయం?

### ఆయన త్యాగాలను, గౌరవాన్ని తగ్గించకూడదని ప్రభుత్వ యోచన?

### మరో వారంరోజుల్లో మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం

**ఆయన ప్రస్థానం**
**ఆసాంతం భూస్వామ్య వ్యతిరేక, ఆదివాసీల హక్కులు, సాయుధ ప్రజాయుద్ధం**

**ఐదు దశాబ్దాల పాటు ప్రజా ఉద్యమాలతోనే తన జీవితం**



మావోయిస్టు పార్టీ అగ్రనేతలు ఒక్కొక్కరుగా లొంగుబాట పట్టిన నేపథ్యంలో ఆ పార్టీ సుప్రీం, మాజీ ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి గురించే ఇప్పుడు చర్చంతా. గత కొంతకాలంగా ఈ చర్చ సాగుతున్నప్పటికీ మంగళవారం దేవ్‌జీ సహా కీలక నేతలు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయిన దరిమిలా గణపతి ఆచూకీ ఎక్కడన్నది అందరినీ తొలుస్తున్న ప్రశ్న. అబూజ్‌మడ్‌లోనే ఉన్నారని ఒకసారి.. విదేశాలకు వెళ్లిపోయారని ఇంకోసారి.. నేపాల్‌లో మకాం కొనసాగుతోందని మరోసారి.. ఇలా ఎన్నోరకాల వార్తలు వ్యాపిస్తున్నాయి. అయితే వయోభారం, అనారోగ్యంతో ఉన్న ఆయన తెలంగాణ పోలీసుల అదుపులో ఉన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఐదు దశాబ్దాల పాటు రహస్య జీవితాన్ని గడిపిన ఆయన మరికొన్ని రోజుల్లోనే ప్రజలకు కనిపించనున్నారు. వారం రోజుల్లో గణపతిని మీడియా ఎదుట ప్రవేశపెట్టనున్నట్టు అత్యంత విశ్వసనీయ సమాచారం..!



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :**
తెలంగాణ ప్రభుత్వం మావోయిస్టుల గౌరవప్రద జీవనానికి భరోసా ఇస్తున్న తరుణంలో రాష్ట్ర పోలీసులు మావోయిస్టులను జీనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చేందుకు విశేష కృషి చేస్తున్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నేపథ్యంలో డీజీపీ శివధర్ రెడ్డి, స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో బృందాలు మావోయిస్టుల పట్ల నిఘా ఉంచారు. వారికి అన్నివిధాలా అండగా నిలుస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, బడే చొక్కారావు, నూనె నర్సింహారెడ్డిలు డీజీపీ సమక్షంలో అజ్ఞాతం వీడారు. ఇక ఆ పార్టీలో తెలంగాణ నుంచి 11 మంది మాత్రమే ఉన్నారని ప్రకటించిన పోలీసులు.. గణపతిని కూడా అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. ఈ మేరకు ఎస్ఐబీ అధికారులు ఆయనను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు తగిన కార్యచరణ కూడా సిద్ధం చేసినట్టు, వారంలోపే ఆయనను మీడియా ఎదుట ప్రవేశపెట్టనున్నట్టూ తెలుస్తోంది. అయితే ఆయన త్యాగాలను, ప్రజా జీవితాన్ని గౌరవించి తెలంగాణ రాష్ట్ర అతిథిగా (స్టేట్ గెస్ట్) ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం.

**ఆలస్యంగా పసిగట్టిన బృందాలు..**

ఐదారేండ్లుగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గణపతి వైద్య చికిత్స నిమిత్తం అడవిని విడిచి పట్టణ ప్రాంతాలకు చేరుకున్నట్టు తెలిసింది. ఆపరేషన్ కగార్‌పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్న సందర్భంగానే ఆయన నేపాల్‌కు చేరుకున్నారని ఓ చర్చ. కేంద్ర, రాష్ట్ర పోలీసులకు మాత్రం ఈ సమాచారం చాలా ఆలస్యంగానే తెలిసింది. పోలీసుల అదుపులోకి వచ్చి కొందరు కీలక నేతలు సరెండర్ కావడానికి ముందే గణపతికి సంబంధించిన వివరాలను సైతం కొంతమేరకు పోలీసు బలగాలు సేకరించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణ ఎస్ఐబీ బృందం ఆయనను సంప్రదించి తాజా అంశాలనూ ప్రస్తావించినట్టు సమాచారం. కగార్‌కు ముందు వరకు అబూజ్‌మడ్ నుంచి దిశానిర్దేశం చేస్తూ వచ్చి, తర్వాత ఆ ప్రాంతాన్ని వీడిన గణపతిని ఎట్టకేలకు తెలంగాణ

మిగతా 2లో..

**ఉపాధ్యాయుడి నుంచి ఉద్యమంవైపు..**

*1949 జూన్ 16న తెలంగాణలోని జగిత్యాల్ జిల్లా (అప్పటి కరీంనగర్ జిల్లా) సరంగాపూర్ మండలం బీర్‌పూర్ గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించారు. తండ్రి రైతు. ఆయన విజ్ఞాన శాస్త్రంలో డిగ్రీ (బీఎస్సీ), బీఈడీ పట్టభద్రులు. కరీంనగర్ జిల్లాలోని పాఠశాలలో ఉపాధ్యాయుడిగా మూడేళ్లు పనిచేశారు. ఉన్నత విద్య కోసం వరంగల్ వెళ్లినప్పుడు 1974–75 సమయంలో నక్సలైట్ కార్యకర్తలు నల్ల అదిరెడ్డి, కొండపల్లి సీతారామయ్యలతో కలిశారు. ఇది ఆయనను మార్క్సిజం–లెనినిజం–మావోయిజం ఆలోచనలవైపు మళ్లించింది. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్–లెనినిస్ట్ పీపుల్స్ వార్) ప్రారంభ సభ్యులలో ఒకరైన ఆయన, 2004లో పీపుల్స్ వార్ గ్రూప్, మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియా (ఎంసీసీఐ)ల విలీనం ఫలితంగా ఇప్పుడు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)గా పిలువబడే పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎదిగాడు. ఛత్తీస్‌గఢ్ బస్తర్ ప్రాంతంతో సహా భారతదేశంలోని రెడ్ బెల్ట్‌లలో ఆయన చురుగ్గా సాగారు. 2018 నవంబర్‌లో అనారోగ్య కారణాల రీత్యా ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఆయన భార్య సరస్వతి (అలియాస్ సుజాత), కుమారుడు లండన్‌లో ఉన్నారు. కానీ 43 ఏళ్లుగా కుటుంబం ఆయనను చూడలేదు.*

---

## రెవెన్యూ కార్యాలయాలకు సొంత భవనాలు

### తహసిల్, ఆర్డీవో కార్యాలయాల నిర్మాణం
### అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమిక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అద్దె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందిం చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో,

మిగతా 2లో..



---


## మీడియా అకాడమీ ఛైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి

# పదవీకాలం పొడిగింపు



**హైదరాబాద్(జనంసాక్షి):**
తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా కె. శ్రీనివాసరెడ్డి పదవీకాలం మరో రెండేళ్లు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ 24తో ఆయన పదవీకాలం ముగిసింది. దీంతో కొత్తవారిని నియమి స్తారని అంతా అనుకున్నారు. కానీ ప్రభుత్వం తిరిగి శ్రీనివాసరెడ్డికే అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో మరో రెండేళ్లపాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు. తన పదవీకాలం పొడిగించినందుకు ఆయన సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

---



## సీఎం రేవంత్‌తో అడోబ్ సీఈవో భేటీ

### ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్‌ఎనర్జీ తదితర అంశాలపై చర్చ

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన

మిగతా 2లో..

---



## మోదీ నా గ్రేట్ ఫ్రెండ్

- మాది నిజమైన స్నేహ బంధం: నెతన్యాహు
- ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకం
- ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రధాని మోదీ

2లో..

---

## సవాల్ స్వీకరించమంటే సైలెంట్‌గా వెళ్లిపోయారు

### ప్రధాని మోదీపై రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భారత్–అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని తాను సవాల్ విసిరి 24 గంటలు దాటినా మోదీ స్పందించలేదని అన్నారు. తన సవాల్ స్వీకరించలేక, మోదీ మరోసారి నిశ్శబ్దంగా ఇజ్రాయెల్ వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. 'గతంలో ఒకసారి ఎప్‌స్టీన్ ఆదేశాల మేరకు

మిగతా 2లో..

---

**ఏప్రిల్ 1 నుంచి ఈ20 పెట్రోల్**

## విక్రయం తప్పనిసరి

### కేంద్రం కీలక ఆదేశం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 2026 ఏప్రిల్ 1 నుంచి 20శాతం వరకు ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఇ20), కనీసం రిసెర్చ్ ఆక్టేన్ నంబర్ 95 కలిగిన ఇంధనాన్ని మాత్రమే విక్రయించాలని కేంద్రం ఆదేశించింది. 2026 ఫిబ్రవరి 17న చమురు మంత్రిత్వశాఖ విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశిత ప్రమాణాల ప్రకారం, 20 శాతం వరకు ఇథనాలు మిశ్రమం, కనీసం రాన్ 95 కలిగిన పెట్రోల్‌ను మాత్రమే చమురు సంస్థలు దేశవ్యాప్తంగా విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.

మిగతా 9లో..

---

## ట్రంప్ నోట మళ్లీ పాత పాట



### పాక్ భారత్ యుద్ధం నేనే ఆపానని పునరుద్ఘాటన
### స్టేట్ ఆఫ్ ది యూనియన్ కార్యక్రమంలో సుధీర్ఘ ప్రసంగం

**వాషింగ్టన్(జనంసాక్షి):** భారత్–పాకిస్థాన్ ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పాత పాటే పాడారు. ఈ రెండు దేశాల మధ్య అణు యుద్ధాన్ని తానే అడ్డుకున్నానని అన్నారు. అయితే, ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు గందరగోళానికి దారితీశాయి. తాను లేకపోతే పాక్ ప్రధాని చనిపోయేవారనే అర్థం వచ్చేలా ట్రంప్ మాట్లాడటం గమనార్హం. అసలేం జరిగిందంటే..అమెరికా కాంగ్రెస్ 'స్టేట్ ఆఫ్ యూనియన్' ప్రసంగంలో ట్రంప్.. యుద్ధాల అంశాన్ని ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో తాను ఎనిమిది యుద్ధాలు ఆపగలిగానని అన్నారు. ఈ సందర్భంగా భారత్–పాక్ ఉద్రిక్తతల గురించి ప్రస్తావిస్తూ.. "పాకిస్థాన్ ప్రధాని చెప్పారు.. నేను జోక్యం చేసుకోకపోతే 35 మిలియన్ల మంది ప్రాణాలు కోల్పోయేవారని" అంటూ వ్యాఖ్యానించారు. అయితే, ఈ మాట అనేటప్పుడు ఆయన విరామం లేకుండా చెప్పేసరికి.. "నేను లేకపోతే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పోయేవారని 35 మిలియన్ల మంది చెప్పారు" అనే అర్థం ధ్వనించింది. దీంతో ఒకింత గందరగోళం ఎదురైంది.కాగా.. భారత్–పాక్ ఉద్రిక్తతల గురించి గతంలోనూ పలుమార్లు ట్రంప్ వ్యాఖ్యలు

మిగతా 2లో..

**మరోసారి భారత్‌పై ట్రంప్ అక్కసు**
సోలార్ దిగుమతులపై 126 శాతం డ్యూటీ..!

2లో..

**భారత్‌కు భారీగా పెరిగిన చమురు దిగుమతులు**
సూపర్ ట్యాంకర్లను రంగంలోకి దింపిన వెనెజువెలా

---

## న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదు

- 8వ తరగతిలో 'న్యాయవవస్థలో అవినీతి' పాఠ్యాంశంపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు
- వెంటనే తొలగిస్తామని ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి' అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. పాఠ్యాంశం లోని భాగాలను తొలగించేందుకు నిర్ణయించింది. పాఠ్యాంశంలో ఆవిధంగా వచ్చి ఉండాల్సింది కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను

మిగతా 2లో..



---

## కుమ్మెర ఘటన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఇది మానవత్వానికే మచ్చ • పసిపాప కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

**నాగర్‌కర్నూల్(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన గొడవలో రెండు నెలల చిన్నారి మృతిచెందిన ఘటనలో దోషులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం కెటిఆర్ పరామర్శించారు. తమకు న్యాయం చేయాలని చిన్నారి కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. బాధిత కుటుంబం ఆందోళన చేస్తున్న

మిగతా 2లో..



---

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు..

- స్పీకర్ కోర్టులో కడియం, దానంల భవితవ్యం
- 27,28 తేదీల్లో తుది విచారణకు సిద్ధం

**హైదరాబాద్(జనంసాక్షి):**
తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ జరిపేందుకు శాసనసభ

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
26.02.2026

# కుమ్మెర ఘటన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

శిబిరం వద్దకి వెళ్లి వారితో మాట్లాడి ధైర్యం చెప్పారాయన. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఘోరాతి ఘోరమైన మానవత్వానికి మచ్చ తెచ్చే విధంగా చిన్నారిని హత్యచేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పసిగుడ్డు ప్రాణాలు తీసిన హంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మల్లన్న జాతరలో చిన్నారి తల్లి దర్శనం అడిగినందుకు ఆ పాపను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. దేవుడు దర్శనం అడిగిన పాపానికి.. దాడి చేసి మానవత్వానికే మచ్చ తెచ్చారని ఆగ్రహించారు. ఈ దారుణానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందేనని హెచ్చరించారు. పసిగుడ్డు ముఖం చూసి తండ్రిని వదలిపెట్టమని ప్రాధేయపడ్డ.. వదలకుండా కాలితో ఆ పాపను తన్నితే చనిపోయింది. యూనిఫామ్‌కి విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. రెండు నెలల పసిగుడ్డుకు కులం తెలుసా..?, మనుషులను చిన్నచూపు చూసి దర్శనానికి రానివ్వకుండా చేయడం ఘోరం. హంతకులు ఎవరైనా.. ఏ పార్టీవారైనా కచ్చితంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిది మందిని అరెస్టు చేయాల్సిందే. శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందే. పొత్తిళ్లలోని పసిగుడ్డును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాల్సిందే. న్యాయం జరిగేదాకా పోరాటం ఆపకండి. దుర్మార్గులను శిక్షించేదాకా వదిలిపెట్టొద్దు. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిదిమందిపై హత్యానేరం మోపకపోతే శాసనసభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. బాధిత కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటాం. కులం, మతం లేదు.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా మేం అండగా ఉంటాం' అని కేటీఆర్ భరోసా కల్పించారు.

ప్రకృతి వనాలపై పగబట్టడం దుర్మార్గమైన చర్య

కాంగ్రెస్ కబంధ హస్తాల్లో చిక్కుకుని రెండేళ్లుగా విలవిలలాడుతున్న తెలంగాణలో మనషులనే కాదు.. చివరికి పచ్చని చెట్లను కూడా బతకనివ్వడం లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రతి పల్లెలో పచ్చదనం ఉండాలనే మహోన్నత లక్ష్యంతో కేసీఆర్ నిర్మించిన పల్లె ప్రకృతి వనాలపై కూడా పగబట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. మహబూబ్ నగర్‌లోని దేవరకద్ర మండలం జీనుగురాలలో పల్లె ప్రకృతి వనంలోని 200 చెట్లను కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులే నిర్దాక్షిణ్యంగా నరికివేయడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. పదేళ్లపాటు ఆహ్లాద వాతావరణంలో కళకళలాడిన పల్లెలను అన్నిరకాలుగా ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ నిజస్వరూపం రోజుకో రూపంలో బయటపడుతోందని తెలిపారు. ఇప్పటికే చెక్ డ్యామ్‌లను పేల్చివేస్తున్నారని.. చెరువులను చెరబట్టారని వ్యవసాయాన్ని కుప్పకూల్చారని.. కులవృత్తులను కాలరాశారని పేర్కొన్నారు. ఇప్పుడు నీడనిచ్చే చెట్లను కూడా అడ్డంగా నరికేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ఈ దుశ్చర్యకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై కేసు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 'పల్లె కన్నీరు పెడుతుందో' అని మరోసారి పాడుకునే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ పార్టీపై తెలంగాణలోని ప్రతి గ్రామం తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు..

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణకు తమ వాదనలను వినిపించడంతోపాటు సాక్ష్యాధారాలను సమర్పించాల్సి ఉంటుందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. స్పీకర్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అడిగే ప్రశ్నలకు దానం, కడియం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బీఆర్‌ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నిరూపించుకోవడానికి అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది. గత నెల 18న ఈ కేసులో పిటిషనర్ పాడి కౌశిక్‌రెడ్డిని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. 19న కడియం తరఫు లాయర్లు వివేకానందగౌడ్‌ను ప్రశ్నించారు. స్పీకర్ జారీచేసిన విచారణ షెడ్యూల్ ప్రకారం బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు విచారణ ఉంటుంది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యాహ్నం 12:00 గంటలకు విచారణ చేపడుతారు. 28వ తేదీన ఉదయం 11:00 గంటలకు బీఆర్‌ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉంటుంది. ప్రతివాది స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తరఫున సాక్ష్యాధారాలను సేకరిస్తారు.

## మరోసారి భారత్‌పై ట్రంప్ అక్కసు

వాషింగ్టన్(జనంసాక్షి):అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌ను టార్గెట్ చేశారు. మన దగ్గరి నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే సోలార్ ఉత్పత్తులపై ప్రాథమికంగా 126 శాతం డ్యూటీ విధించారు. ఇండోనేసియాపై ప్రాథమిక సుంకాలను 86 శాతం నుంచి 143 శాతానికి పెంచారు. లావోస్‌పై 81 శాతం డ్యూటీ వేశారు. ఫారెన్ సబ్సిడీల ఆధారంగా రేటును నిర్ధరించినట్లు అమెరికా వాణిజ్య శాఖ వెల్లడించింది. ఈ మూడు దేశాల నుంచి అగ్రరాజ్యానికి దిగుమతి అవుతోన్న సెల్స్, ప్యానెల్స్ వంటి సోలార్ దిగుమతుల విలువ 4.5 బిలియన్ డాలర్లని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తమ సోలార్ ఉత్పత్తులపై ఈ దేశ ప్రభుత్వాలు అసంబద్ధ రీతిలో సబ్సిడీలు ఇస్తున్నాయని ట్రంప్ ప్రభుత్వం వాదిస్తోంది. అమెరికా ఫస్ట్ విధానానికి ట్రంప్ తొలి ప్రాధాన్యం ఇస్తున్నారు. స్థానిక తయారీని ప్రోత్సహించడానికి తాపత్రయపడుతున్నారు. ఈ అధిక డ్యూటీ కారణంగా అమెరికా వినియోగదారులు సోలార్ దిగుమతులపై ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలాఉంటే.. ప్రపంచ దేశాలపై ఇప్పటికే ట్రంప్ ఎడాపెడా విధించిన సుంకాలను అమెరికా సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలో ఈ డ్యూటీ విధింపు ప్రాధాన్యం సంతరించుకుంది.

## భారత్‌కు భారీగా పెరిగిన చమురు దిగుమతులు

కరాకస్:వెనెజువెలా తన చమురు ఎగుమతులను వేగవంతం చేసింది ఇందులో భాగంగా భారత్‌కు భారీగా చమురు పంపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీనికోసం 2 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును మోసుకెళ్లే సూపర్ ట్యాంకర్లను రంగంలోకి దింపినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. అమెరికాతో ఒప్పందం తర్వాత వెనెజువెలా చమురు వాణిజ్యంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయని రాయిటర్స్ పేర్కొంది. దాని ప్రకారం.. చమురుకు సంబంధించి అమెరికాతో ఒప్పందం ప్రారంభమైన తర్వాత నుంచి వెనెజువెలా చమురు వ్యాపార సంస్థలు వెనెజువెలా నుంచి చమురు ఎగుమతుల కోసం మొట్టమొదటిసారి వెరీ లార్జ్ క్రూడ్ ఆయిల్ క్యారియర్‌లను అద్దెకు తీసుకున్నాయి. దీంతో భారత్‌కు డెలివరీలు గణనీయంగా పెరుగుతాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. జనవరి నుంచి ట్రేడింగ్ సంస్థలు విటోల్, ట్రాఫిగురాలు ఈ చమురు ఎగుమతులు చేస్తున్నాయి. వెనెజువెలాకు చెందిన ప్రభుత్వ చమురు సంస్థ నిర్వహిస్తున్న జోస్ టెర్మినల్‌లో నిస్సోస్ కీ, నిస్సోస్ క్రైత్నోస్, అర్జానా అనే మూడు నౌకలకు మార్చిలో లోడింగ్ కోసం స్లాట్లను కేటాయించారు. ఈ మూడు భారత్‌కు రానున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో వెనెజువెలా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను ప్రారంభించిందని ఇటీవల అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ప్రైవేట్ రిఫైనరీ హెచ్‌ఎంఈఎల్‌లు చెరో ఒక మిలియన్ బ్యారెళ్ల చొప్పున చమురు కొనుగోలు చేశాయని తెలిపాయి.

# పోలీసుల అదుపులో గణపతి!?

ఎస్ఐబీ అదుపులోకి తీసుకోవడం గమనార్హం.

**గణపతి ఓ చరిత్రగా..**

ముప్పాళ్ల లక్ష్మణరావు గణపతిగానే కాకుండా శ్రీనివాస్, రాజన్న, రాజీ రెడ్డి, రాధాకృష్ణ, జిపి, చంద్రశేఖర్, అజిత్, సిఎస్ వంటి అనేక మారుపేర్లతో పిలుస్తారు. భారత వామపక్ష ఉద్యమ చరిత్రలో, ముఖ్యంగా నక్సలైట్‌–మావోయిస్టు ఉద్యమంలో అత్యంత కీలకమైన, దీర్ఘకాలిక నాయకుడు. 2004లో ఏర్పడిన నిషేధిత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) మొదటి ప్రధాన కార్యదర్శిగా 14 ఏళ్లు (2004–2018) నాయకత్వం వహించారు. ఆయన ప్రస్థానం భూస్వామ్య వ్యతిరేకత, ఆదివాసీల హక్కులు, సాయుధ ప్రజా యుద్ధం ఆశయాలతో ముడిపడి ఉంది. 1970ల ప్రారంభంలో నక్సలైట్ ఉద్యమంలో చేరారు. ఎమర్జెన్సీ (1975–77) సమయంలో అరెస్టు అయ్యారు. 1979లో జగిత్యాల జైత్రయాత్రలో పాల్గొన్నారనే ఆరోపణలతో వారంట్ వచ్చినప్పటి నుంచి నాలుగు దశాబ్దాలకుపైగా పోలీసులకు చిక్కలేదు. పీపుల్స్ వార్ గ్రూప్ ప్రారంభ సభ్యుల్లో ఒకరు. 1980లో కొండపల్లి సీతారామయ్య నేతృత్వంలో ఏర్పడిన పీపుల్స్ వార్‌లో వేగంగా ఎదిగి, ఆంధ్ర–ఒరిస్సా సరిహద్దు, నల్లమల అడవులు, దండకారణ్య ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారు. ఆదివాసీలను సంఘటితం చేయడం, భూస్వామ్యులపై దాడులు, భూమి పంపిణీ ఉద్యమాలు కొనసాగించారు. 1991–92లో కొండపల్లి సీతారామయ్య తర్వాత పీపుల్స్ వార్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన నాయకత్వంలో పీపుల్స్ వార్ బలపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని కరీంనగర్, వరంగల్, ఖమ్మం, తర్వాత ఛత్తీస్‌గఢ్ బస్తర్, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్రలో విస్తరణ ప్రజాయుద్ధం వ్యూహం అమలు చేశారు. 1990లో పోలీసు ఎన్‌కౌంటర్లు, ఆపరేషన్లు తీవ్రమైనప్పటికీ ఆయన నాయకత్వం కొనసాగింది.

న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే

## ఊరుకునేది లేదు

రాసి ఉండాల్సిందని కేంద్రం అభిప్రాయపడినట్టు ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా రాజకీయ నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వాలు ఎందుకు దాచిపెడుతున్నాయని ప్రశ్నించారు. ఎంపిక చేసి మరీ న్యాయవ్యవస్థనే నిలదీస్తున్నట్టు కనిపిస్తోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతి అంశాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది. విద్యార్థులు కేవలం సిద్ధాంత పరమైన అవగాహనకే పరిమితం కారాదని, వ్యవస్థలోని సవాళ్లు, లోపాలు, వాస్తవ పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్టు చెబుతోంది. లక్షలాది కేసులు, విచారణలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశంలో ప్రస్తావించింది. పాఠ్యాంశంలో తాజా మార్పుల వల్ల చిన్నారులలో న్యాయ వ్యవస్థపై ప్రతికూల భావన పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# సవాల్ స్వీకరించమంటే సైలెంట్‌గా వెళ్లిపోయారు



మీరు ఇజ్రాయెల్‌లో ఆటపాటలతో గడిపారు. మరి ఈసారి ఎవరి ఆదేశాల మేరకు దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఒప్పందం కుదుర్చుకొని వస్తారు?" అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. మంగళవారం భోపాల్‌లో జరిగిన కిసాన్ మహాచౌపాల్ ర్యాలీ ప్రసంగించిన రాహుల్, 'భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం తీవ్ర ఒత్తిడి మధ్య జరిగిందని ఆరోపించారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తరువాత ఆ రైతు వ్యతిరేక ఒప్పందాన్ని రద్దు చేసే ధైర్యం ప్రధాని మోదీకి ఉందా?' అని సవాల్ విసిరారు. ఈ ఒప్పందం రైతుల గుండెల్లో గుచ్చిన బాణంగా రాహుల్ అభివర్ణించారు. ట్రంప్ తన రెండో విడత పదవీకాలంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించిన ఆర్థిక ఎజెండాకు అమెరికా సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని, ఆయన తన పరిధిని దాటి ఈ నిర్ణయం తీసుకున్నారని సుప్రీంకోర్టు 6–3 మెజారిటీతో తీర్పునిచ్చింది.

**కాంగ్రెస్ విమర్శలు**

కాంగ్రెస్ పార్టీ కూడా ప్రధాని మోదీని ఎప్‌స్టీన్ కేసుతో ముడిపెడుతూ తీవ్ర ఆరోపణలు చేసింది. 2014 తర్వాత భారత్–ఇజ్రాయెల్ సంబంధాల రూపకల్పనలో ఎప్‌స్టీన్ కీలక పాత్ర పోషించాడని పేర్కొంది."ఇజ్రాయెల్–పాలస్తీనా విషయంలో భారత్ విదేశీ విధానం ఎప్పుడూ ద్వి–దేశ సిద్ధాంతంపైనే ఆధారపడి ఉండేది. అయితే 'అమెరికా–ఇజ్రాయెల్ లాబీ' దశాబ్దాల నాటి మన విదేశాంగ విధానాన్ని పూర్తిగా మార్చేసింది. సామాన్య ప్రజలకు జెఫ్రీ ఎప్‌స్టీన్ ఒక ఘోరమైన లైంగిక నేరగాడు కావచ్చు. కానీ మోదీ ప్రభుత్వ విదేశీ విధానానికి అతడొక హీరో. చనిపోయిన తరువాత కూడా ఎప్‌స్టీన్ మోదీ ప్రభుత్వ నిర్ణయాల్లో, విధానాల్లో జీవించి ఉన్నాడు" అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా ఆరోపించారు.

**రోబో నరేంద్ర మోదీ**

ఇటీవల ప్రధాని మోదీ తాను చిన్నతనంలో ఒక రోబోను తయారు చేశానని, దానికి మెడల్ కూడా వచ్చిందని చెప్పారు. ఇదే మాట ట్రంప్, నెతన్యాహు, ఎప్‌స్టీన్ కూడా చెబుతున్నారు. మేము 'నరేంద్ర మోదీ' అనే పేరుతో ఒక రోబో తయారు చేశాం. ఆయనే భారత ప్రధాని అని వారు అనుకుంటున్నారు." అని పవన్ ఖేరా వ్యాఖ్యానించారు.

## సీఎం రేవంత్‌తో అడోబ్ సీఈవో భేటీ

చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.

## పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు

- కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిందే'
- డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు
- కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు

బెంగుళూరు(జనంసాక్షి):కర్ణాటక మంత్రివర్గంలోకి కొత్త రక్తానికి అవకాశం కల్పించాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. పాత తరం నాయకులు ఎప్పటికీ కొనసాగలేరని, పార్టీ భవిష్యత్తు కోసం తాజా ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న శివకుమార్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు కేబినేట్?లో స్థానం కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతు తెలిపారు. తన కేబినేట్ సహచరుడు హెచ్?సీ మహాదేవప్ప చేసిన దళిత ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని శివకుమార్ తెలిపారు. మహాదేవప్ప చేసిన వ్యాఖ్యలను విన్నట్లు చెప్పారు. ఆయన హైకమాండ్‌కు దగ్గరగా ఉంటారని, మార్పునకు సంబంధించి మంత్రి మహదేవప్ప వద్ద సమాచారం ఉండి ఉంటుందని తెలిపారు. అందుకే దళిత నాయకుడు ముఖ్యమంత్రి కావాలని వ్యాఖ్యలు చేసి ఉంటారని అన్నారు. కానీ తన దగ్గర మాత్రం ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మంత్రుల వ్యాఖ్యలపై నిశ్శబ్దంగా ఉన్నారన్న విమర్శలపై శివకుమార్ స్పందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలను నియంత్రించాల్సింది ముఖ్యమంత్రే అని తెలిపారు. పార్టీకి సంబంధించిన విషయాలను తాను ఎప్పటికప్పుడు అధిష్ఠానంతో చర్చిస్తూ వస్తున్నానని తెలిపారు.

**ఢిల్లీకి వెళ్తా– అందులో కొత్త ఏం లేదు : డీకే**

తనను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఢిల్లీకి పిలిచారనే వార్తలపై స్పందిస్తూ, తనకు ఎలాంటి కాల్స్? రాలేదని స్పష్టం చేశారు. తన శాఖకు సంబంధించిన పనుల కోసం ఢిల్లీకి వెళ్లాల్సి ఉందని శివకుమార్ తెలిపారు. మంత్రి సతీశ్ జార్ఖిహోళి సీనియరు నాయకుడని, తనతో కలిసి కార్యాధ్యక్షునిగా సేవలు అందించారని పేర్కొన్నారు. వారానికి ఒకసారైనా తామిద్దరం మాట్లాడుకుంటామన్నారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే మా నాయకులందరి ఏకైక అజెండా అని చెప్పారు."నేను ఢిల్లీకి వెళ్తాను. దాని గురించి కొత్తగా ఏదైనా ఉందా? నేను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. నేను అనేక విద్యా సంస్థలను నిర్వహిస్తున్నా. ఆ విషయాలకు సంబంధించి నేను ఢిల్లీకి వెళ్తున్నా. హైకమాండ్ నాయకులను కూడా కలుస్తాను. అలాగే రాహుల్ గాంధీ, సోనియా గాంధీను కూడా కలుస్తా. ఇక మల్లికార్జున ఖర్గే ఇక్కడ బెంగళూరులో ఉంటారు. నేను ఆయనను ఇక్కడ కలుస్తాను' అని డీకే తెలిపారు.

## వ్యవసాయ ఎగుమతులకు సుంకాలు ప్రయోజనాలు తగ్గవు

### కేంద్రం స్పష్టీకరణ

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఎగుమతిదార్లకు మద్దతునిచ్చే పథకం కింద పన్ను ప్రయోజనాలను తగ్గించినప్పటికీ.. అవి వ్యవసాయ, ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తులకు వర్తించవని కేంద్రం మంగళవారం స్పష్టం చేసింది. దరెమిషన్ ఆఫ్ డ్యూటీస్ అండ్ టాక్సెస్ ఆన్ ఎక్స్‌పోర్టెడ్ ప్రొడక్ట్స్(ఆర్ఓడీటీఈపీ) పథకం కింద వస్తువుల తయారీ, పంపిణీ ప్రక్రియలో ఎగుమతిదార్లు కట్టే సుంకాలను రిఫండ్ చేస్తున్నారు. ఈ పథకం కింద వర్తించే రేట్లను తక్షణం అమల్లోకి వచ్చేలా సగానికి తగ్గిస్తున్నట్లు సోమవారం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్(డీజీఎఫ్‌టీ) ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తగ్గింపు రేట్లు ఐటీసీ హెచ్ చాప్టర్ 1–24 కింద వచ్చే ఎగుమతి ఉత్పత్తులకు వర్తించవని డీజీఎఫ్‌టీ స్పష్టం చేసింది. చాప్టర్ 1–24లో వ్యవసాయ, ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తులుంటాయి. ఆర్ఓడీటీఈపీ పథకానికి 2025–26లో రూ.18,232 కోట్లు కేటాయించగా, 2026–27లో రూ.21,709 కోట్లకు పెంచాలన్న ప్రతిపాదన ఉండేది. అయితే బడ్జెట్‌లో రూ.10,000 కోట్లు మాత్రమే కేటాయించారు.

## ట్రంప్ నోట మళ్లీ పాత పాట

చేశారు. యుద్ధం ఆపకపోతే 200 శాతం టారిఫ్‌లు విధిస్తానని ఆ రెండు దేశాలను తాను బెదిరించానని అన్నారు. అందువల్లే ఉద్రిక్తతలు ఆగిపోయాయంటూ ప్రచారం చేసుకున్నారు. అయితే, ట్రంప్ మాటలను భారత్ ఇప్పటికే ఖండించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌తో కాల్పుల విరమణకు సంబంధించి మూడో దేశం జోక్యం లేదని స్పష్టం చేసింది.

టారిఫ్‌లతో ఆదాయపు పన్ను భర్తీ: ట్రంప్
కాంగ్రెస్‌లో ప్రసంగం సందర్భంగా అమెరికా అధ్యక్షుడు పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఆధునిక ఆదాయపు పన్ను వ్యవస్థను భర్తీ చేయడానికి టారిఫ్‌లు విధించినట్లు తెలిపారు. విదేశాలపై మోపిన సుంకాలు అమెరికా ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తాయన్నారు. కోర్టు రూలింగ్ వచ్చినా.. ప్రత్యామ్నాయ మార్గాల్లో టారిఫ్‌లు కొనసాగుతాయని స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే ఒప్పందం చేసుకున్న దేశాలు ట్రేడ్ డీల్ కొనసాగించడానికే మొగ్గుచూపుతున్నాయన్నారు.

## రెవెన్యూ కార్యాలయాలకు సొంత భవనాలు

తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు.





# మోదీ నా గ్రేట్ ఫ్రెండ్

టెల్‌అవీవ్(జనంసాక్షి):రెండ్రోజుల పర్యటన కోసం ప్రధాని నరేంద్రమోదీ ఇజ్రాయెల్ చేరుకున్నారు. నెతన్యాహు సతీసమేతంగా ఘనస్వాగతం పలికారు. . అక్కడి నుంచి ఇరువురు నేతలు కారులో హోటల్‌కు వెళ్లారు. మోదీకి స్వాగతం పలికిన తర్వాత నెతన్యాహు ఎక్స్‌లో ఓ పోస్టు షేర్ చేశారు. 'ఇజ్రాయెల్ పర్యటనకు వచ్చిన నా స్నేహితుడు, మోదీకి నేను, నా భార్య సారా ఘనస్వాగతం పలికాం. గతంలో 2017లో మోదీ ఇజ్రాయెల్‌ను సందర్శించారు. తర్వాత నేనూ భారత్ పర్యటనకు వెళ్లాను. అది నిజంగా అసాధారణమైనది. వ్యక్తిగత సంబంధాన్ని పంచుకుంటాం. తరచుగా మాట్లాడుకుంటాం. మా మధ్య ఉన్న స్నేహం మా రెండు దేశాల మధ్య సంబంధాలను శక్తిమంతంగా ప్రతిబింబిస్తుందని నేను నమ్ముతున్నాను.'మేం నెస్సెట్‌లో జరిగే రిసెప్షన్‌కు హాజరవుతాం. తర్వాత జెరూసలేంలో జరిగే ఆవిష్కరణ కార్యక్రమానికి వెళ్తాం. మోదీ విందుకు ఆతిథ్యం ఇస్తాము. ఇద్దరం కలిసి రేపు యాద్ వాషెమ్‌ను సందర్శిస్తాము. ఆపై మా బృందాలతో కలిసి మరొక సమావేశాన్ని నిర్వహిస్తాము. ఇజ్రాయెల్–భారత్ మధ్య సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే ఆర్థిక, భద్రత, దౌత్య రంగాలలో వరుస ఒప్పందాలపై చర్చిస్తాం' అని పోస్టులో నెతన్యాహు రాసుకొచ్చారు. ఆ తర్వాత బెన్ గురియన్ ఎయిర్‌పోర్ట్ ఇరు దేశాల ప్రధానులు ఒక ప్రైవేట్ సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలోనే మోదీని తన గ్రేట్ ఫ్రెండ్‌గా నెతన్యాహు అభివర్ణించారు. ఆయనతో షేక్‌హ్యాండ్ ఇస్తూ 'ఇది నిజమైన స్నేహ బంధం!' అని అన్నారు. దీనికి మోదీ సరదాగా నవ్వుతూ ఆయనకు హగ్ ఇచ్చారు. కాగా, ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రవాస భారతీయులతో మోదీ ముచ్చటించనున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా నెతన్యాహుతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆవిష్కరణ రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వ్యవసాయం, సాంకేతికత, రక్షణ, భద్రత, వాణిజ్య అంశాల్లో ఒప్పందాలపై రెండు దేశాల బృందాలు చర్చించనున్నాయి. భారత్– ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం చేసే దిశగా నెతన్యాహుతో చర్చలు జరుపుతానని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకం : ప్రధాని మోదీ**

ఉగ్రవాదానికి తాము పూర్తి వ్యతిరేకమని, భారత్ అనేక దశాబ్దాలుగా ఈ సమస్యతో ఇబ్బంది పడుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించిన ఆయన.. ఉగ్రవాదంపై పోరులో ఆ దేశానికి పూర్తిగా అండగా ఉంటామన్నారు. ఇక్కడ ప్రసంగించిన తొలి భారత ప్రధానిని తానేనని, దీనిని గొప్ప గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. రెండోసారి ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. భారత్, ఇజ్రాయెల్‌లు ప్రాచీన నాగరికత కలిగిన దేశాలని గుర్తుచేశారు.

# తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. ÷ూజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు. కాగా ఎగ్జామ్ సెంటర్‌కు ఆలస్యంగా రావడంతో ఇంటర్ విద్యార్థినిని పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. తన తండ్రి డ్రాప్ చేస్తాడేమోనని ఎదురుచూసి చూసి, చివరకు ఆర్టీసీ బస్సులో రావడంతో ఎగ్జామినేషన్ సెంటర్‌కు 17 నిమిషాలు



ఆలస్యంగా చేరుకుంది. ఈ క్రమంలో అధికారులు పరీక్షకు అనుమతించకపోవడంతో.. సెంటర్ గేటు వద్దనే విద్యార్థిని కన్నీళ్లు పెట్టుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గొల్లపల్లికి చెందిన పిట్ల శరణ్య గొల్లపల్లి–బొప్పాపూర్ రాచర్ల జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నది. బుధవారం ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ ప్రారంభం కావడంతో తన తండ్రి ఎగ్జామ్ సెంటర్ ఎల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర దించుతానని చెప్పాడు. అయితే, పని చూసుకుని టైమ్ వరకు వస్తానని వెళ్లిన తండ్రి ఎంత సేపటికీ రాకపోవడంతో.. ఎగ్జామ్‌కు లేటవుతుందని గాబరాగాబరాగా బస్టాండ్‌కు వెళ్లింది. అక్కడ ఆర్టీసీ బస్సు ఎక్కి ఎగ్జామినేషన్ సెంటర్‌కు చేరుకుంది. కానీ అప్పటికే 9.05 గంటలు దాటిపోవడంతో అధికారులు శరణ్యను ఎగ్జామ్ సెంటర్2లోనికి అనుమతించలేదు. దీనిపై శరణ్య కాలేజీ సిబ్బందిని, ఉన్నతాధికారులను సంప్రదించింది. ఈ క్రమంలో తహశీల్దార్ సుజాత ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకుని, సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ క్రమంలో శరణ్య 17 నిమిషాలు ఆలస్యంగా ఎగ్జామ్ సెంటర్ వద్దకు వచ్చినట్లుగా అధికారులు నిర్ధారించారు. దీంతో ఆమెను పరీక్షకు అనుమతించలేదు. తమ భవిష్యత్‌కు సంబంధించిన పరీక్షలు రాసేటప్పుడు కచ్చితంగా సమయపాలన పాటించాలని తహశీల్దార్ సూచించారు.

## మెడికల్ కాలేజీల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్,ఫిబ్రవరి25(జనంసాక్షి):**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ చేయనున్నారు. ఈ మేరకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు..అభ్యర్థుల వివరాలు విడుదల చేసింది. ఈ నెల 28వ తేదీ వరకూ అభ్యంతరాల స్వీకరణకు గడువు విధించారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం మెరిట్ లిస్ట్ విడుదల చేయనున్న బోర్డు. మార్చి చివరి నాటికి ఉద్యోగాల్లో చేరనున్న కొత్త అసిస్టెంట్ ప్రొఫెసర్లు అని పేర్కొంది.

## యూకే ప్రయాణానికి ఈ–వీసా తప్పనిసరి

**నేటి నుంచి అమల్లోకి కొత్త డిజిటల్ వీసా వ్యవస్థ**

లండన్(జనంసాక్షి):యూకేలో కొత్త డిజిటల్ వీసా వ్యవస్థ నేటి నుంచి అమల్లోకి వచ్చింది. సంప్రదాయ వీసాల స్థానంలో ఈ–వీసాలను అందుబాటులోకి తెచ్చారు. యూకేకు వెళ్లే భారతీయులు ఇకమీదట ఈ–వీసా కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఇమిగ్రేషన్ స్టేటస్‌కు సంబంధించిన షేర్ కోడ్ ఉంటుంది. దీన్ని ఉద్యోగ సంస్థలు, యజమానులు తదితరులతో పంచుకునే అవకాశం కల్పించారు. ఈ కొత్త పద్ధతిలో పేపర్ ఆధారిత వీసా స్టిక్కర్ల స్థానంలో డిజిటల్ వీసాలను అమలు చేయనున్నారు. డిజిటల్ వ్యవస్థ అయినప్పటికీ.. బయోమెట్రిక్ నమోదు కోసం వీసాదారులు దరఖాస్తు కేంద్రానికి వెళ్లాల్సిందే. అయితే, ప్రాసెసింగ్ సమయంలో పాస్‌పోర్టును అక్కడే వదిలి వెళ్లాల్సిన అవసరం మాత్రం ఉండదు.

## మీరు మౌనం వీడకుంటే
# క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తాం

- సీఎంకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హెచ్చరిక
- కుమ్మెర ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్
- హైదరాబాద్లో పార్టీ శ్రేణుల నిరసన




**హైదరాబాద్ (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో పసికందు మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో బాగంగా బుధవారం హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. కుల దురహంకారులపై హత్యా కేసు నమోదు చేయాలనీ, ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి నింధితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని ప్లకార్డులు, జెండాలు, బ్యానర్లు పట్టుకుని ఆందోళన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ రజక సామాజిక వర్గానికి చెందిన మహిళ దేవాలయ ప్రవేశాన్ని అడ్డుకుని చిన్నారి హత్యకు కారకులైన గ్రామ సర్పంచ్ రామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డితో పాటు 8 మందిపై హత్యానేరం నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు బాధితుల ఫిర్యాదు తీసుకోకుండా, దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారని విమర్శించారు. బహిరంగంగా పోలీసులు హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే జిల్లా ఎస్పీ, డీఎస్పీ, కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన డీఎస్పీ, సీఐ, ఎస్లను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో జరిగిన సంఘటనపై తక్షణమే స్పందించాలనీ, లేకుంటే సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ద్వారా విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సీపీఐ(ఎం) నేత రామారావు హత్య కేసులోనూ పోలీసులు నిందితులను కాకుండా బాదితులనే వేధించారని విమర్శించారు. కుమ్మెర ఘటన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి మాట్లాడుతూ చిన్న చిన్న ఘటనలకు స్పందించే రాష్ట్ర మహిళా కమిషన్ మహిళపై దాడి, పసిపాప హత్యపై ఎందుకు మౌనంగా ఉందని నిలదీశారు. కమిషన్ పరంగా వెంటనే తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్, ఎండీ అబ్బాస్, బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వెంకటేశ్, జె బాబురావు, ఎంవీ. రమణ, ఆర్ శ్రీరాం నాయక్, పైళ్ల ఆశయ్య, టి స్కైలాబ్ బాబు, లెల్లల బాలకృష్ణ, ఉడుత రవిందర్తోపాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి

- అందరికీ అనుకూలంగా భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు బ్యూరో,ఫిబ్రవరి25(జనం సాక్షి):** ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులకు, ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా సుందరంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,గ్రంధాలయ చైర్మన్ బానోతు రవి చందర్,ములుగు మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి లతో కలసి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్ని నిర్మాణ పనులను నాణ్యత తో పూర్తి చేయాలని, అనుకున్న సమయానికి ముందుగానే అందుబాటులోకి తీసుకురావడానికి సంబంధిత అధికారులు, గుత్తేదారు చొరువ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐడి నుంచి సైబరాబాద్‌కు రెండు జాగిలాలు

- 18కి చేరిన జాగిలాల సంఖ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సిఐడి నుంచి రెండు పోలీస్ కేనైన్‌లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రిపోర్ట్ చేసినట్లు సిఎస్‌డబ్ల్యూ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ హనుమంతరావు తెలిపారు. ఈ రెండు కేనైన్‌లతో కలిపి ప్రస్తుతం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ జాగిలాల మొత్తం సంఖ్య 18కి చేరిందన్నారు. వీటిలో పేలుడు పదార్థాల గుర్తింపుకు 12, మాదకద్రవ్యాల గుర్తింపుకు 2, ట్రాకర్ జాగిలాలు 4 ఉన్నాయని చెప్పారు. సిఐడి నుంచి రిపోర్ట్ చేసిన కేనైన్‌లలో 'రానా' (బెల్జియన్ మాలినోయిస్, 4 ఏళ్లు), 'రాడో' (లాబ్రడార్, 10 ఏళ్లు) ఉన్నాయని వెల్లడించారు. నేరాల ఛేదన, పేలుడు పదార్థాల గుర్తింపు, ట్రాకింగ్ వంటి కీలక విధుల్లో ఈ కేనైన్‌లు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఏడీసీపీ తెలిపారు. బీడీ టీం ఆర్ఐ నాగరాజు సారథ్యంలో, ఆర్ఎస్ఐ వెంకటేష్ సహకారంతో ఈ కేనైన్‌ల సేవలు మరింత సమర్థంగా వినియోగంలోకి వస్తాయని పేర్కొన్నారు. పోలీస్ కేనైన్‌లను విధుల ప్రకారం విభజించారని తెలిపారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేనైన్‌లు ప్రముఖుల కార్యక్రమాలు, ప్రజా ప్రతినిధుల సమావేశాలు, యాంటీ సబోటాజ్ చెకింగ్, బెదిరింపు కాల్స్ వంటి సందర్భాల్లో ఉపయోగపడుతున్నాయని వివరించారు. ట్రాకర్ కేనైన్‌లు నిందితులను గుర్తించడం, మిస్సింగ్ వ్యక్తులు లేదా వస్తువులను వెతకడం, సాక్ష్యాలు కనుగొనడంలో దర్యాప్తుకు సహాయపడుతున్నాయన్నారు. నార్కోటిక్ కేనైన్‌లు గంజాయి, కొకైన్, మెతాంఫెటమైన్, ఓపియం, ఎండీఎంఏ, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలను గుర్తించడంలో కీలకంగా పనిచేస్తున్నాయన్నారు. సైబరాబాద్ పోలీస్ కే9 స్క్వాడ్ విభాగం జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటుతోందని తెలిపారు. నార్కోటిక్ కేటగిరీకి చెందిన కేనైన్ 'తేజ' 2024-25లో రాంచీలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో కాంస్య పతకం సాధించడంతో పాటు, హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా కాంస్య పతకం గెలుచుకుందన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేటగిరీకి చెందిన కేనైన్ 'రీనా' తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2024లో హైదరాబాద్‌లో, అలాగే 2025లో వరంగల్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకాలు సాధించిందని పేర్కొన్నారు. బ్రీడ్‌ల వారీగా లాబ్రడార్ బ్రీడ్‌కు చెందిన కేనైన్‌లు ఎక్కువగా ఉండగా, డోబర్‌మాన్, బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్‌ల కేనైన్‌లు కూడా సేవలందిస్తున్నాయి. లాబ్రడార్ బ్రీడ్ కెనడా మూలాలు కలిగి బ్రిటన్‌లో అభివృద్ధి చెందినదిగా, డోబర్‌మాన్ జర్మనీకి చెందినదిగా, బెల్జియన్ మాలినోయిస్ బెల్జియంకు చెందిన ప్రత్యేక శిక్షణ బ్రీడ్ అని తెలిపారు.

## ఇంటర్ పరీక్షలకు సైబరాబాద్ పోలీసుల పటిష్ట బందోబస్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరీక్షల నిర్వహణకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన సాయం అందిస్తున్నారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రతి కేంద్రం వద్ద పోలీస్ సిబ్బందిని నియమించి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు లేదా తప్పుడు అడ్రస్‌తో వేరే కేంద్రానికి చేరుకున్న వారిని వెంటనే గుర్తించి, పోలీస్ వాహనాల ద్వారా సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేర్చారు. ఇప్పటివరకు దాదాపు నలుగురు విద్యార్థులను సైబరాబాద్ పోలీసులు సరైన పరీక్షా కేంద్రాలకు చేర్చారు. పరీక్షల బందోబస్తును పరిశీలించేందుకు కుత్బుల్లాపూర్ ఏసీపీ బాల గంగిరెడ్డి కేంద్రాలను సందర్శించారు.

# ఆర్థిక మూలాలు పెంచేలా చేయాలి

- పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలి
- కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు
- బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష




**హైదరాబాద్, ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయండని మంత్రి సూచించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాలన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని, అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి చేయాలన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ఆర్థిక స్వావలంబన లభించే పథకాలను రూపొందించి అమలుచేద్దాం అని అన్నారు. తెలంగాణకు ఆర్థిక మూలాలు పెంచేలా పశుసంవర్ధకశాఖను అభివృద్ధి పరచాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు దిశానిర్దేశర చేశారు. . కొత్త ఆలోచనలతోనే పశుసంవర్ధక శాఖలో మార్పులు తీసుకురాగలమని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. పాడి పరిశ్రమ పరిపూర్ణంగా ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని వివరించారు. బడ్జెట్‌లో నిధులు ఎన్ని కేటాయించారనేది కాకుండా ఎంతమేరకు ఖర్చు చేశామనే ఆలోచన చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. బ్జడెట్ లో అధిక నిధులు కేటాయించేలా నివేదికలు తయారు చేయాలని అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వ పథకాలను రూపొందించాలని మంత్రి సూచించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి హర్యానా, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల మోడల్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో పథకాలను డిజైన్ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పశుసంవర్ధక, పాడి పరిశ్రమలో ఏం చేస్తే సక్సెస్ అవుతామో అధ్యయనం చేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్యకరమైన తెలంగాణను నిర్మిస్తేనే భవిష్యత్ బాగుంటుందని మంత్రి వాకిటి శ్రీహరి అభిప్రాయపడ్డారు. అందుకోసం స్వచ్ఛమైన పాలు, బలమైన పోషకాలు ఉన్న చికెన్, మటన్, చేపల ఉత్పత్తి రాష్ట్రంలో జరుగాలని మంత్రి శ్రీహరి అన్నారు. ఉన్నతాధికారులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధ్యతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని మంత్రి వాకిటి స్పష్టం చేశారు.పాడి రంగానికి సంబంధించి అన్ని అంశాలు బ్జడెట్‌లో పొందుపరచాలని, పాల ఉత్పత్తి, అందుకావాల్సిన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి శ్రీహరి అన్నారు. పాడి పరిశ్రమ బలోపేతం, సమన్వయం కోసం ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించుకోవాలని, దానివల్ల పాల ఉత్పత్తిని పెంచుకోవొచ్చని మంత్రి వాకిటి శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. వెటర్నరీ సంస్థల్లో మౌలిక సదుపాయాలు, ఉద్యోగుల సంక్షేమం వంటి అంశాలకు కూడా బ్జడెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం పశువులకు టీకాలు, ఔషధాల సరఫరా జరిగేలా, దానికి బ్జడెట్‌లో కేటాయింపులు ఉండాలని అధికారులకు మంత్రి వివరించారు. గతంలో లాగా కాకుండా పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయాలని మంత్రి అధికారులకు వివరించారు. ఈసమీక్ష సమావేశంలో రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య శాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్ ఈంఅ, డైరెక్టర్ గోపీ, డెయిరీ డెవలంప్‌మెంట్ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, పివి నర్సింహారావు వెటర్నరీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా.జ్ఞానప్రకాశ్, ఉన్నతాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బాసర ట్రిబుల్ ఐటీలో ఆగని ఆత్మహత్యలు

- ఇంజనీరింగ్ జరుగుతున్న మరో విద్యార్థి ఉరేసుకొని మృతి
- చదువుల పట్ల ఒత్తిడా? కుటుంబ సమస్యలా?





**బాసర, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా బాసరలోని పవిత్ర పుణ్యక్షేత్రమైనటువంటి చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో విద్యార్థుల కోసం గతంలో ట్రిబుల్ ఐటీ విద్యా సంస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయగా యూనివర్సిటీలో విద్యార్థుల ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేవు. బుధవారం ట్రిబుల్ ఐటీ లో ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతున్న వసంత (19) విద్యార్థిని బాలికల విద్యార్థి వసతి గృహంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటివరకు ఆత్మహత్యలతో చనిపోయిన విద్యార్థుల మరణానికి కారణము చదువుల ఒత్తిడి కారణమా? లేదా కుటుంబ సమస్యలా? యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళన చెందుతున్న సమయంలో పోలీసులు కొత్త విషయం చెప్పడంతో విద్యార్థులు ఆగ్రహానికి గురై వసంత ఆత్మహత్యకు సరైన కారణాలు చెప్పాలని డిమాండ్ చేస్తూ వీసీ చాంబర్ ను ముట్టడించినట్లు తెలుస్తుంది. దీంతో కళాశాల ఆవరణలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గణేష్ అని యువకుడితో వసంత ఐదేళ్లుగా ప్రేమలో ఉన్నట్టు సమాచారం అని దీంతో నిన్న మంగళవారం రాత్రి గణేష్ నుంచి ఫోన్ కాల్ రావడంతో... ఆ తర్వాత ఆమె మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ తర్వాత ఫోన్ కాల్స్ వాట్సాప్ బ్లాక్ చేసినట్టు గుర్తించారు. ఇందులో కొత్త విషయం ఏంటంటే గణేష్ అనే యువకుడు నిన్న రాత్రి హైదరాబాద్లోని ఓ హాస్టల్ లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో గణేష్ ఆత్మహత్య విషయం తెలుసుకున్న వసంత రాత్రి కత్తితో చేతికి, మెడకు గాట్లు వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. పోలీసులు తెలిపిన వివరాలకు యూనివర్సిటీలోని విద్యార్థులు మాత్రం వసంత ఆత్మహత్య పై అనుమానం వ్యక్తం చేస్తూ ... వసంత మెడపై చేతిపై గాయాలు ఉండడంతో అసలు ఏం జరిగిందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ అటు క్యాంపస్లో ఉన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వరుస ఆత్మహత్యలు జరుగుతున్న పరిస్థితిని చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతకుముందు వసంత మృతదేహాన్ని గుట్టు చప్పుడు కాకుండా ట్రిబుల్ ఐటీ సిబ్బంది భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించి గట్టి బందోబస్తు ఏర్పాటుచేసి ఎలాంటి సంఘటనలు జరగకుండా చూశారు. మరి ఈ మృతికి గల కారణము ఏమై ఉంటుందో, ఇటు చదువు పట్ల ఒత్తిడా... కుటుంబ సమస్యలా... లేదా ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మోడీకి ఇజ్రాయిల్ గుజరాత్ లాంటిదే

- సిపిఐ ఎంపి సంతోష్ కుమార్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** ప్రధాని నరేంద్ర మోడీకి ఇజ్రాయిల్ రెండో గుజరాత్ లాంటిదని సిపిఐ ఎంపి సంతోష్ కుమార్ విమర్శించారు. ప్రధాని మోడీ రెండురోజులపాటు ఇజ్రాయిల్ పర్యటన కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో గాజాలో మారణహోమం సృష్టించి వేలాది మంది పాలస్తీనియన్ల ప్రాణాలను బలితీస్తున్న ఇజ్రాయిల్‌ను మోడీ సందర్శించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెతుతున్నాయి. తాజాగా మోడీ ఇజ్రాయిల్ పర్యటనపై సిపిఐ ఎంపి సందోష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఇజ్రాయిల్‌ను సందర్శించడం ప్రధాని మోడీకి ఒక హాబీగా మారింది. ఇజ్రాయిల్ ఆయనకు రెండవ గుజరాత్. ఇజ్రాయిల్ మానవాళి ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించే దేశం. గాజాను లక్ష్యంగా చేసుకుని అమాయక ప్రజలను చంపుతోంది. మీకు తెలుసా..మోడీకి ఇజ్రాయిల్‌ని సందర్శించడం గుజరాత్‌ను సందర్శించడం లాంటిది' అని సందోష్ కుమార్ అన్నారు.

## ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం

- బిష్ణోయ్ లీగల్ టీమ్‌పై కాల్పులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** దేశ రాజధానిలో మరోసారి గ్యాంగ్‌స్టర్ల కదలికలు కలకలం రేపాయి. తీహార్ జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ లీగల్ టీమ్‌ను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటన ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో చోటుచేసుకుంది. లారెన్స్ బిష్ణోయ్ తరపున కోర్టు కేసులను వాదించే న్యాయవాదుల బృందం వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఈ దాడి జరిగింది. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా లీగల్ టీమ్ వాహనంపై కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ప్రాణాపాయం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీటీవీ (అఅ÷ఎ) ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది గ్యాంగ్ వార్‌లో భాగమా లేక లాయర్లను భయపెట్టడానికి చేసిన ప్రయత్నమా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## అకాల వర్షానికి కుప్పకూలిన మొక్కజొన్న

- కన్నీరు మున్నీరవుతున్న రైతులు



**కొత్తగూడ / గంగారం, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులు రైతన్నల ఆశలపై నీళ్లు చల్లాయి. చేతికొచ్చిన మొక్కజొన్న పంట నేలపాలవ్వడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.గ్రామాల వారీగా తీవ్ర నష్టం ముఖ్యంగా మండలంలోని ఎంచగూడెం, కోనాపురం, ఓటాయి గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా వందలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట పూర్తిగా నేలవాలింది.ఎంతో కష్టపడి, అప్పులు తెచ్చి సాగు చేసిన పంట, కోతకు వచ్చే సమయంలో ఇలా ప్రకృతి ప్రకోపానికి గురికావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.ఎకరాకు సుమారు 30 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని, ఇప్పుడు పంట చేతికి వచ్చే అవకాశం లేకపోవడంతో తీవ్ర నష్టాల్లో కూరుకుపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుకుంటున్నారు.

బుధవారం కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు గంగారం మండలంలోని కోమాట్లగూడెం ఉమ్మడి గ్రామ పంచాయతీ లోని రైతాంగాన్ని కోలుకోలేని దెబ్బ తీశాయి. మొక్కజొన్న పంట పూర్తిగా నెలమట్టం కావడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు..

# వినికిడి లోపంపై అవగాహన పెంచుకోవాలి

- హైదరాబాద్ కలెక్టర్ హరిచందన



**హైదరాబాద్ (జనంసాక్షి) :** వినికిడి లోపంపై అవగాహన పెంచుకోవాలని హైదరాబాద్ కలెక్టర్ హరిచందన అన్నారు. అంతర్జాతీయ కాక్లియర్ ఇంప్లాంట్ డే సందర్భంగా నగరంలోని మా ఈఎన్‌టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మాట్లాడుతూ వినికిడి లోపంపై సమాజంలో ఇంకా అవగాహన తక్కువగా ఉందని పేర్కొన్నారు. "మా కార్యాలయానికి వినికిడి సమస్యలతో బాధపడుతున్న పిల్లలను తల్లిదండ్రులు తీసుకువస్తున్నారు. హియరింగ్ ఎయిడ్స్ కోసం సహాయం చేయమని అభ్యర్థిస్తున్నారు. వారిలో చాలామందికి కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు అందుబాటులో ఉన్నాయనే విషయం తెలియదు. ఇకనుంచి ఇలాంటి పిల్లలను మా ఇఎన్‌టి డాక్టర్ మేఘనాథ్ దగ్గరికే పంపిస్తాం. మీతో పాటే నేనూ ఉంటా. అందరం కలిసికట్టుగా సహాయం చేద్దాం" అని ఆమె తెలిపారు. పేద కుటుంబాల పిల్లలకు అవసరమైన వైద్య సహాయం అందేలా ఒకవైపు ప్రభుత్వం, మరోవైపు వైద్య రంగాల సమన్వయం కీలకమని ఆమె అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు 700కు పైగా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించిన హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మేఘనాథ్ సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు.

కార్యక్రమంలో మాట్లాడిన డాక్టర్ మేఘనాథ్, వినికిడి పరీక్షలను శిశువు పుట్టిన వెంటనే నిర్వహించడం అవసరమని వివరించారు. "బిడ్డ బాగా వినగలిగితేనే మాట్లాడటం, నేర్చుకోవడం సాధ్యమవుతుంది. గ్రోత్ మైల్ స్టోన్స్ పరిశీలించినట్టే వినికిడి సామర్థ్యాన్ని పరిశీలించాలి. శబ్దాలకు స్పందిస్తున్నారా లేదా గమనించాలి. ఏమైనా అనుమానం ఉంటే వెంటనే నిపుణులను సంప్రదించి పరీక్ష చేయించాలి," అని సూచించారు.

కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ గురించి వివరించిన ఆయన, ఇది చెవి లోపలి భాగంలో పనిచేసే ఎలక్ట్రానిక్ పరికరం అని తెలిపారు. సాధారణ హియరింగ్ ఎయిడ్స్ తో ప్రయోజనం లేని పరిస్థితిలో తీవ్రమైన వినికిడి లోపం ఉన్న పిల్లలకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. సమయానికి సర్జరీ చేసి, అనంతరం అవసరమైన స్పీచ్ థెరపీ, రిహాబిలిటేషన్ అందిస్తే పిల్లలు సాధారణ పాఠశాలల్లో చదువుతూ ఇతరులతో సమానంగా రాణించగలరని వైద్య నిపుణులు తెలిపారు. "ఆలస్యం అయితే స్పీచ్ పై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి తొందరగా గుర్తించి చర్యలు తీసుకోవడం అత్యవసరం," అని డాక్టర్ మేఘనాథ్ పేర్కొన్నారు.

పేద పిల్లల కాక్లియర్ సర్జరీలకు సహకరిస్తున్నందుకు జిల్లా కలెక్టర్‌కు ఈఎన్‌టీ హాస్పిటల్స్ సీఎండీ సునీత జి. కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తమకు సపోర్టుగా ఉన్న రోటరీ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ కు చెందిన శివాని, రాజశేఖర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు చేయించుకున్న అనేక మంది పిల్లలు తమ ప్రతిభను ప్రదర్శించారు. పాటలు పాడటం, నృత్యాలు చేయడం ద్వారా తల్లిదండ్రులు, వైద్యులు, అతిథులను ఆనందపరిచారు. ఒకప్పుడు శబ్దం వినిపించని ఈ చిన్నారులు, ఇప్పుడు వేదికపై ఆత్మవిశ్వాసంతో నిలబడి తమ అనుభవాలను పంచుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం వినికిడి లోపంతో బాధపడుతున్న చిన్నారులకు ఆశాకిరణంగా నిలవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# అనేక విధాల దారి తప్పిన చరిత్ర పరిణామం



దశాబ్దాలుగా అనేక విధాల దారి తప్పిన సామాజిక వర్గాల చరిత్ర అభివృద్ధి, పరిణామం , రాజకీయ ప్రాతినిధ్యం... పరిశీలిస్తే సమాజం వెనక్కి నడుస్తున్న విషయం ఇట్టే తెలిసి పోతుంది. జనాభా దామాషా ప్రాతిపదికన ప్రతినిధులు ఎన్నిక కావాల్సి ఉండగా ఆయా సామాజిక వర్గాలకు రోజు రోజుకు కొత్త పద్ధతులతో నిరోధించ పడుతున్నాయి. 1971 నుండి ఒక రకంగా 1989 నుండి మరొక రకంగా చరిత్ర పరిణామం దారి తప్పించ బడింది. రాజ్యాంగ నిర్మాతలు ఏం ఆశించారు ఏం జరుగుతూ వచ్చింది?

రాజ్యాంగ నిర్మాతలు ప్రజలకు ఉపాధి, ఉద్యోగ కల్పన, పరిశ్రమలు జాతీయీకరణ, విద్య, వైద్యం తదితర, రంగాలు, ప్రాజెక్టులు, రోడ్లు రైల్లు, రేడియో, టెలిఫోన్ తో సహా, పలు ప్రభుత్వ సంస్థల స్థాపన, విస్తరణ, ఉద్యోగులకు, కార్మికులకు జీవన ప్రమాణాలు, జాబ్ సెక్యూరిటీ, బ్యాంకులు, సహకార రంగాలు, గ్రామీణ సేవల విస్తరణ, మూఢ విశ్వాసాల నిర్మూలన, శాస్త్రీయ అవగాహన, సైన్సు టెక్నాలజీ ఫలాలు ప్రజలకు అందడం ఆశించారు.. భారీ పరిశ్రమలు, భూముల జాతీయీకరణ అంబేద్కర్ లక్ష్యం. మొదటిసారి 1967 – 1971 నుండి పరిణామాలు
వక్ర మార్గం పట్టించ బడ్డాయి. యుద్ధంతో బంగ్లాదేశ్ ఏర్పడింది. ఆ ఉత్సాహంలో ప్రజల సామాజిక వర్గాల ప్రాతినిధ్యం దూరమైంది. 1975 జూన్ లో ఎమర్జన్సీ విధించడంతో పూర్తిగా పరిణామం వక్రీకరించబడింది. 1989లో మండల కమిషన్ నివేదికను వ్యతిరేకిస్తూ వి పి సింగ్ ప్రభుత్వాన్ని కూల్చేసి కమండల్ బాబ్రీ మసీదు రామ జన్మ భూమి పేరిట మరోసారి చరిత్ర పరిణామం వక్రీకరించ బడింది. ఆ వెంటనే

సమాజం ప్రపంచీకరణ పేరుతో మరో కోణంలో పరిణామం వెనక్కి తిరిగింది. ప్రభుత్వ రంగం విస్తరిస్తే సామాజిక వర్గాలకు రిజర్వేషన్లతో ఉద్యోగ భద్రత, జీవన భద్రత ఉంటుందనుక న్నారు రాజ్యాంగ నిర్మాతలు. ఆ ఆశలన్నీ ఒకటొకటిగా కళ్ల ముందే కరిగి పోయాయి. ప్రజలే, ప్రజా ప్రతినిధులుగా ఎదుగుతారని కన్న కలలు పగటి కలలుగా మిగిలి పోయాయి. చివరకు ఓట్లను కొనుక్కునే, ఓటును అమ్ముకునే దుస్థితికి ప్రజాస్వామ్యం దిగజార్చ బడింది. ప్రయివేటీకరణతో ప్రయివేటు వ్యక్తులు సంపన్నులై ఆ డబ్బును అధికారంలోకి రావడానికి వెచ్చించి అధికారంతో పాటు మరింత సంపాదించే రహదారిగా రాజకీయాలు మారి పోయాయి. ఇక ప్రజలు పోటీ చేసి గెలవడం అనే మాట దుస్సాహసం అనుకునే బ్రైన్ వాష్ చేయబడింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఆచరణలో ప్రజాస్వామ్యాన్ని హరించి 125 రాజకీయ కుటుంబాలకు ప్రజాస్వామ్య ఎన్నికలు పరిమితమైంది. పార్టీ నాయకత్వాన్ని పార్టీ సభ్యులు ఎన్నుకోవాల్సిన విధానం లేకుండా పోయింది. అధినాయ కత్వంపై ఆధార పడే డిపెండెంట్ నాయకత్వం రూపొందించ బడింది.

1994 లో దేశంలో, రాష్ట్రంలో కాన్సీరాం ఇచ్చిన స్ఫూర్తితో



ఎంతో మంది యువకులు పేదలు పోటీ చేసారు. ఇపుడా పరిస్థితులు ఏమై పోయాయి? ఆయా సామాజిక వర్గాలు అధికారంలోకి రావడం ఏనాటికి జరిగేను? భారత దేశాన్ని పరిపాలించడమే మా లక్ష్యం అన్న కాన్సీరాం నినాదం ఇంటింటా మారుమోగిన ముప్పయి ఏళ్ల తరువాత ఆ నినాదం ఎందుకు మూగ బోయింది? సోషలిజం, సెక్యులరిజం, స్వేచ్ఛ సమాత్వం సౌభ్రాతృత్వం, ప్రతి ఒకరికి ఆత్మ గౌరవం అనుకున్న రాజ్యాంగ లక్ష్యాలు ఏమైపోతున్నాయి. సమస్త కులాల వర్గాల మతాతాల మధ్య సామరస్యం సహజీవన సహృదయ సంస్కృతి ఏమై పోతున్నది? స్వార్థ రాజకీయాలను, విద్వేష ప్రచారాలను అరికట్టే ప్రజాస్వామిక శక్తులు ఏమై పోయాయి?,

1990 లో ప్రపంచీకరణ ప్రయివేటీకరణతో సామ్రాజ్య వాద విస్తరణ మరో మలుపు తిరిగింది. నేషనలైజేషన్ స్థానంలో లిబరలైజేషన్, ప్రయివేటీకరణ మొదలైంది. దాంతో సామ్రాజ్య విస్తరణను అడ్డుకొని ఎదగాలన్న ఉద్యమాలు సమకాలీనత కోల్పోయాయి. సిపిఐ, సిపియంతో సహా నక్సలైట్, మావోయిస్టు పార్టీలు ఉద్యమాలు ప్రపంచీకరణ ప్రయివేటీకరణతో
సమకాలీనత కోల్పోయాయని గుర్తించ లేక పోయాయి. తమను తమను తాము మార్చుకోలేక గిడస బారి పోయాయి. ప్రపంచీకరణతో లెనిన్ ప్రతిపాదన స్థానంలో తిరిగి మార్క్సు ఎంగెల్సుల ప్రతిపాదనకు సమకాలీనత ఏర్పడింది. గ్లోబలైజేషన్ లో చాలా విచిత్రంగా ప్రపంచ కార్మికులారా ఏకం కండి స్థానంలో ప్రపంచ పారిశ్రామిక వేత్తలు ఏకమయ్యారు. ఏకం కండి అనిచెప్పే ఏక పార్టీ వ్యవస్థ కోరే శక్తులు అనేక రకాలుగా విడి పోయి మార్క్సు చెప్పింది ఆచరణలో సాధ్యం కాదు అని నిరూపించారు. అలా వామ పక్షాలు నిర్వీర్యమైపోయాయి.

మరోవైపు కలిసి పని చేయాల్సిన జనతాదళ్ లోని శక్తులు మరింత సంఘటితం అవ్వాల్సింది పోయి ముక్క చెక్కలుగా విడి పోయారు. మహాసభ అని పేరులోనే కలిగి వున్న కాంగ్రెస్ పార్టీ స్వార్థానికి , అసూయలకు సయోధ్య కోల్పోయి అనేక పార్టీలుగా విడిపోతూ ప్రాంతీయ పార్టీలుగా కొడిగడుతూ వచ్చాయి. జనతా దళ్, కాంగ్రెస్ , జాతీయ పార్టీలుగా ప్రాభవం తగ్గి ఆరెసెస్ బిజేపీ ప్రాభవం పెరిగుతూ వచ్చింది. బలమైన జాతీయ పార్టీలు పోయి యుపిఏల స్థానంలో ఎన్డీయేల కలయికల అధికార పంపిణీ పెరుగుతూ వచ్చింది. ఆయా రాష్ట్రాల, ప్రాంతాల ప్రయోజనాల పరిరక్షణకు ప్రాంతీయ పార్టీలు ఫెడరల్ స్ఫూర్తితో ఎదుగుతూ వచ్చాయి. నిజానికి ఈ క్రమం 1967 నాటికే ఏర్పడి సగం రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. కాని బ్యాంకుల జాతీయీకరణ, బంగ్లాదేశ్ కోసం యుద్ధం , ఆ తరువాత విధించిన ఎమర్జెన్సీ చరిత్ర పరిణామాన్ని పక్కదారి పట్టించింది. అయినా జనతా పార్టీ ఏర్పడి అధికారం సాధించి పూర్తి కాలం కలిసి వుండ లేక స్వార్థాలతో విడిపోయింది. మరిన్ని చీలికలు. వీటన్నిటికి ఆర్థిక పరిణామాలేమీ లేవు. సామాజిక పరిణామాలు కూడా కారణం కాదు.కేవలం వ్యక్తుల, ఆయా పార్టీ నాయకుల స్వార్థం కారణం. చివరకు కలిసి పని చేయాల్సిన జనతాదళ్ విడిపోయి విడి పార్టీలుగా మారి కలవని దశకు చేరాయి. మాయా వతి కలుపుకోవాల్సిన వారిని కలుపుకోలేక పోయింది. ఇక తెలంగా ణ విషయానికి వస్తే లక్షలాది ప్రజల ఉద్యమాలు, త్యాగాలు, 1200 మంది బలి దానాలు దళిత ముఖ్యమంత్రిని చేయక పోగా ఒక కుటుంబం గుప్పిట్లో బందీ అయింది. ఇలా ఉద్యమ చైతన్యంతో అస్సాంలో అధికారంలోకి వచ్చినట్టు తెలంగాణలో జరగకుండా, సమాజిక వర్గాలు అధికారంలోకి రాకుండా సామాజిక పరిణామాలు వక్రీకరించ బడ్డాయి. తమిళనాడులో 1967 నుండి సామాజిక వర్గాల చరిత్ర పరిణామం సజావుగా సాగుతూ వస్తున్నది. దశాబ్దాలుగా ఎప్పటికప్పుడు యుద్దాల పేరిట, ఇందిర హత్యానంతరం సానుభూతి పేరిట, మండల్ రిజర్వేషన్ వ్యతిరేకత పేరిట, రాముని పేరిట, హిందూ ముస్లిం విద్వేషాలు పేరిట సామాజి వర్గాల అభివృద్ధి, అధికారం, పరిణామాలు వక్రీకరించ బడుతున్నాయి. ఈ విషయం అర్థం చేసుకుంటే మాలలు మాదిగలు ఒక్కటి అవుతారు... బీసీ సంఘాలు, కుల సంఘాలు ఒక్కటవుతాయి. ప్రయివేటీకరణ స్థానంలో జాతీయీకరణ ఉద్యమాలతో బహుజన శక్తులు వామ పక్షాలు, కాంగ్రెస్ లోని బహుజనులు ఒక్కటై చరిత్ర గతి మార్చుతారు. దశాబ్దాలుగా వక్రీకరించ బడిన బడిన సామాజిక పరిణామాలు సక్రమ మార్గంలో సాగుతాయి.



**- బి ఎస్ రాములు**
**సామాజిక తత్వ వేత్త**
**ఫో: 8331966987**



# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రత్యేకంగా నగదు రహిత ఆరోగ్య భీమా పథకం ప్రవేశపెట్టడం చాలా సంతోషకరమైన విషయం దీనివలన దాదాపు 8 లక్షల మందికి లబ్ధి జరుగుతుందని తెలుస్తున్నది ఇదే రీతిలో సింగరేణి డిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని గత సంవత్సరాలుగా కోరుతూనే ఉన్నాము ప్రస్తుతం 40,000 రూపాయల చెల్లింపుతో జీవితాంతం భార్యాభర్తలు ఇరువురికి కలిపి 8 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. అయితే కొన్ని దీర్ఘకాల వ్యాధులకు ఉచితంగానే వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారు మరియు సింగరేణి దవాఖానాలలో ఉచితంగా అవుట్ పేషంట్ వైద్య సౌకర్యాలు అందిస్తున్నారు దినదినం పెరుగుతున్న వైద్య ఖర్చులతో మరియు కొత్తగా పుట్టుక వస్తున్న రోగాలకు ఈ ఎనిమిది లక్షలు సరిపోవడం లేదు ఫలితంగా సరియైన వైద్యం కోసం తల్లడిల్లి అల్లాడిపోతున్నాం చాలీచాలని పెన్షన్ తో వయోభారంలో రోగాలకు సరియైన వైద్యం చేయించుకోలేక బ్రతుకుతును కొనసాగిస్తున్నాము మెరుగైన ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు డాక్టర్ వివేక్ వెంకటస్వామి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు అనేకసార్లు మొరపెట్టుకున్నాము ప్రజా పాలన ప్రజావాణి కార్యక్రమాల్లో కూడా విజ్ఞాపన పత్రాలు అందజేసినాము గత శాసనసభ సమావేశాలలో రాంగుండం మాన కొండూర్ శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ
ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన ఫలితం శూన్యం నూతనముగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ కు కూడా విన్నపము చేసినాము సింగరేణి రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ప్రత్యేక ప్రతిపత్తిగల సంస్థ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి సింగరేణి ఇతోదికముగా నిధులు సమకూరుస్తుంది కానీ సంస్థ నుండి వేరుపడిన రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం పట్ల దృష్టి పెట్టడం లేదు తెలంగాణ అభివృద్ధికి తోడ్పడుతున్న విధంగా సంస్థ లాభాలకు పునాదులు వేసిన స్వంత రిటైర్డ్ ఉద్యోగులకు కూడా వైద్య సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు సత్వరమే చేపట్టాలి హైదరాబాదులో ఏర్పాటు చేయనున్న సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని విధముల ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలి
మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తారని చాలామంది ఆశతో ఎదురుచూసి ఫలాలు అందకుండానే కనుమరుగవుతున్నారు జీవిత చరమాంకంలో ఉన్న మాకు అన్ని విధముల ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని ప్రాధేయపడుతున్నాం బొగ్గు ఉత్పత్తికి అహర్నిశాలు చెమట రక్తం దార పోసి కష్టించి పని చేసినాము ప్రకృతికి విరుద్ధంగా గాలి వెలుతురు లేని చోట విధులు నిర్వహించినాము మా దీనగాధ చేసిన కష్టాన్ని గుర్తించి కోల్ ఇండియా తో సంబంధం లేకుండా సింగరేణి ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించుటకు సానుభూతితో పరిశీలించండి

**దండంరాజు రాంచందర్ రావు**
**అధ్యక్షుడు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కాప్ర హైదరాబాదు**
**9849592958**

## నా చిట్టి తల్లి

మానవ మృగమైన.
ఓ... కామాందుడి
కామానికి బలై
బతుకు ఆగమై
ఆకాశ తారలా
మిగిలె
నా బిడ్డ
నా కలల కళలు
కన్నీటి పాలేయే
నా హృదయం
ప్రతి ఉదయం
ఉప్పెనే
నా జీవితం బరువై
అడుగులు కదలక
ప్రతి అడుగు
ఓ ప్రశ్నగా మిగిలే
నా హృదయం
ముక్కలై
నా కనులు జడివానై
కురిసి
కడుపు చెరువై
తరుక్కుపోబట్టే
నా ప్రాణం గిలగిల
కొట్టుకోబట్టే
వెన్నెల వాకిట
ముంగిట ముగ్గులో
పసినవ్వులు
పువ్వులై
విరబూస్తుంటే
మసక బారే
నాకనులు
నిదురబోయిన
నా తలపుల
అమ్మా అమ్మా అని
పలుమార్లు
పిలిచినటుల
ఆ...పిలుపులు
అటుల నా
తల దిండు
తడిసి మడులు
కడుతున్న వైనం
నా జీవితం నాకు
బండగా మారి
క్షణం క్షణం ప్రతి
క్షణం
ఎగతాలి అగుచుండే
ఇదేనా సమాజంన.
ఓ...స్త్రీ జీవితం
ఇదేనా
ఓ భరతనారి
భవితవ్యం
ఇంతేనా
ఓ... ఆడ కూతురి
జీవితం
నా హృదయం
రగులుతుంది
నా కన్నీరు రక్త
కన్నీరై
ఏరులై పారుతుంది
ఇలాంటి ఘటనలు
ఆగాలి
చరమగీతం పాడాలి
ప్రతి స్త్రీ
అపరకాళియై
అడుగులు వేయాలి



**రేణుకుంట్ల శ్రీదేవి**
**కురవి, మహబూబాబాద్**

# "అంతరంగంలో ఆత్మాన్వేషణ డా. పూసపాటి వేదాద్రి భావప్రపంచం"

వ్యక్తికి రాజకీయ స్పృహ లేకున్న, సామాజిక స్పృహ లేకున్న,సాహిత్య స్పృహ ఉండాలంటారు గుంటూరు శేషేంద్ర శర్మ. సాహిత్యం వ్యక్తిని శక్తివంతం చేస్తది."సహిత స్వభావ: సాహిత్యమ్ " హితేన సహితం సాహిత్యమ్" హితంతో కూడుకున్నది హితాన్ని చేకూర్చేది సాహిత్యం.

" విశ్వ శ్రేయ: కావ్యమ్ " సమాజానికి మేలు చేకూర్చేది సాహిత్యం అవుతుంది.

Human beings have a tragic habit of remembering the things that would be smart to forget and forgetting the wonderful things. మనము గతంలోని విషాదాన్ని తోడుకుంటూ విషపూరితమవు తున్నాము, ఈ ప్రకృతిలో వున్న అద్భుత విషయాలు పరికించడంలో అంధులమవుతున్నాము. Abundance is natureµs way.Thereµs no scarcity of flowers. సంవృద్ధి అనేది ప్రకృతి మార్గం, ప్రకృతిలో ఎటువంటి కొరత లేదు. అదేవిధంగా సాహిత్యం తరగని సముద్రం.

"దేశం నిన్ను ఈనాడు దవడల్లో చేర్చుకుని నములుతుంటే నీకు చిన్నతనంలోనే ముసలితనం వచ్చింది " ఉంటారు ఓ మహా కవి. అక్షరం అజరామరం. అక్షరం అమితానందం. మనిషిని సాహిత్య అభి రుచికి దూరం చేసి శవంగా తయారు చేశాం. తరాలు తయారు చేయడం అంటే తమాషాకాదు. అది సాహిత్యం తోనే సాధ్యం. కొత్త తరానికి కోకిల ఏమిటో తెలియదు ఉగాదిని గుర్తించటానికి గ్రామ, గ్రామాలు ఏడుస్తున్నాయా.. సాహిత్యం వ్యక్తికి హత్తుకుపోయేలా చేయటం ప్రతి ఒక్కరి విధి.

I am not afraid of an army of lions led by a sheepÑI am afraid of an army of sheep led by a lion. అలెగ్జాండర్ ది గ్రేట్ అన్న వాక్యాలు నేటి వ్యవస్థకు అద్దం పడతాయి. ఇలాంటి వ్యవస్థకి తన కవితలతో, సమీక్షలతో సంస్కరించే ప్రయత్నం చేసే కవి పుస్తక సమీక్షకుడు డాక్టర్ పూసపాటి వేదాద్రి. "Brilliant !" enthused the billionaire. అలాంటి అక్షర బిలియనీర్ పూసపాటి వేదాద్రి. పుస్తకం చదివినంత మాత్రాన పూర్ణత్వం సిద్ధించదు, హృదయంతో ఆలోచించాలి. హృదయంతో సమీక్షించే హృదయ సమీక్షకుడు, సమీక్షా హృదయుడు వేదాద్రి. పులి పిల్ల కావాలంటే పులి గృహలకు జొరబడే ధైర్యం కావాలి. సాహిత్యకారుడి సృజన సమీక్షించాలంటే అనంత జ్ఞానం కావాలి. వేదాద్రి కి అది కరతలమలకం.

వేదంలో ఏముందో తెలియదు గానీ వేదాద్రి సమీక్షలలో అనంతసార ముంది. కొన్ని గాయాలు మానకుంటే మంచిది వాటి నుండి గేయాలు దండెత్తుతాయి. అలాంటి గాయాలు వేదాద్రి జీవితంలో అడుగడుగునా తారసపడతాయి. అందుకే వారి సమీక్షలు హిమాద్రి అంత ఎత్తులో కనబడతాయి . అందరు కారణాలు వెతుకుతుంటారు , సాహిత్యకారుడు మాత్రమే పోయిన ప్రాణాలు వెతుకుతుంటారు. అలాంటి కవితా హృదయం వేదాద్రిది. వారి హృదయ ధ్వని కొలవడానికి రెక్టర్ స్కేల్ సైతం భయకంపితం అవుతాయి. వారి పాళి సైతం చిట్లించిన పోరాట ధూళి అవుతుంది. వారి పదాల ముందు పదునెక్కిన బుల్లెట్ సైతం పాదాభివందనం చేస్తుంది. సాహిత్యం అనేది చారిత్రక, రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంకేతిక అంశాలతో మిళితమై భాషాభా హుకతతో చెప్పబడిన "తదేక' పుస్తకం సమీక్షించిన విధానం నెమలి నాట్యంగా, నదీ గమనంలా, పల్లె పులుము కున్న పచ్చదనంలా, సుగంధ పరిమళంలా,జలపాత శబ్దంగా,సూర్యుడి భ్రమణంలా, చంద్రుడి గమనంలా, మంచు బిందువు స్వచ్ఛతలా, పాఠకులకును పద పూల తోటలో విహరింపజేస్తుంది. వీరుడి చేతిలో అస్త్రంలా ఘ ర్జిస్తుంది. డా. హుస్సేన గారి తదేక సాహిత్య పుస్తకం విడిచిపెట్టిన అంశం లేదు, పూసపాటి వేదాద్రి సమీక్షలో చూపించని కోణం లేదు. సాహిత్యం కు కొలతలు లేవు, కొలమానాలు అంతకంటే లేవు అని సత్యం తెలిపిన సమీక్షకుడు పూసపాటి వేదాద్రి. తదేక, సాహిత్యానికి ఒక దిక్సూచిగా పేర్కొన్న వేదాద్రి, తన సమీక్ష పుస్తకం అయినా అంతర్వాణి నిండు పౌర్ణమి వెలుగులు నింపుకున్న హిమాద్రి. గురించి రాసిన సమీక్ష అక్షర ఫోటోగ్రఫీతో బంధించినాడు. పాఠకులకు సాహిత్య లోతును చూపించాడు. సాహిత్యం అంటే కలవరపడేది కాదు, నిలువెత్తున ఎగిసిపడేది, మనిషిలోని మానవత్వపు ఆనవాళ్లను వెతికి పట్టించేది. ఈ సమీక్షకుడు మదిలో మధించి అమృత ఫలాలు దోసిట్లో పోస్తాడు భూగోళమును, సూర్య గోళమును మరిపించే నిప్పులాంటి నిజాలను అక్షరమాలగా కూరుస్తాడు. భూతద్దంతో సాహిత్యమును పరిశీలిస్తూ అణువణువును గాలమేసి గాలిస్తాడు, ఆయన సమీక్షలు అదును చూసి పదును చూసి వదిలె పులాగ్ని జల్లు, అమానమీయ కోణాలను తెగ్గొట్టే ఖడ్గాక్షరం ఆయన పదాలు పలికితే చైతన్యపు పదంతో కదం తొక్కుతాయి, వారి అక్షరాలు తాగితే ఏదో తీపి ఆర్ధతతో తొని కిసలాడుతాయి

వారి సమీక్షలు సత్య శోధన నుంచి పుట్టుకొస్తున్న చైతన్యపు రధాలు, బూడిదలో బ్రహ్మాండాన్ని, బ్రహ్మాండంలో విభూదిని చూపించగల సంశ్లేషకులు, విశ్లేషకులు. అద్వితీయమైన, ఆత్మీయ అనుబంధాలతో తెలంగాణ మాండలిక భాషా పరిమళాలతో మనసును తట్టి లేపే పుస్తకం "చింతల తొవ్వ" తుల్లా శ్రీనివాస్ నేలతల్లి పురిటి నొప్పులను మొదలుకొని కన్నతల్లి కన్నీటి గాథ వరకు కవిత్వాన్ని మరిపించిన తీరు అద్భుతమైతే వేదాద్రి సమీక్ష మహా అద్భుతం. పదాలతో పేగు బంధం ఉన్న సమీక్షకుడు. అక్షరాలు నిలువెత్తు శరీరం నిండా నింపుకున్న అక్షరాన్వేషి, గాలి నుంచి గంధపు వాసనలు పట్టుకొచ్చినట్టు, మేఘాలకు మెరుపు వాఖ్యాలు జతచేస్తున్నట్టు వారు సమీక్షించే విధానం చూస్తుంటే నిజంగా కోడి పుంజు కూత కూడా తెలంగాణ భాష విసిరిన పులి పంజా లాగా తోస్తుంది. ఈ సమీక్షకుడు మనిషిని పట్టుకొని జేబులో పంచదా ర పోసినట్టు అనిపిస్తుంది. తెలంగాణ నాగేటి సాళ్లను పరిచయం చేస్తున్నట్టుగా తోస్తుంది. కోటి గొంతుల కవిత స్వ రమేళ అనే శీర్షికతో "నాగస్వరం"ను సమీక్షించిన విధానం మరింత ఆకట్టుకుంటుంది. కోయి కోటేశ్వరరావు కలం నుంచి జాలువారిన కవితా ప్రవాహంను ఒడిసి పట్టుకున్న సమీక్షకుడు వేదాద్రి. అణిచివేత ఏ రూపంలో ఉన్న అది ఖచ్చితంగా తిరుగుబాటుకు దారితీస్తుంది. అలాంటి తిరుగుబాటు నుంచి వచ్చిన కవిత్వం నాగస్వరం. వేదాద్రి సమీక్షలో అక్షరాలు ఖబర్దార్ అనే హెచ్చరికలు జారీ చేస్తాయి. వారి వాక్యాలు వాడ,వాడను కదిలించే అస్త్రాలు . వారి సమీక్ష నిజాల నిప్పుల కుంపటి. నాగస్వరం ఒక యుద్ధం గీతం గా ప్రకటిస్తాడు. దళిత ఉద్యమానికి ఒక సాహస గీతం గా పేర్కొంటారు. సామాజిక న్యాయానికి సాహిత్యమే ఆయుధంగా పేర్కొంటాడు. ఇది సంపుటి కాదు సంస్కృతిక పునర్జీవనం అంటాడు. ధ్వని తోనే ధ్వంసం చేయాలంటాడు. దోపిడీ ఏ రూపంలో ఉన్న వేలెత్తి చూపే సమీక్షకుడు వేదాద్రి. గుండెలోంచి అక్షర గుణపాలు తీస్తాడు. దోపిడి ని ఒక కోత కోస్తాడు. ప్రపంచీకరణ ఒక ఆంక్షల ఆర్థిక దోపిడీ అని దానిని ఎడమ కాలు తో తొక్కేయాలంటాడు . తన సమీక్షావేశం ప్రదర్శిస్తాడు.. పేదలకు శాపంగా మారిన ప్రపంచీకరణను మాటల మందు పాతరతో పేల్చివేస్తాడు. ఆవేశామృత పదఖడ్గం పట్టి అనుక్షణం లోకానికి కాపలా కాస్తాడు. పూసపాటి వేదాద్రి సమీక్ష చేసిన మరో పుస్తకం ముక్కామల జానకిరామ్ రచించిన కథాపుస్తకం ఏడు రంగుల వాన. నేటి జీవన పరిస్థితుల్లో కథ యొక్క ఆవశ్యకతను తెలుపుతు విశ్లేషించిన తీరు చూస్తే ఆద్యంతం ఆకట్టుకుంటుంది. "ఏడు రంగుల వాన" సమీక్షలో నేటి ఆధునిక సాంకేతిక యుగంలో కథల పాత్ర సన్నగిల్లి పోతుందని, సృజనాత్మకతను దెబ్బతీస్తుందని చక్కగా వివరించాడు. కథలు మానవ జీవితంను మార్చే శక్తులని చక్కగా బోధించాడు. విలువల విద్య కథలు ద్వారా సాధ్యమని కొండంత భరోసా ఇస్తాడు. నిజమే కదా!కథలు కళ్లకు వెలుగునిస్తాయి. బుద్ధికి పదును పెడతాయి. కథ అంటే మళ్ళీ మళ్ళీ చదవాలనిపించే ఖండకావ్యం. వెనుక నుంచి సముద్ర హోరు వినిపిస్తూ చూడడానికి మాత్రం కెరటంలా కనిపిస్తుంది. నేటి విద్యా వ్యవస్థలో పిల్లలందరు అతి భారాన్ని మోసే బాల యేసు క్రీస్తు లే. వేదాద్రి సమీక్షలు చక్కని వివరణతో , విసుగెత్తకుంటా ఉంటాయి.

తుమ్మ రాజా గారి "ప్రత్తిపూలు ", పుప్పాల కృష్ణమూర్తి గారి "భారతవనం "అనే కథా పుస్తకం, చందమామ కథ రచయిత బూర్లె నాగేశ్వరావు గారి "అపరంజిత' కథా పుస్తకం, ముక్కామల జానకిరామ్ కథా పుస్తకం "ఏడు రంగుల వాన' మరియు "ఆఫ్ఘైన్ కథలు",సరికొండ నరసింహరాజు గారి "చూపుడు వేలి పై సూర్యోదయం " వర్ణాలు లేని వాక్యాలు" అనే కవిత పుస్తకాలు "మరికొన్ని పుస్తకాల పై సమీక్షించిన విషయాలు నేత్రానందం గా అనిపిస్తాయి. అభ్యుదయం నుంచి ఆధ్యాత్మిక వరకు అనేక అంశాలపై చక్కని సమీక్షలు వ్రాసినారు. అంతర్వాణి పుస్తకం అందరి హృదయాంతరాల్లో ఉండవలసిన పుస్తకం.

**సాదె. సురేష్, 9441692519**

# భారత్-ఇజ్రాయెల్ సంబంధాలు:వ్యూహాత్మక ఆర్థిక, ప్రాంతీయ ప్రభావాలు

పశ్చిమ ఆసియా ప్రాంతం ప్రస్తుతం తీవ్రమైన అస్థిరతను ఎదుర్కొంటోంది. పెర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో అమెరికా భారీ సైనిక సమీకరణ జరుపుతున్న నేపథ్యంలో, ఇరాన్ అమెరికా ఒత్తిడులకు తలొగ్గకుండా కఠిన వైఖరి అవలంబిస్తోంది. గాజాలో అక్టోబర్ 2025 నుంచి కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ, శాశ్వత శాంతి అనేది సుదూర స్వప్నంలా కనిపిస్తోంది. మరోవైపు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా వంటి దేశాలు విభిన్న భద్రతా బ్లాకుల్లోకి చేరుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఈ సంక్లిష్ట భద్రతా వాతావరణంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 25-26, 2026 తేదీల్లో ఇజ్రాయెల్‌కు రెండు రోజుల పర్యటనకు వెళుతున్నారు.

ఇది ఆయన రెండో ఇజ్రాయెల్ పర్యటన. 2017 జూలైలో జరిగిన ఆయన తొలి పర్యటన చారిత్రాత్మకమైంది. మన దేశం తరఫున ఇజ్రాయెల్‌ను మొదటిసారి సందర్శించిన ప్రధానిగా మోదీ రికార్డు నెలకొల్పారు. అయితే రెండో సారి పర్యటనలో ప్యాలస్తీనా అథారిటీతో భేటీ లేకపోవడం గమనార్హం. ఇది భారత్ ఇజ్రాయెల్ సంబంధాలను స్వతంత్రంగా, సమతుల్యంగా అభివృద్ధి చేస్తున్నదని సూచిస్తోంది. అయితే ఈ పర్యటన సమయోచితంగా ఉందా? అనేదే ప్రధాన చర్చనీయ అంశం. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని అస్థిర పరిస్థితుల్లో భారత్ ఏ విధంగా పాత్ర పోషించగలదు? ఉగ్రవాదం, భద్రతా ముప్పులు, సాంకేతిక సవాళ్లు వంటి అంశాల్లో ఇరు దేశాలు ఎలా కలిసి ముందుకు సాగగలవు?

భారత్, ఇజ్రాయెల్ రెండూ శత్రు పరిసరాల్లో భద్రతా సవాళ్లను ఎదుర్కొన్న దేశాలే. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ గణాంకాల ప్రకారం 2020 నుంచి 2024 మధ్య కాలంలో ఇజ్రాయెల్ ఆయుధ ఎగుమతుల్లో 3 నుంచి 4 శాతం భారత్ కొనుగోలు చేసింది. అనేక సంవత్సరాలుగా భారత్ ఇజ్రాయెల్‌కు అతిపెద్ద రక్షణ కస్టమర్‌గా ఉంది. ప్రారంభంలో ఇది కొనుగోళ్లకే పరిమితమై ఉండగా, ఇప్పుడు సంయుక్త అభివృద్ధి, సాంకేతిక భాగస్వామ్య దిశగా మారింది.



మానవరహిత వైమానిక వాహనాలు, క్షిపణి వ్యవస్థలు, రాడార్ పరికరాలు, ప్రత్యేక దళాల సాంకేతికత వంటి అనేక రంగాల్లో ఇజ్రాయెల్ భారత్‌కు ఆధునిక పరిజ్ఞానం అందించింది. సంయుక్తంగా అభివృద్ధి చేసిన బరాక్-8 వైమానిక రక్షణ వ్యవస్థ ఈ భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచింది. 2022లో 'ఇండియా--ఇజ్రాయెల్ విజన్ ఆన్ డిఫెన్స్ కోఆపరేషన్' ద్వారా భవిష్యత్ సాంకేతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించాలనే నిర్ణయం తీసుకున్నారు. 2025 నవంబర్‌లో రక్షణ, పరిశ్రమ, సాంకేతిక రంగాల్లో లోతైన సహకారానికి కొత్త ఒప్పందం కుదిరింది.

2025 మేలో జరిగిన ఆపరేషన్ సిందూర్ అనుభవం భారత్‌కు బలమైన వైమానిక, యాంటీ డ్రోన్, క్షిపణి రక్షణ వ్యవస్థ అవసరాన్ని స్పష్టంచేసింది. 'మిషన్ సుదర్శన్ చక్ర' కింద సమగ్ర రక్షణ కవచాన్ని నిర్మించాలనే ఆలోచన ఉంది. ఈ పర్యటనలో 'ఐరన్ బీమ్' లేజర్ ఆధారిత రక్షణ వ్యవస్థ కొనుగోలు, సంయుక్త ఉత్పత్తిపై చర్చలు జరగవచ్చు. తక్కువ వ్యయంతో డ్రోన్లు, రాకెట్లు అడ్డుకునే ఈ సాంకేతికత భవిష్యత్ యుద్ధాల్లో కీలకంగా మారవచ్చు. అదనంగా, నిఘా, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలలో సహకారం పెరగవచ్చు.

భద్రతతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కూడా ఇరు దేశాల భాగస్వామ్యం విస్తరిస్తోంది. వ్యవసాయ రంగంలో 35కు పైగా సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా పండ్ల, పూల, కూరగాయల అధిక నాణ్యత ఉత్పత్తి, తేనెటీగల పెంపకం వంటి రంగాల్లో సహకారం కొనసాగుతోంది. నీటి కొరత సమస్యతో బాధపడుతున్న భారత రాష్ట్రాలకు ఇజ్రాయెల్ నీటి నిర్వహణ సాంకేతికత ఎంతో ఉపయోగకరం. హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలతో మషావ్ సంస్థ ఒప్పందాలు కుదుర్చుకోవడం దీనిలో భాగంగా ఉంటుంది. కృత్రిమ మేధ, సైబర్ సాంకేతికత, డిజిటల్ ఆవిష్కరణలు భవిష్యత్ సహకారంలో ప్రధాన రంగాలుగా ఎదగనున్నాయి.

భద్రతా సంబంధాలే ఎక్కువ చర్చకు వచ్చినప్పటికీ, ద్వైపాక్షిక వాణిజ్యం కూడా కీలకమైన అంశంగా ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్-ఇజ్రాయెల్ వాణిజ్యం సుమారు 3.75 బిలియన్ డాలర్లకు చేరింది. వజ్రాలు, పెట్రోలియం, రసాయనాలు ప్రధాన వాణిజ్య వస్తువులు కాగా, ఇప్పుడు ఎలక్ట్రానిక్స్, హైటెక్ ఉత్పత్తులు, వైద్య పరికరాలు వంటి రంగాల్లో విస్తరిస్తోంది. 2025లో ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం కుదిరింది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి పునాది వేయబడింది. మోదీ పర్యటనలో ఈ అంశాలకు వేగం వచ్చే అవకాశం ఉంది. మౌలిక సదుపాయాల నిర్మాణంలో భారత సంస్థలకు అవకాశాలు కల్పించడం, నైపుణ్యం గల భారత కార్మికులను ఆకర్షించేందుకు ప్రత్యేక ఒప్పందాలపై చర్చలు జరగవచ్చు.

ఇండియా-మిడిల్ ఈస్ట్--యూరప్ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్ట్ కూడా ఈ పర్యటనలో ప్రధాన చర్చాంశం కావచ్చు. 2023లో ప్రకటించిన ఈ ప్రాజెక్ట్ యూరప్‌తో వాణిజ్యాన్ని వేగవంతం చేయడమే లక్ష్యంగా ఉంది. గాజా ఘర్షణతో తాత్కాలికంగా నిలిచిపోయిన ఈ ప్రాజెక్ట్ ఇప్పుడు మళ్లీ ప్రాముఖ్యత పొందుతోంది. సుయేజ్ కాలువ మార్గం ప్రాంతీయ ఘర్షణల వల్ల అస్థిరంగా మారుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ భద్రమైన మార్గం అవసరం పెరిగింది. అయితే గాజాలో స్థిరమైన శాంతి లేకుండా ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో ముందుకు సాగడం కష్టమే.

గాజా శాంతి ప్రక్రియపై కూడా చర్చలు జరగవచ్చు. 2025 ఫిబ్రవరిలో జరిగిన అంతర్జాతీయ శాంతి సమావేశంలో భారత్ పరిశీలకుడిగా పాల్గొంది. ఇరాన్ పరిస్థితి, ప్రాంతీయ శక్తుల మధ్య ఉద్రిక్తతలు, భారత ఇంధన భద్రత వంటి అంశాలు ఇరు దేశాల మధ్య చర్చకు రావచ్చు. భారత్ గత కొన్నేళ్లుగా అరబ్ దేశాలు, ఇజ్రాయెల్ మధ్య సమతుల్య దౌత్యాన్ని పాటిస్తోంది. ఇటీవల జరిగిన భారత్--అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశం, జోర్డాన్, ఒమన్ పర్యటనలు, యూఏఈతో సన్నిహిత సంబంధాలు ఈ సమతుల్యతకు ఉదాహరణ.

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రతిపాదించిన ప్రాంతీయ కూటమి ఆలోచనను భారత్ ఎలా స్వీకరిస్తుందన్నది ఆసక్తికర అంశం. భారత్ ప్రాంతీయ రాజకీయాలను ఒకే మద్దతు లేదా వ్యతిరేక దృక్పథంలో చూడదు. తన స్వప్రయోజనాలు, శక్తి సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటుంది. మొత్తంగా మోదీ పర్యటన సాధారణ దౌత్యానికి మించి, దీర్ఘకాల వ్యూహాత్మక ప్రభావాలు కలిగించే అవకాశం ఉంది. భద్రత, సాంకేతికత, వాణిజ్యం, ప్రాంతీయ స్థిరత్వం వంటి రంగాల్లో భారత్-ఇజ్రాయెల్ భాగస్వామ్యం కొత్త దశలోకి అడుగుపెట్టబోతోంది. ఈ పర్యటన ఫలితాలు పశ్చిమ ఆసియా భవిష్యత్తుపై కూడా ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

# క్యాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలి

**పేదలకు ఇన్సురెన్స్, కంపెనీల బీమాలతో క్యాన్సర్ వ్యాధికి చికిత్సలు**

**యశోధ ఆసుపత్రి వైద్యులు డాక్టర్.సచిన్ మర్దా**



**తాండూరు ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** ప్రస్తుత సమాజంలో కూడా క్యాన్సర్ వ్యాధి అంటే అందరు భయాందోళనకు గురవుతున్నారని, ఈ వ్యాధిపై ఉన్న అపోహలను అందరు వీడనాడాలని హైదరాబాద్ యశోధ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సచిన్ మర్దా అన్నారు. బుధవారం తాండూరు పట్టణం హన్స్ గార్డెన్ లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సచిన్ మర్దా మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. నేటి ఆహారపు అలవాట్లతో పాటు ఇతర కారణాల వల్ల క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని నాలుగు దశల్లో గుర్తించవచ్చని అన్నారు. మొదటి దశలోనే గుర్తిస్తే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆ తరువాత దశలలో కిమో థెరపీ, రేడియేషన్ తదితర పద్దతులతో నయం చేయవచ్చని అన్నారు.ప్రస్తుతం ఆధునిక పద్దతులతో చికిత్స అందించే సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. రోబోటిక్ చికిత్స ద్వారా క్యాన్సర్‌ను నయం చేయవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రజలు క్యాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా యశోధ ఆసుపత్రి ప్రతినిధి పరమేష్ మాట్లాడతూ హైదరాబాద్‌లోని సోమాజీగూడ యశోధ ఆసుపత్రిలో క్యాన్సర్ వ్యాధికి చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఆదునిక చికిత్సలు అందించడంతో దేశంలోనే రెండో ఆసుపత్రిగా యశోధ ఆసుపత్రి నిలిచిందని అన్నారు. పేదలకు ఇన్సురెన్స్, కంపెనీల బీమాలతో క్యాన్సర్ వ్యాధికి చికిత్స అందించడం జరుగుతుందని, క్యాన్సర్ వ్యాధి చికిత్సలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం యశోధ ఆసుపత్రి వైద్యులు డా.సచిన్ మర్ద రెండేళ్ల పాటు శ్రమించి రాసిన ఐయామ్ అన్ స్టాపబుల్ అనే పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్వాడి యువమంచ్ సభ్యులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణను మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి స్వయంగా పరిశీలించారు. శామీర్‌పేట్ మండలంలోని తూంకుంటలో ఉన్న సాయితేజ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ, ఉప్పర్‌పల్లిలోని ఎక్సెలెన్సియా జూనియర్ కాలేజీ పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షలు పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి అంతరాయం లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలు జరుగుతున్న తరగతి గదులను సందర్శించి విద్యార్థులు పరీక్షలు రాస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా అని జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం హాజరైన విద్యార్థుల సంఖ్య, గైర్హాజరు వివరాలను కూడా సేకరించారు. సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అని పరిశీలించి, డిస్‌ప్లే రూమ్ ద్వారా ప్రతి పరీక్ష గదిని పర్యవేక్షించారు. ప్రశ్నాపత్రాలను నిర్ణీత సమయానికి తెరిచారా, ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఐదు నిమిషాల ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అనుమతించారా అనే అంశాలపై కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్, శామీర్‌పేట్ మండల తహసీల్దార్ సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో ఉద్రిక్తత

**వెంటిలేటర్‌పై యువతి చికిత్స**



**ఉప్పల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ఉప్పల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 23 ఏళ్ల యువతి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్‌పై ఉంచిన ఘటన కలకలం రేపింది. జనగామ జిల్లా పెద్ద పహాడ్ గ్రామానికి చెందిన శిరీష అనారోగ్యంతో బాధపడుతూ డిసెంబర్ 31, 2025న ఉప్పల్‌లోని ఆస్పత్రిలో చేరింది. ఆమె ఆరోగ్యం మరింత దిగజారడంతో వైద్యులు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగానే ఉన్నప్పటికీ వైద్య బృందం పర్యవేక్షణలో ప్రత్యేక వైద్యం కొనసాగుతోందని ఆస్పత్రి వర్గాలు తెలిపారు. సరైన సమాచారం అందించలేదని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేయగా, కొంతసేపు ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

# ఎఫ్‌టీఎల్ మార్పులు చేర్పులుండవ్

**సున్నం చెరువు చెంత ప్రభుత్వ భూమి ఉంటే వెనక్కి తీసుకుంటాం**

**ఎమ్మెల్యే కృష్ణారావు విమర్శలను ఖండించిన హైడ్రా కమిషనర్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** సున్నం చెరువుతో పాటు.. మరే ఇతర చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలు ఒక్కసారి ఫిక్స్ అయితే.. అవి మారవని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని 2014లోనే నిర్ణయించారని, ఆ మేరకే అక్కడ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సున్నం చెరువు వద్ద కొందరికి లబ్ధి చేకూర్చాలని 5 ఎకరాల వరకూ మినహాయించి ఎఫ్‌టీఎల్ హద్దులను హైడ్రా నిర్ధారిస్తోందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేస్తున్న ఆరోపణలు సరికాదన్నారు. సున్నం చెరువు వద్ద ప్రభుత్వ భూమిని కలిపి గతంలో ఫెన్సింగ్ వేసి ఉంటారు.. చెరువు ఎఫ్‌టీఎల్ కు ఇది వర్తించదన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే తాము పని చేస్తున్నామని స్పష్టం చేశారు. చెరువు చెంత ప్రభుత్వ భూమి ఉంటే తప్పకుండా స్వాధీనం చేసుకుని.. అక్కడ పార్కులు, ప్లే ఏరియాలు వచ్చేలా అభివృద్ధి చేస్తామన్నారు. మాధాపూర్‌లోని తమ్మిడికుంటతో పాటు మొదట విడత చేపట్టిన 6 చెరువుల వద్దా ప్రభుత్వ భూములుంటే స్వాధీనం చేసుకుని అభివృద్ధి చేశామని కమిషనర్ స్పష్టం చేశారు. గతంలో హైడ్రా చర్యలను అభినందించడమే కాదు.. సహకరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అకస్మాత్తుగా హైడ్రా చర్యలతో పాటు వ్యక్తిగత విమర్శలకు దిగడం వెనుక ఉన్న కారణాలేంటో అర్థం కావడం లేదన్నారు. కూకట్‌పల్లి జోన్ పరిధిలో భూములు విలువ ఎక్కువగా ఉండడం వల్లో మరే ఇతర కారణాలో కాని.. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్టు ఎక్కువ ఫిర్యాదులు అక్కడి నుంచే వస్తున్నాయని కమిషనర్ చెప్పారు. హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులను పరిశీలిస్తే కూకట్‌పల్లి జోన్ నుంచి 40 శాతం వరకూ అందుతున్నాయన్నారు. చెరువులు, నాలాలు, పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, ప్రభుత్వ భూములు కాపాడి పర్యావరణహితమైన నగర నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని.. ఆ దిశగానే హైడ్రా పని చేస్తోందన్నారు. ఏ ఒక్కరి పక్షాణ హైడ్రా పని చేయదు. ప్రజలందరూ మెరుగైన జీవితం సాగించేలా హైడ్రా ప్రతి చర్య ఉంటుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటివరకూ 1240 చోట్ల ఆక్రమణలు తొలగించి 1310 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. ఇందులో బడాబాబులుగా చెలామణి అవుతున్న వారే అధిక సంఖ్యలో ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా హైడ్రా పని చేస్తోంది. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడమే హైడ్రా వంతు. ప్రజలందరికీ ఉపయోగపడేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆ దిశగా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం విలేజ్‌లో హైడ్రా స్వాధీనం చేసుకున్న దాదాపు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనువెంటనే ప్రజావసరాలకు ఉద్దేశించి పలు శాఖలకు ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అక్కడ సాంఘిక సంక్షే పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు ఇలా వివిధ శాఖలకు కేటాయింపులు ప్రభుత్వం చేసింది. అలాగే శేరిలింగంపల్లి మండలం కొండాపూర్‌లో ఇటీవల హైడ్రా 7 ఎకరాల వరకూ హైడ్రా కాపాడితే.. ఆ వెంటనే ప్రభుత్వ విద్యా సంస్థలకు కేటాయించడంతో పాటు.. పార్కుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది అని చెప్పారు.

# శంషాబాద్ పిహెచ్‌సీని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి25(జనంసాక్షి) :** శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పిఎచ్సి 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కలిసి వినతిపత్రం అందజేశారు. శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని మెరుగైన వైద్య సదుపాయాలు అవసరమని ఎమ్మెల్యే వివరించారు. ఈ విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించి ప్రతిపాదనను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# శంషాబాద్ జోన్ పరిధిలో వేగవంతంగా అభివృద్ధి పనులు

**గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ జోనల్ కమిషనర్ కె.చంద్రకళ**



**హైదరాబాద్/రాజేంద్రనగర్,ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో 17 వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నా యని గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ జోనల్ కమిషనర్ కె.చంద్రకళ తెలిపారు. బుధవారం జనంసాక్షి పత్రిక ప్రతినిధి తో అభివృద్ధి పనులు పై ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ జోన్ పరిధిలో జోన్ పరిధిలో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి తదితర రంగాల్లో విస్తృతంగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. "జోన్ పరిధిలో మొత్తం 281 విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. రూ. 110 కోట్ల వ్యయంతో 7,000 కొత్త ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటు పనులు ప్రారంభించాం. అదనంగా రూ.1.10 కోట్లతో వీధి దీపాల టెండర్లు పూర్తయ్యాయి" అని ఆమె వివరించారు. డ్రైనేజీ వ్యవస్థ బలోపేతానికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొంటూ, "రూ. 5.70 కోట్లతో మురికికాలువల అభివృద్ధి పనులు చేపడుతున్నాం. డ్రైనేజీ పనుల కోసం రూ. 47 కోట్లతో టెండర్లు పిలిచాం. కాలువలలో నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.రోడ్ల అభివృద్ధి, ప్యాచ్‌వర్క్ పనులు నిరంతరం కొనసాగుతున్నాయని, శానిటేషన్ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. చెరువుల పూడికతీత, పార్కుల అభివృద్ధి , సుందరీకరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఆస్తి పన్ను వసూళ్లపై మాట్లాడుతూ, "జోన్ పరిధిలో మొత్తం రూ.177 కోట్ల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయి. ఇప్పటివరకు రూ. 76 కోట్లు వసూలు చేశాం. మిగిలిన రూ. 100 కోట్ల బకాయిలను త్వరలోనే వసూలు చేస్తాం" అని, ప్రతిరోజు సుమారుగా 60 నుంచి 70 లక్షల వరకు ఆస్తి పన్ను రాబడుతున్నామని తెలిపారు. భవన నిర్మాణ అనుమతులు వేగంగా జారీ చేస్తున్నామని పేర్కొంటూ, ప్రజలు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడాలని శంషాబాద్ జోనల్ కమిషనర్ కె. చంద్రకళ విజ్ఞప్తి చేశారు.

## చైల్డ్ సేఫ్టీపై ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం

**హైదరాబాద్, ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** తెలంగాణ విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష, పోలీసు శాఖలో భాగమైన ఉమెన్ సేఫ్టీ వింగ్ సంయుక్తంగా 'చైల్డ్ సేఫ్టీ' పేరుతో గురువారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమం కొనసాగనుంది. పిల్లల రక్షణ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, పిల్లలకు ఇబ్బందులు ఎదురైతే ఎవరిని సంప్రదించాలి, విద్యార్థి దశలో ఎటువంటి విషయాల జోలికి వెళ్లకూడదు అనే తదితర ప్రధాన అంశాలపై విద్యార్థులను చైతన్య పరిచే కార్యక్రమం టి-సాట్ విద్య ఛానల్‌లో ఉదయం 11 నుండి 12 గంటల వరకు ప్రసారమౌతుంది. విద్యార్థినీ, విద్యార్థులు తమ సందేహాలు-సమాధానాల కోసం 040-2354 0326, 2354 0726 టోల్ ఫ్రీ నెం.1800 425, 4039 నెంబర్లకు కాల్ చేయాలి. టి-సాట్ నెట్వర్క్ ఈ మేరకు సూచించింది.




# డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరగనివ్వం

**గతంలో కంటే ఎక్కువగానే కార్డులు.. ఆందోళన వద్దు**

**డీజేఎఫ్‌టీ ప్రతినిధులకు సీఎం సీపీఆర్వో డాక్టర్ మల్సూర్ హామీ**

**హైదరాబాద్, ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులైన వారెవరికీ అన్యాయం జరగనివ్వబోమని ముఖ్యమంత్రి సీపీఆర్వో డాక్టర్ మల్సూర్ స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచించిన విధంగా గతంలో కంటే ఎక్కువగానే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బుధవారం సచివాలయంలో డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్‌టీ) రాష్ట్ర నాయకులు ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. అక్రిడిటేషన్ల జారీలో ప్రస్తుతం నెలకొన్న గందరగోళాన్ని సంఘం నేతలు సీపీఆర్వో దృష్టికి తీసుకెళ్లారు. డెస్క్ జర్నలిస్టులందరికీ కార్డులు ఇవ్వాలని కోరారు. జిల్లాల వారీగా పనిచేస్తున్న సబ్ ఎడిటర్ల సంఖ్య, గతంలో వారికి ఇచ్చిన కార్డుల వివరాలు, ఎడిషన్ సెంటర్లు, జిల్లా డెస్కుల సమాచారాన్ని ఈ సందర్భంగా వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మల్సూర్... కార్డుల సంఖ్యను తగ్గించవద్దని మంత్రి పొంగులేటి అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలిచ్చారని గుర్తుచేశారు. గతంలో ఎన్ని అక్రిడిటేషన్లు ఇచ్చారన్న జాబితాను తెప్పించి పరిశీలిస్తామని, సమాచార శాఖ మంత్రి, కమిషనర్‌తో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు. సీపీఆర్వోను కలిసిన వారిలో డీజేఎఫ్‌టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్తాన్, నాయకులు దొడ్డి శేఖర్, ఓగేటి కిరణ్ కుమార్, వినోద్ రావు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**శామీర్‌పేట్, ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్‌గడి మలక్‌పేటలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ,జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి ,ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిడిపల్లి వేణు గోపాల్ రెడ్డి ,అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ ,వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు హాజరై 6 వ వార్డుకు చెందిన లబ్ధి దారులు మ్యాకల మాధవి మహేష్ సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని నాయకులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గృహప్రవేశం అనంతరం అతిథులను శాలువాలతో సన్మానించి,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు పూర్తికావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ నాయకులకు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు గృహ వసతి కల్పించడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. పేదల జీవితాల్లో స్థిరత్వం,భద్రత కల్పించేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబాల అభివృద్ధికి దోహదపడాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ఒక నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులైన వారు ఉన్నట్లయితే వారందరికీ దశలవారీగా ఇళ్లు మంజూరు చేయిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తలారి మౌనిక బాబు ,ముద్దం సుధాకర్ రెడ్డి ,సామల జశ్వంత్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి ,మాజీ సర్పంచ్ ఎల్లం మల్లేష్ ,మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంటం రాము ,అలియాబాద్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, చాట్ల పల్లి నర్సింగ రావు ,సతీష్ ,చిలుగురి జ్యోతి మల్లేష్ ,అర్జున్ ,భూమిరెడ్డి నవీన్ రెడ్డి ,తంటం యాదగిరి ,కోడూరి దినేశ్ ,బోయిని సాయి కుమార్, మహమ్మద్ ఇనాయత్ ,రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# చిన్నారికి 'హాప్లోయిడెంటికల్' స్టెమ్ సెల్ మార్పిడి

**కొత్త జీవితాన్నిచ్చిన యశోద హాస్పిటల్స్ వైద్యులు**



**ఖైరతాబాద్, ఫెబ్రవరి 25 (జనంసాక్షి) :** వారసత్వంగా వచ్చే 'అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసై టోపెనియా' అనే అరుదైన ఎముక మజ్జ వైఫల్యం తో బాధపడుతున్న 10 నెలల వయసున్న చిన్నా రికి అత్యాధునిక 'హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్' మార్పిడి చేసి కొత్త జీవితాన్నిచ్చినట్లు సోమాజి గూడ యశోద హాస్పిటల్స్ సీనియర్ హేమాటో ఆంకాలజిస్ట్, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్, డాక్టర్ అశోక్ కుమార్ పిళ్ళై పేర్కొన్నారు. హాస్పిట ల్స్ యూనిట్ హెడ్, డాక్టర్ ఎస్.ప్రశాంత్ రెడ్డితో కలసి ఆయన మాట్లాడుతూ కర్నూల్ జిల్లా, నందవరంకి చెందిన ముళ్ళ ఖాజా, రేష్మేల కుమా రుడు మాస్టర్ ఎం.ఖాదర్ అర్మాన్ నిరంతరం తక్కువ ప్లేట్‌లెట్స్ కౌంట్ నిర్ధారణతో సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కు గత నెల డిసెంబర్ 26న తీసుకురావడం జరిగిందన్నారు. ఈ 10 నెలల వయసున్న బాబుకి పితృ మూల కణాలను ఉప యోగించి హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ జనవరి 8న విజయవంతంగా నిర్వ హించడం జరిగిందన్నారు. ఇటువంటి కేసులు గతంలో ప్రాణాంతకమైన అనేక బాల్య రక్త రుగ్మ తలను ఆధునిక వైద్య సంరక్షణతో నయం చేయ వచ్చన్నారు.




# పెత్తందార్ల ఆగడాలకు అడ్డుకట్ట వెయ్యాలి

**ఎం చంద్రమోహన్, కీసర నర్సిరెడ్డి**

**హయత్ నగర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** భారత కమ్యూనిస్టు (మార్క్సిస్టు ) హయత్ నగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో సాహెబ్ నగర్ లో నాగర్ కర్నూలు జిల్లా కుమ్మర గ్రామంలో పేదల పై జరిగిన దాడి కి నిరసనగా ప్రదర్శన నిర్వహించారు. రెండేళ్ల రెండు నెలల బాలిక ప్రాణాలు బలి కావడానికి కారణమైన భూస్వామ్య పెత్తందారులపై తక్షణమే 103 కింద హత్య నేరం కేసు నమోదు చేయాలని, పేదలకు న్యాయం జరిగే విధంగా చర్య తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్ జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న నేటికీ కులాల పేరున విచక్షణారాహితంగా దాడులు కొనసాగించడం, పేదల పైన దాడులు చేయడం, హేయమైన చర్య అని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము మెతక వైఖరిని విడనాడి, పెత్తందార్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని వారు అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఎం నాయకులు కొత్త గణేష్ గౌడ్, ముషం నరహరి, కొత్త బిక్షపతి గౌడ్, రామ్ మహేశ్వర్ గౌడ్, కొంగరి మహేష్, కొంగరి రమేష్, పారంద నరసింహ, గంగమ్ రాజు, బోడ ఆనంద్, శేఖర్, కొంగరి జంగయ్య, పారంద జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# టెలికాంనగర్‌లో రెండు అక్రమ భవనాల సీజ్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టెలికాం నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మితమైన రెండు భవనాలను శేర్లింగంపల్లి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు బుధవారం సీజ్ చేశారు. ఈ మధ్యకాలంలో శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులపై పలు ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో సోమవారం 'శేరిలింగంపల్లి సర్కిల్ కి భారమైన చైన్ మెన్' అనే శీర్షికతో విశ్లేషణాత్మక ప్రధాన వార్తా కథనాన్ని జనంసాక్షి దినపత్రికలో ప్రచురించిన దరిమిలా పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు ఎట్టకేలకు రంగంలోకి దిగి క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం తమ వద్దనున్న ఆధారాలను బేరీజు వేసుకొని చివరకు వాటిని అక్రమ భవనాలుగా తేల్చడంతో శేరిలింగంపల్లి సర్కిల్ ఏసిపి నేతృత్వంలో టీపీఎస్ తదితరులు సిబ్బందితో కలిసి వచ్చి టెలికాంనగర్‌లోని రెండు భవనాలను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఎలాంటి అక్రమాలకు అవకాశం ఇచ్చేది లేదని, అలాంటి సమగ్రమైన సమాచారం అందిన వెంటనే తాము వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీడియాకు వివరించారు.






జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
26 ఫిబ్రవరి 2026

# ప్రజలు మెచ్చే పరిపాలన అందించాలి

- **జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ప్రజలు మీపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని, ఇది మంచి అవకాశమని, ప్రజలు మెచ్చేలా ఐదు సంవత్సరాల పాటు పాలన అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సర్పంచి అనేది కేవలం పదవి కాదని ఒక బాధ్యత , కర్తవ్యం అని ఆమె తెలిపారు. గ్రామాలలో మెరు గైన పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలను ఏర్పాటు చేసి ఆదర్శ సర్పంచులుగా పేరు తెచ్చుకో వాలన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలు పు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో ఈ నెల 23 నుంచి ప్రారంభమైన మూడో విడత సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణ తరగ తుల శిబిరాన్ని బుధవారం కలెక్టర్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మీరంతా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. కానీ శిక్షణా తరగతుల కు చాలా మంది సర్పంచులు గైర్హాజరు కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మీరంతా ప్రజా ప్రతినిధులు ఇలా శిక్షణ కు హాజరు కాకపోతే ఎలాగని ప్రశ్నించారు. ఏదైనా నేర్చు కుంటేనే కదా ఐదేళ్ల పాటు ప్రజలకు ఏమైనా చేయగలు గుతారు కదా అన్నారు. కానీ జాతరలు, పండగలు అని ఇలా శిక్షణ కు గైర్హాజరు కావ డం సబబు కాదు అన్నారు. జిల్లాలో నేటికి చాలా గ్రామా ల్లో ముఖ్యంగా మక్తల్ నియో జక వర్గంలోని గ్రామాలలో ఇంకా బహిర్భూమికి వెళ్తు న్నారనీమంత్రి కూడా చాలా సందర్భాలలో తనతో చెప్పా రని ఆమె గుర్తు చేశారు. గ్రామాల్లో ప్రజలు మరుగు దొడ్లను వినియోగించుకునేలా కొత్తగా ఎన్నికైన సర్పంచులు చైతన్యం కల్పించాలన్నారు. మరుగు దొడ్లు లేని వారికి కొత్తగా నిర్మించుకునేందుకు నిధులు ఇస్తామన్నారు. అవ



సరమైనతే గ్రామాలలో సామూహిక మరుగు దొడ్లను నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ నెలలో మిషన్ భగీరథ అధికారులు అన్ని గ్రామాల్లో పర్యటించి తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తిస్తున్నారని, మీ గ్రామాలకు అధికారులు వచ్చారా అని ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా గ్రామాల్లో ఎక్కడైనా తాగునీ టి సమస్య తలెత్తే అవకాశం ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాలని ఆమె సూచించారు. అలాగే గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ కోసం సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ ఏ. ఈ. వోలకు సహకారం అందించా లని అన్నారు. మీ మీ గ్రామాలలో ఇండ్లు లేని వారు ఎవ రైనా ఉంటే ఎంపీడీవో లతో పేర్లు రాయిస్తే వెంటనే కొత్తగా ఇందిరమ్మ ఇండ్లను మంజూ రు చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అలాగే మార్చి 14 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని, గ్రామాలలో ఉన్న పాఠశాలల హెచ్. ఎం లకు సహకరించి విద్యార్థులను రెగ్యులర్‌గా పాఠశాలకు పంపించేలా సర్పంచులు విద్యార్థుల తల్లి దండ్రులకు సూచించాలన్నారు. పాఠశాలకు రెగ్యులర్ గా రాని విద్యార్థులే పదో తరగతి లో ఫెయిల్ అవుతున్నారని ఆమె స్పష్టం చేశారు. కొత్తగా ఎన్నికైన సర్పంచుల గ్రామా లకు చెందిన పదో తరగతి విద్యార్తులెవ్వరూ ఈ సారి పరీక్షలలో ఫెయిల్ కావొద్దని కలెక్టర్ కోరారు. శిక్షణ ను సద్వినియోగం చేసుకుని గ్రామాలలో ప్రజలు మెచ్చేలా పరిపాలన అందించాలని అన్నారు. కొత్త సర్పంచుల గ్రామ పరిపాలనను చూడటా నికి తాను గ్రామాల సందర్శన చేస్తానని కలెక్టర్ ప్రకటించా రు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ దేశ జనాభాలో 2.60 లక్షల మంది సర్పంచులు ఉన్నారని, కొత్త గా ఎన్నికైన సర్పంచులు తమ తమ గ్రామాలకు పెద్ద దిక్కులా ఉండి గ్రామాభివృ ద్ధికి పాటు పడాలన్నారు. గ్రామాల్లో ఏమైనా అభివృద్ధి పనులు చేయాలంటే నిధులు తప్పని సరి అని, కానీ నిధు ల ఖర్చు లేకుండా గ్రామాల్లో బాల్య వివాహాలను నివారిం చవచ్చునీ, కుల వ్యవస్థను నిర్మూలించవచ్చునీ, మత సామరస్యాలు లేకుండా చేయవచ్చని, ఘర్షణలు లేని గ్రామాలుగా తయారు చేయ వచ్చని ఆయన తెలిపారు. గ్రామాలకు ఎవరైనా అను చిత వ్యక్తులు వస్తే వారిపై దృష్టి పెట్టాలన్నారు. వేరే వాళ్లు వచ్చి ఉంటే వాళ్ళ పేర్లు రాసుకోవాలన్నారు. గ్రామ భద్రతకు సర్పంచి కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. ఇకపై గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఒక వాల్ పోస్టర్ పెట్టి వాటిపై చైల్డ్ హెల్ప్ లైన్, గ్రామ పోలీసు అధికారి, షీ టీమ్ నంబర్ల ను రాసి పెడతాం అని ఆయన తెలిపారు. గ్రామాభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యం అని అన్నారాయన. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, సీఐ శివశంకర్, ఎస్ ఐ. వెంకటేశ్వర్లు, ఆయా మండలాల ఎంపీడీవోలు, డిపివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాలను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కొల్చారం, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం పరీక్షల తొలి రోజున కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## రజక కుటుంబంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**పుల్కల్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** నాగర్‌కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబం పై దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందిన ఘటనపై సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దళిత చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్లె సంజీవయ్య, రజక సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశం మాట్లాడుతూ




రజక సంఘం సామాజిక వర్గానికి చెందిన పసి పాపను కాలితో తన్ని దురాగతానికి పాల్పడ్డాడో ఆ వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైతే బహుజనుల మీద దళితుల మీద గిరిజనుల మీద బీసీల మీద దాడులు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇలాంటి వారిపై చర్యలు తీసుకుని తక్షణమే అరెస్టు చేయాలి. లేనిపక్షంలో దళితులు, బీసీలు గిరిజనులు, బహుజనులు అందరితో కలసి పెద్ద ఎత్తున సంగారెడ్డిలో నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మ్యాతరీ బాల్ రాజ్, నాయకులు వేణుగోపాల్, తలారి అంజయ్య, లింగయ్య, నందు, మోహన్, ఎర్రోళ్ల పోచయ్య, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్ష విధానంపై శిక్షణ

**జహీరాబాద్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సమీపంలోని రంజోల్ లో బుధవారం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా నేల ఆరోగ్యం మరియు భూసార పరీక్ష విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో



ఎంపిక చేయబడిన బాలికల గురుకుల పాఠశాల రంజోల్ విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ, పరీక్ష విధానంపై అవగాహన కల్పించారు. ఎంపిక చేసిన 50 మంది విద్యార్థులు రైతుల పొలాల వద్దకు వెళ్లి 200 మట్టి నమూనాలు సేకరించారు. వాటి పరీక్షల అనంతరం ఆ మట్టి పరీక్షల ఫలితాలను అంతర్జాలంలో పొందుపరచారు. మట్టి పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు అందించడమే కాక వారి గ్రామాల్లోనీ రైతులకు మట్టి పరీక్ష చేయించి దాని ఆధారంగా పంటలకు ఎరువుల మోతాదును కూడా తెలియపరచడమే ముఖ్య ఉద్దేశమని మండల వ్యవసాయ అధికారిని లావణ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 292 పాఠశాలలు ఎంపిక చేయగా జహీరాబాద్ రంజోల్ బాలికల గురుకుల పాఠశాల ఒకటన్నారు. బుధవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం భూసార నిపుణులు స్వామి, అగ్రానమి రమేష్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సృజన, ఉపాధ్యాయులు కీర్తి, అస్మా, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రదీప్ కుమార్, వీరేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను బకాయిలు మార్చి 31లోపు చెల్లించాలి

- **కమిషనర్ మహమ్మద్ షేక్**

**కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణ పరిధిలో బకాయిలు ఉన్న ఆస్తి పన్నులు 31.03.2026 లోపు చెల్లించాలని కోరిన కమీషనర్ మహామ్మద్ షేక్. సిడిఎంఏ హైదరాబాద్,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ల ఆదేశాల ప్రకారం ఆస్తి పన్ను బకాయిలు 31.03.2026 లోపు పూర్తిగా వసూలు చేయాలనీ కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ షేక్ అధికారులను ఆదేశించారు. ఆస్తి పన్నులు



పూర్తిగా వసూలు చేస్తే 15వ ఫైనాన్స్ నిధులు మంజూరు కావటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ విషయంలో బుధవారం పురపాలక సంఘం కార్యాలయం లో కమీషనర్,వార్డు ఆఫీసర్‌లతో, బిల్ కలెక్టర్ లతో సమావేశం ఏర్పాటు చేసి, పట్టణ పరిధిలోని బకాయిలు ఉన్న ఆస్థి పన్నుల వివరాలు తెలుసుకోవటం జరిగింది. అదేవిదంగా చెల్లించవలసిన ఆస్తి పన్నులు వెంటనే చెల్లించాలని పట్టణ ప్రజలను కోరటం జరిగింది. ఆస్తి పన్నులు బకాయి ఉన్న వారికి రెడ్ నోటీసు ఇవ్వటం జరుగుతుంది అని,అయినా కూడా పన్నులు చెల్లించని వారిపై తెలంగాణ పుర పాలక చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని తెలియజేశారు. కల్వకుర్తి పట్టణ పరిధిలో బకాయిలు ఉన్న నల్లా బిల్లులు వెంటనే చెల్లించాలని, అదేవిదంగా వ్యాపారస్థులు అందరూ తమ వ్యాపారాలకు సంబంధించి ట్రేడ్ లైసెన్స్ లు తీసుకోవాలని తెలియజేయటం జరిగింది. బకాయిలు ఉన్న పన్నులు వెంటనే చెల్లించి పట్టణభివృద్ధి కి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో సమావేశంలో ఏ ఈ షబ్బీర్ అహ్మద్,మేనేజర్ వివల్ పి రాజకుమారి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో పార్టీల సహకారం తప్పనిసరి



**జడ్చర్ల, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ఓటరు జాబితాను పారదర్శకంగా, ఎటువంటి తప్పులు లేకుండా ఖచ్చితత్వంతో రూపొందించడంలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో కీలకమని జడ్చర్ల తహసీల్దార్ నర్సింగ్ రావు పేర్కొన్నారు. బుధవారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీ తమ తరపున ప్రతి పోలింగ్ బూత్‌కు ఒక బూత్ లెవల్ ఏజెంట్‌ను తప్పనిసరిగా నియమించాలని, క్షేత్రస్థాయిలో ఓటరు జాబితా పరిశీలన సజావుగా సాగడానికి వీరి నియామకం అవసరమని ఆయన వివరించారు. రాష్ట్రంలో త్వరలో చేపట్టబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గురించి పార్టీ ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు. ప్రస్తుతం బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలు చురుగ్గా పాల్గొని సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా యంత్రాంగం పనిచేస్తోందని, పారదర్శకమైన జాబితా తయారీకి అందరూ చేతులు కలపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావుపై అనుచిత వాఖ్యలు చేస్తే ఖబర్దార్

- **ఎంపీపై ఆరోపణలు ఖండిస్తున్నాం**

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘు నందన్ రావుపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ మండిపడ్డారు. మెదక్ ముదిరాజ్ మహాసభ సంఘం జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ మెదక్ జిల్లా కేంద్రంలొ స్థానిక ఐబీ అతిథి గృహంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇస్నాపూర్ లొ ఎంపీ రఘునందన్ రావు బిఆర్ఎస్ పార్టీకి వేశారాని బద్నామ్ చేస్తున్నారని ఆరోపించారు. నీలం మధు కావాలని ఎంపీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ముక్తా భరత్ కు కట్టుబడి వున్నారని అన్నారు. కేవలం కాంగ్రెస్ వ్యతిరేకంగానే ఎంపీ, తన ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన స్పష్టం చేశారు. దీనిపై అనవసర రాద్ధాంతం చేయడం శోచనీయమని, ఎంపీపై చేస్తున్న ఆరో పణలన్నీ పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. ఓటు వేయడం వెనుక ఎటువంటి దురాలోచన లేదని, కేవలం పార్టీ సిద్ధాంతాలకు అనుగుణం గానే ఆయన నిర్ణయం ఉందని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ఒక ఎంపీ తన విచక్షణ మేరకు వేసిన ఓటును తప్పుపట్టడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బిజెపి పోరాడుతోందని, ఈ క్రమంలో ఎంపీ నిర్ణయాన్ని వక్రీకరిస్తూ కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారు వాస్తవాలను గ్రహించాలని, ఎంపీ రఘు నందన్ రావు నిబద్ధతను శంకించడం తగదని హితవు పలికారు. ఇలాంటి కుట్రలను బగ్నం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాఅధ్యక్షులు రాగి రాములు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, బీజేపీ మెదక్



పట్టణ యూత్ అధ్యక్షులు భరత్ కుమార్, ఉప సర్పంచ్ నరేష్ ముదిరాజ్, వెంకట్ ముదిరాజ్, మల్లంపేట్ చంద్రయ్య, రామ తీర్థం, గోపాల్ ముదిరాజ్, గడమట్ పల్లి సాయి, మెదక్ మండల ఉప అధ్యక్షులు మధు ముదిరాజ, మేథర బోయిన రాజు ముదిరాజ్, బీజేపీ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆధునిక టెక్నాలజీతో ఏటీసీ కేంద్రాలు

- **ఉపాధి అవకాశాల మెరుగుదలలే కేంద్రాల ప్రధాన లక్ష్యం**
- **ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ ఎన్ .కాంతి వెస్లీ యువత ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ఆధునిక టెక్నాలజీతో రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీ కేంద్రాలను ప్రారంభించిందని, ఇక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ ఎన్. కాంతి వెస్లీ పేర్కొన్నారు. సంగారెడ్డి లోని ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ సెంటర్‌లలో అవుట్‌గోయింగ్ శిక్షణార్థుల కోసం ఆన్-ది-జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ ఎన్ .కాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సంధర్భముగా డైరెక్టర్ కాంతి వెస్లీ మాట్లాడుతూ... ఆధునిక టెక్నాలజీతో రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీ కేంద్రాలను ప్రారంభించిందన్నారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఎదగాలని ఆకాంక్షించారు. పరిశ్రమల వాస్తవ పని పరిస్థితులపై అవగాహన కల్పించడం, ఆధునిక నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాల మెరుగుదల ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటే స్థానిక యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు . ప్రభుత్వ ఏటిసి సెంటర్లు యువత ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 13 విభిన్న ట్రేడ్స్‌కు చెందిన 279 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు. పరిశ్రమల ప్రతినిధులతో విద్యార్థులు ప్రత్యక్షంగా చర్చించి తమ సందేహాలకు సమాధానాలు పొందారు. ఈ సందర్భంగా పలు పరిశ్రమలు ఎంపిక చేసిన శిక్షణార్థులకు ఆఫర్ లెటర్లు




అందజేశారు. ఎంపికైన వారికి రూ. 10,000 నుండి రూ. 15,500 వరకు స్టైపెండ్తో ఆన్-ది-జాబ్ ట్రైనింగ్ అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉప డైరెక్టర్ ఎస్. రాజా, ప్రభుత్వ ఐటీఐ సంగారెడ్డి ప్రిన్సిపాల్ డి. తిరుపతి రెడ్డి, ప్రభుత్వ ఐటీఐ పటాన్‌చెరు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, లెట్ ఎఫ్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, ఏటీవో కలీమ్ బెగ్, టీవోలు మహేష్ రాఘవేంద్ర బిల్లా, ఈ.ఎస్. కళ్యాణి, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**వెల్దుర్తి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** మండల పరిధిలోని కుకునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ అవగాహకత, రోడ్డు భద్రతా పై తూప్రాన్ సీఐ రంగాకృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ విద్యార్థులకు సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి వివరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎలా ఉండాలో, రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించుకోవచ్చో వివరించారు. విద్యార్థులు సైబర్ అవగాహకులుగా, రోడ్డు భద్రతా నియమాలను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సైబర్ నేరాల్లో ఎలాంటివి ఉంటాయో, వాటిని ఎలా నివారించుకోవాలో వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను ఎలా తగ్గించవచ్చో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** వాంకిడి మండల పరిధిలోని ఇందాని, గణేష్ పూర్, సోనాపూర్, వాంకిడి, కామన ఎక్స్ రోడ్ ప్రాంతాల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ను జిల్లా ఎస్పీ నీతిక పంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా గంజాయి రహదారుల సంస్థ ( నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా) అధికారులు, పోలీసు అధికారులతో ఎస్పీ సమావేశమై రోడ్డు ప్రమాదాల నివారణకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రమాదాలకు అధికంగా గురయ్యే ప్రాంతాల్లో స్పష్టమైన సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, సోలార్ లైటింగ్ సదుపాయం కల్పించడం, అవసరమైన చోట్ల రోడ్డు బంప్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రతకు సంబంధించిన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ సూచనలు, రిఫ్లెక్టివ్ మార్కింగ్ సమర్థవంతంగా అమలు చేస్తే వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. రోడ్డు మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు ప్రజల్లో అవగాహన పెంపొందించడం ముఖ్యమని, పోలీస్ శాఖ, సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, వాంకిడి సీఐ సత్యనారాయణ, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, పాంకిడి ఎస్సై మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెఎల్పి నేత,నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. సోన్ మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలు,వడగళ్ల వర్షంవల్ల నష్టపోయిన మొక్క జొన్న పంటను మహేశ్వర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. మండలంలోని సోన్, కూచన్‌పల్లి, బొప్పారం, న్యూ వెల్మల్ గ్రామాల్లో నేలకొరిగిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. సుమారు ఒక్క సోన్ మండలంలోనే 1000 ఎకరాల పైనే పంట నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతీసారి నివేదికలు తెప్పించుకోవడం తప్ప ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు కూడా నష్ట పరిహారం చెల్లించలేదని అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్ట పోయిన ప్రతీ రైతును ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే వెంట న్యూ వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్, బొప్పారం సర్పంచ్ నరేష్, నాయకులు సరికెల గంగన్న,మార గంగారెడ్డి నరేష్, నర్సయ్య, శ్రీనివాస్, సంతోష్, రైతులు తదితరులు ఉన్నారు

## పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో మార్చిలో జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలకు అవగాహన కార్యక్రమం (ఓరియంటేషన్ ప్రోగ్రాం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై డీఈవో గిరిరాజ్ గౌడ్, ఏసీజీఈ భువనేశ్వరి, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, సుదర్శన్ రావు, రాంధన్ లు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఎంఈవోలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలకు కేటాయించిన పాఠశాలలను నియామక ఉత్తర్వులు తీసుకున్న చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు సందర్శించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, అధికారులు సమన్వయంతో వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటా

- రైతు రుణ విమోచన కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు



**ఆత్మకూర్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల కుటుంబాలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆత్మకూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు రేవూరి జనార్ధన్ రెడ్డి కుమారుడు ప్రశాంత్ రెడ్డి కి ఈ మధ్యలో యాక్సిడెంట్ అయినందున ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించినారు. అలాగే గూడెప్పాడు గ్రామానికి చెందిన బింగి అనిత బుధవారం ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ లో చికిత్సగా తీసుకుంటుండగా తెలంగాణ ఉద్యమకారుడు రైతు విమోచన సమితి రాష్ట్ర మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు పరామర్శించినారు. డాక్టర్ల తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికి నాణ్యమైన చికిత్స అందించాలని కోరినారు. ఆయన వెంట తెలంగాణ ఉద్యమకారులజిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు ఎండి బాబు మియా, మండల ప్రధాన కార్యదర్శి దుంక దువ్వ రాజన్న, బింగి వేణు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండలంలో ఎలుగుబంటి సంచారం

- లింగగిరి శివారులో తిరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు




**చెన్నారావుపేట, ఫిబ్రవరి 25 ( జనం సాక్షి):** మండలంలోని లింగగిరి గ్రామ శివారు గుట్టలు, వరి పొలాలు, మొక్కజొన్న పంట చేలల్లో ఎలుగుబంటి దాని పిల్లతో తిరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెక్కొండ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సరిత రెడ్డి అన్నారు. బుధవారం ఫారెస్ట్, పోలీస్, రెస్క్యూ టీం సిబ్బందితో లింగగిరి గ్రామ శివారులోని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అంతేకాక ఎలుగుబంటి దాని పిల్ల జాడ కోసం గాలించారు. ఎలుగుబంటి, దాని పిల్ల గ్రామ శివారులోని వరి పొలాలు, మొక్కజొన్న పంట చేలలో తిరిగినట్లు ఆనవాళ్ళను గుర్తించారు. గ్రామస్తులు, రైతులు ఎవరు బయటికి వెళ్ళకూడదని తెలిపారు. ఒకవేళ కనిపిస్తే ఫారెస్ట్, పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. వాటిని సురక్షితంగా పట్టుకోవడం కోసం రెస్క్యూ టీం సిబ్బంది వాహనంతో గ్రామ శివారులో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ యోగేష్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, బేస్ క్యాంప్ సంతోష్, డ్రైవర్ శివ, రెస్క్యూ టీం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సురేష్, రెస్క్యూ టీం సభ్యులు స్వామి, కొమురయ్య, స్వామి, కృష్ణ, కొమురయ్య, సాంబరాజు, గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార స్వామి, పంచాయతీ కార్యదర్శి శ్యాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాల అమలులో కాంగ్రెస్ విఫలం!

- మండలంలో విస్తృతంగా పర్యటించిన బడే నాగజ్యోతి
- కార్యకర్తలను బెదిరిస్తూ పార్టీలో విలీనం చేసుకోవడం సిగ్గు చేటు
- బిఆర్ఎస్ పార్టీ ఒక మహాసముద్రం... అంతం లేదు
- ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి



**మంగపేట ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందజేసే సంక్షేమ ఫలాల జారీలో పూర్తిగా విఫలమైందని ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్, నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం ఆమె మంగపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. అక్కినపల్లి మల్లారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాత్సాయి శ్రీధర్ వర్మ ఇటీవల కాలుకు గాయం కావడంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అలాగే అదే గ్రామంలో అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న రాజమళ్ళ సుకుమార్ ను పరామర్శించి మనోధైర్యాన్ని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల్లో వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండల కేంద్రంలోని ఆ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అధ్యక్షతన వారి నివాసంలో మీడియా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు పొందడం లేదని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతోనే పబ్బం గడుపుతుందని వారు ఎద్దేవా చేశారు. ములుగు జిల్లాలో మంత్రి సీతక్క ఎంత మేరకు సోషల్ మీడియాలో అభివృద్ధి చేతునట్టు చెప్పడమే కానీ క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేయడం మరిచారు అని వారన్నారు. అలాగే ఒక మంత్రి హోదాలో ఉంటూ బిఆర్ఎస్ కార్యకర్తలపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపడుతూ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసుకోవడం సిగ్గుచేటు అని వారన్నారు. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక మహాసముద్రమని మీరు ఎంతమంది కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ మీ పార్టీలో విరనం చేసుకున్న బిఆర్ఎస్ పార్టీకి అంతం లేదు అని ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు కుడుముల లక్ష్మినారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, కర్రీ శ్యాంబాబ, ఎట్టి జగదీష్, చల్లగురుగుల తిరుపతి, సత్యం, పూసల నర్సింహారావు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, రావుల రమణ, పండా శ్రీనివాస్, రూప భద్రయ్య, యూత్ నాయకులు రమేష్, వేణు, ప్రవీణ్, సందీప్, జగదీష్, సిద్దు, నాగేందర్, గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

## అధికారులు సమయపాలన పాటించాలి

- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25(జనంసాక్షి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం లోని ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సిబ్బంది హాజరు రిజిస్టర్ను పరిశీలించిన కలెక్టర్ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహిస్తున్నారో లేదో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలనకు ప్రాధాన్యం ఇచ్చి ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ కె.హరిత తెలిపారు. ఈనెల 25 నుంచి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 19 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, జనరల్ మరియు వృత్తి విద్య కోర్సులకు చెందిన 9716 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, సరిపడా ఫర్నిచర్, వెలుతురు, ఫ్యాన్లు, నిరంతర విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలు కల్పించమని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో బి ఎన్ ఎస్ ఎస్ చట్టం సెక్షన్ 144 అమలు చేస్తామని, పరీక్షలు సమయంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ దుకాణదారులు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది, అవసరమైన మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 38 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు చెప్పారు. ప్రశ్న పత్రాలను పోలీసు బందోబస్తుతో పరీక్షా కేంద్రాలకు తరలించాలని పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

## ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి


- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి , ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల, వేంపల్లి ప్రాంతంలోని ఎస్. ఆర్. ఆర్. కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షల పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని, పరీక్ష సమయంలో 163 బి. ఎన్. ఎస్. ఎస్. సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయం

- నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**ఆత్మకూర్,ఫిబ్రవరి 25 (జనం సాక్షి):** పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజాప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం పెద్దాపురం, గుడెప్పాడు , మల్కాపేట గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని,రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ సర్పంచ్లు, పరికి రమేష్ బాబు, ఎలకంటి రవి తదితరులు అందరు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన మేయర్, డిప్యూటీ మేయర్

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికలలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లుగా ఎన్నికైన ధరణి మధుకర్, సల్ల రమ్య బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు

## వృద్ధురాలికి బంగారం అప్పగింత



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** బంగారాన్ని గుర్తించి వృద్ధురాలికి అప్పగించినట్లు నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డిలు బుధవారం తెలిపారు.మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన చీకటి కమలమ్మ అనే వృద్ధురాలు సోమవారం రాత్రి రోజు వారి మాదిరిగానే ఆహారం తిని ఇంట్లో నిద్రించింది. మంగళవారం తెల్లవారి లేచి చూసేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చిన వృద్ధురాలు తన ఇంట్లోని బీరువాలో దాచుకున్న బంగారంను వెతికింది. కనిపించకపోవడంతో వృద్ధురాలి కుమారుడు రమేష్ కు తెలుపగా రమేష్ మంగళవారం చెన్నారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు వచ్చిన వెంటనే నెక్కొండ సిఐ శ్రీనివాస్ పోలీస్ సిబ్బందితో కలిసి కమలమ్మ ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. బీరువాలోని చీరల్లో బంగారు గొలుసులను గుర్తించి వృద్ధురాలు కమలమ్మకు అప్పగించినట్లు తెలిపారు. ఎండాకాలం సమీపిస్తున్న కారణంగా ఆరు బయట నిద్రించేవాళ్లు ఇంట్లోని వస్తువులను జాగ్రత్తపరిచి తాళాలు వేసి నిద్రించాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని దొంగతనాలను ఇతర నేరాలను నివారించడంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

## దాడి కేసులో నిందితులకు రిమాండ్

**మంగపేట ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** మండలంలోని కమలాపురం గ్రామంలో గొల్లవాడలో ఈ నెల 22 ఆదివారం రాత్రి కన్నెబోయిన శంకర్ పై బీరు బాటిల్ తో దాడికి పాల్పడిన పర్వతోజు నితిన్, పర్వతోజు రాకేష్ లను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కమలాపురం గ్రామానికి చెందిన కన్నెబోయిన శంకర్ అదే కాలనీకి చెందిన తన బంధువు పిన్ని ఇంటికి వచ్చిన క్రమంలో అదే ఇంటిముందు ఆరు బయట పర్వతోజు నితిన్, పర్వతోజు రాకేష్ లు బీరు తాగుతుండగా వారిని ఇక్కడ మీరు తాగవద్దు అని బీరు బాటిల్ లు పగిలి మా కాళ్ళకు గుచ్చుకుంటాయని అనడంతో వెంటనే కోపంతో అదే బీరు బాటిల్ తో శంకర్ ను దాడి చేసి గాయపరచగా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన ఎస్సై టివిఆర్ సూరి నిందితులను గురువారం ములుగు జేఎఫ్ సీఎం కోర్టు జడ్జి జ్యూడీషియల్ కస్టడీకి పరకాల జైలుకు పంపడం జరిగిందని ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు.

# రోడ్డు భద్రతా పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి, స్పష్టమైన మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డాటాబేస్ ఆధారంగా జిల్లాలో గుర్తించిన ముఖ్యమైన 30 ప్రమాద ప్రాంతాలలో చేపట్టిన రోడ్డు భద్రతా పనులలో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ లోని వెంకటగిరి క్రాస్ రోడ్, కోదాడ క్రాస్ రోడ్, వరంగల్ క్రాస్ రోడ్డు, ఏదులాపురం జంక్షన్ ప్రాంతాలలో మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత తో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రోడ్డు భద్రతా పనులను పరిశీలించారు. అనంతరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు, కొత్త బస్టాండ్, ఎన్టీఆర్ సర్కిల్, బల్లేపల్లి సెంటర్, రఘునాథపాలెం ఆపిల్ సర్కిల్ ప్రాంతాలలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి రోడ్డు భద్రతా పురోగతి పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రోడ్డు భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే అవకాశమున్న 30 బ్లాక్ స్పాట్స్‌ను శాస్త్రీయంగా గుర్తించి, అక్కడ స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టామని తెలిపారు. రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్‌లు, పాదచారుల మార్గాలు, రోడ్ స్టడ్స్, క్యాట్ ఐస్, సోలార్ బ్లింకర్స్, క్రాష్ బారియర్స్, థర్మోప్లాస్టిక్ లైన్ మార్కింగ్ వంటి భద్రతా చర్యలను సమగ్రంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై "గో స్లో" వైట్ పేయింట్ వేయడం, స్కూల్ జోన్‌ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు సరిగ్గా నిర్మించడం వంటి చర్యలు ప్రజల్లో అప్రమత్తత పెంచుతాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రోడ్డు యాక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్ (ఐఆర్‌ఏడి) డేటాను సమీక్షించి, ప్రమాదాల ప్రధాన కారణాలను విశ్లేషించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే 15 రోజుల్లోనే మార్పు కనిపించేలా అధికారులు పనిచేయాలన్నారు. పనులు పూర్తి చేయడమే కాదు, నాణ్యతను కూడా నిర్ధారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర పరిధిలో నూతన రహదారుల నిర్మాణంలో డ్రైనేజీ వ్యవస్థను తప్పనిసరిగా కల్పించాలని, అవసరమైన ప్రాంతాలలో ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని, వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, నూతన పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని కలెక్టర్ తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగాక స్పందించడం కంటే, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమైనది అన్నారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం, యువత స్పీడ్‌పై నియంత్రణ ఉండకపోవడం వలన డ్రైవింగ్ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు భద్రత ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల సహకారం తో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, పబ్లిక్ హెల్త్ ఇ ఇ రంజిత్, నేషనల్ హైవే పిడి దివ్య, ఈఈ యుగంధర్, ఎదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, వార్డు కౌన్సిలర్ బానోత్ దివ్య , ఖమ్మం నగరపాలక సంస్థ సహయ కమీషనర్ అనిల్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి



**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి, త్వరలో ప్రారంభించుటకు అందుబాటులో తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేయాలని, అవసరమైతే రాత్రి , పగలు కూడా ఎక్కువ మంది పని వారిని తీసుకొని పనులు పూర్తి చేసి ప్రారంభించడానికి సిద్ధపరచాలని, బ్లాక్ లో మధ్య గల అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, మొక్కలు నాటడం, పెయింటింగ్ పనులు, స్ట్రీట్ లైట్స్ అన్ని రకముల పెండింగ్ పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసగౌడ్, వైస్ చైర్మన్ మల్లికార్జున్, హౌసింగ్ పిడి సిద్ధార్థ, జిల్లా హార్టికల్చర్ అధికారి నాగయ్య, మిషన్ భగీరథ ఇ.ఇ. కరుణాకర్ రెడ్డి, తాసిల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్షా కేంద్రాలను బుధవారం జిల్లా ఎస్పీ కె.నరసింహ పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, పరీక్షా సరళిని పరిశీలించి విధులు నిర్వహిస్తున్న ఎగ్జామినేషన్ సెంటర్ల సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధ ఆజ్ఞలు 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలిపారు.పటిష్ట పోలీసు బందోబస్తు నడుమ ప్రశాంతంగా పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. నిషేధ ఆజ్ఞలు ఉన్నందున పరీక్ష కేంద్ర పరిసరాల్లో లౌడ్ స్పీకర్లు, మైకులు, వాహన హరన్ లు ఉపయోగించరాదని అన్నారు.జీరాక్స్ సెంటర్స్, ఇంటర్నెట్ కేంద్రాలు మూసివేయాలని సూచించారు.విద్యార్థులు ఒత్తిడికి గురవకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్ఐలు శివ తేజ,మహేంద్రనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ ఫలితాలలో సత్తా చాటిన మాటూరు చిన్నారులు



**మధిర, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థులకు గత నవంబర్ లో నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రతిభా పరీక్ష నందు మాటూరు ఉన్నత పాఠశాలకు చెందిన వేముల నరసింహారావు, పూల జస్వంత్ లు ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి తెలిపారు. ప్రొవిజినల్ గా ఎంపికైన విద్యార్థులు తదుపరి సెలక్షన్లో కూడా ఉన్నట్లయితే ప్రతి సంవత్సరం 12వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందుతాయని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రత్యేక శిక్షణ అందిస్తూ ఎన్.ఎం.ఎం.ఎస్ ఉపకార వేతనాలకు ఎంపిక అయ్యేలా కృషి చేస్తున్న పాఠశాల గణిత ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని చౌడవరపు సునీతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని



**పెనుబల్లి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** పెనుబల్లి మండలశీ టేకులపల్లి ఆదర్శ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని అవులూరి నవ్యశ్రీ ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కి ఎంపిక అయింది. ఎంపికైన నవ్యశ్రీకి 8 నుండి డిగ్రీ వరకు సంవత్సరానికి రూ. 12,000 స్కాలర్షిప్ అందుకోనుంది. విద్యార్థిని నవ్యశ్రీని స్కూల్ ప్రిన్సిపల్ టీబి రూపస్ తోపాటు ప్రోత్సహించిన ఉపాధ్యాయులు కోటయ్య, రాంబాబు,వినోద అభినందించారు.

## తాళం వేసిన మూడు ఇండ్లల్లో చోరీ



**ఆర్మూర్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ఆర్మూర్ పట్టణంలోని తిరుమల కాలనీలో తాళం వేసిన మూడు ఇండ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు.మంగళవారం అర్ధరాత్రి సమయంలో పక్కన ఉన్న ఇండ్లకు గడియ పెట్టి దొంగతనం చేశారు.కాలనీలోని రాకేష్,రమేష్ ఇండ్లలో చొరబడి సుమారు లక్ష రూపాయల నగదు,ఐదు తులాల వెండి, చిన్నపాటి బంగారు ఆభరణాల చోరీ జరిగింది. పదునైన ఆయుధంతో ఇంటికి తాళం ఉండగానే ఇంటి గడియను కట్ చేసి,ఇంటి బీరువాలో వస్తువులను చిందర వందర చేశారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల ఫిర్యాదు మేరకు ఆర్మూర్ పోలీసులు సిసి ఫుటేజీల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

## మాడుగులపల్లిలో వర్కింగ్ జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ



**మాడుగులపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులు తమ ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. బుధవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎస్సై కృష్ణయ్య ప్రత్యేక చొరవతో, మాడుగులపల్లి సర్పంచ్ అరూరి నరేష్, ఆగా మోత్కూర్ సర్పంచ్ అందం రేణుక యాదయ్యల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మండల పరిధిలోని వర్కింగ్ జర్నలిస్టులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వార్తా సేకరణలో భాగంగా జర్నలిస్టులు నిరంతరం ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తుంటారని, అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాల నుండి హెల్మెట్ ప్రాణ రక్షణ కవచంలా నిలుస్తుందని పేర్కొన్నారు.జర్నలిస్టుల క్షేమాన్ని కాంక్షించి, ఎస్సై కృష్ణయ్య సమన్వయంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హెల్మెట్లు అందజేసిన సర్పంచులు అరూరి నరేష్, అందం రేణుక యాదయ్యలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.

**పోలీస్ శాఖ, సర్పంచుల చొరవకు అభినందనలు**

జర్నలిస్టుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల మండల జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తమ వృత్తి పట్ల గౌరవంతో ఈ రక్షణ కవచాలను అందించినందుకు ఎస్సైకి, సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రాజశేఖర్ రాజకుమార్, సీఐ పీఎండి ప్రసాద్, స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వివిధ పత్రికలు విలేకరులు దర్శనం రాంబాబు, గంట రవి, చిట్యాల సైదులు, నాగరాజు, బొంగరాల శ్రీనివాస్, చెరుకుపల్లి రాజు, గంట సైదులు ,పెరమళ్ళ శ్రీనివాస్, భరత్, కట్ట ఏసన్నా రెడ్డి,అఫ్జల్, రామకృష్ణ,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో పొరపాట్లు జరగనియొద్దు

● పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** ఇంటర్ పరీక్ష లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారంనారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్రవ్యా ప్తంగా బుధవారం ఇంటర్మీ డియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షలకు నిర్వహణ కు గాను అధికారులు జిల్లాలో మొత్తం 15 పరీక్షా కేంద్రాలను అధికా రులు ఏర్పాటు చేశారు. బుధ వారం కలెక్టర్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్ మార్గంలోని వేద సరస్వతి జూనియర్ కళాశాలపరీక్ష కేంద్రాన్ని పరిశీలించి ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని..? ఎంతమంది గైర్హాజరు అయ్యారని ఆ కళా శాల ప్రిన్సిపల్ నడిమింటి శేషమ్మ ను అడిగి తెలుసుకున్నారు. తొలి రోజు ఎవరైనా 9:05 నిముషాల తర్వాత కేంద్రానికి వచ్చారా..? అని ప్రశ్నించగా ఎవరూ రాలేదని అందరూ నిర్ణీత సమయం లోనే వచ్చారని ప్రిన్సిపల్ తెలిపారు.విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించా రా? లేదా? సీసీ కెమోరాలను ఏర్పాటు చేశారా..? ఎన్ని కెమో రాలను అమర్చారని అడిగి తెలుసుకున్నారు. తర్వాత కేంద్రంలోని గదులకు వెళ్ళి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వ హించాలని అధికారులను ఆదేశించారు.

## సమాజసేవలో ఎన్జీవోలు ముందుండాలి

● కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** సమాజసేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. డాక్టర్స్ ఫర్ యు ఎన్జీవో సహకారంతో హెచ్సిఎల్ ఫౌండేషన్ విరాళంగా ఇచ్చిన అత్యాధునిక వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్ హాస్పిటల్ కు అత్యాధునిక పరికరాలు అందించిన హెచ్సిఎల్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ వారు డొనేట్ చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పరికరాలు రోగి సంరక్షణ, కార్యాచరణ సామర్థ్యాన్ని బాగా పెంచుతాయని అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోలేని పేదవారికి ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక వైద్య పరికరాలు సమకూర్చుకోవడం వలన పేదవారికి వైద్యభారం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో కూడ ప్రైవేటు హాస్పిటల్స్ కు ధీటుగా వైద్యం లభిస్తుందనే నమ్మకం ప్రతి పేదవాడికి కలుగుతుందని తెలిపారు. దీనివల్ల సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. హెచ్ సీఎల్ వారి ఆలోచన వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ పట్ల నిబద్ధతను, ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు డీఎంఈ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.జయలత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అదనపు డీఎంఈ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్రావణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ సీమి సూరి,డాక్టర్ చేతన తీర్థహళ్లి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**షాబాద్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** అనుమానస్పదంగా వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ నందు చోటుచేసుకుంది. షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన సమాచారం మేరకు మండల పరిధిలోని అంతిరెడ్డి గూడ కు చెందిన మద్దూరి సత్తయ్య (40) బుధవారం తన పొలం వద్దకు వెళ్లి అనుమానస్పదంగా చెట్టుకు ఉరి వేసుకున్నాడని అటుగా వెళుతున్న మేకల కాపరీలు మా కుమారునికి సమాచారం ఫోన్ ద్వారా అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని చూడగా అప్పటికే మృతి చెందినట్లు. ఇట్టి సమాచారం పై మృతిని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రమాద బాధితుల కుటుంబాలను పరామర్శించిన ఎస్పీ



**మాడ్గులపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ 2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం మాడ్గులపల్లి గ్రామంలో భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు రోడ్డు భద్రతపై దిశానిర్దేశం చేశారు. బాధితులకు భరోసా క్షేత్రస్థాయి సమీక్ష అనంతరం ఎస్పీ మాడుగుల పల్లి గ్రామంలోని రోడ్డు ప్రమాదంలో చనిపోయిన నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అనంతరం గ్రామ రోడ్డు భద్రతా కమిటీ సభ్యులతో సమావేశమై, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు అనంతరం భారీ వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎండి ప్రసాద్, స్థానిక ఎస్సై కృష్ణయ్య, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాము పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తూ, విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ ధైర్యం చెప్పారు. పరీక్ష సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 18 వేల 258 మంది హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 17 వేల 667 మంది హాజరు కాగా, 591 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్



ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.




# సూచీలకు ఐటీ దెబ్బ

- మళ్లీ కుదేలైన సెన్సెక్స్, నిఫ్టీ
- రూ.3.15 లక్షల కోట్లు తగ్గిన సంపద



**న్యూఢిల్లీ:**దేశీయ సూచీలను ఐటీ షేర్లు కుంగదీశాయి. కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత వల్ల సాఫ్ట్‌వేర్ సేవల కంపె నీలకు ఇబ్బందులు తప్పవనే ఆందోళనల నేపథ్యంలో ఐటీ షేర్లు కుప్పకూలాయి. ఫలితంగా సెన్సె క్స్, నిఫ్టీ 1 శాతానికి పైగా నష్టపోయాయి. అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతల కారణంగా ముడిచమురు ధరలు పెరగడం, బలహీన విదేశీ సంకేతాలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 6 పైసలు తగ్గి 90.95 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.22% పెరిగి 71.66 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. : బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ. 3.15 లక్షల కోట్లు తగ్గి రూ. 465.64 లక్షల కోట్ల (5.12 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. సెన్సెక్స్ ఉదయం 242 పాయింట్ల (క్రితం ముగింపు 83,294.66) నష్టంతో 83,052.54 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడిన సూచీ.. ఇంట్రాడేలో 81,934.73 వద్ద కనిష్ఠానికి పడిపోయింది. చివరకు 1068.74 పాయింట్ల నష్టంతో 82,225.92 దగ్గర ముగిసింది. నిఫ్టీ 288.35 పాయింట్లు కోల్పోయి 25,424.65 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 25,327.60–25,641.80 పాయింట్ల మధ్య కదలాడింది.

**సెన్సెక్స్ 30 షేర్లలో 23కు నష్టాలు**

ఎటర్నల్ 5.28%, ఎల్ అండ్ టీ 3.59%, ట్రెంట్ 2.93%, భారతీ ఎయిర్‌టెల్ 2.83%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.42%, బీఈఎల్ 1.07%, ఐసీఐసీఐ బ్యాంక్ 1.02% డీలాపడ్డాయి. ఎన్‌టీపీసీ, హెచ్‌యూఎల్, టాటా స్టీల్, టైటన్, పవర్‌గ్రిడ్ 1.94% వరకు లాభపడ్డాయి. రంగాల వారీ సూచీల్లో.. ఫోకస్డ్ ఐటీ 4.80%, ఐటీ 4.53%, స్థిరాస్తి 2.61%, టెలికాం 1.79%, వినియోగ 1.12%, పరిశ్రమలు 0.91% పెరిగాయి. లోహ, చమురు–గ్యాస్, విద్యుత్, ఇంధన, యుటిలిటీస్, కమొడిటీస్, ఎఫ్ఎమ్‌సీజీ తగ్గాయి. బీఎస్ఈలో 2889 షేర్లు నష్టపోగా, 1344 స్క్రిప్‌లు లాభపడ్డాయి. 151 షేర్లలో ఎటువంటి మార్పులేదు.

**బాబోయ్.. ఐటీ షేర్లు**

మంగళవారం మన ఐటీ షేర్లు భారీగా పతనమయ్యాయి. 2008 ఆర్థిక మాంద్యం తర్వాత, అతిపెద్ద నెలవారీ నష్టాన్ని ఈ నెలలోనే నిఫ్టీ ఐటీ సూచీ చవిచూసింది. ఈ సూచీ ఒక్కరోజే 6% పతనమై, 30053 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఐటీ సూచీ ఈ నెలలో ఇప్పటివరకు 21 శాతానికి పైగా క్షీణించింది. ఆర్థిక మాంద్యం భయాలతో పాటు సంప్రదాయ ఐటీ సేవలకు, ఏఐ వల్ల పొంచి ఉన్న ముప్పే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఏఐ అంకుర సంస్థ ఆంత్రోపిక్ తన 'క్లాడ్' టూల్ ద్వారా కోబాల్ కోడ్‌ను సులభతరం చేయవచ్చని ప్రకటించడంతో ఆందోళనలు రెట్టింపయ్యాయి. ఐటీ కంపెనీల దీర్ఘకాలిక ఆదాయ వనరులపై ఇది ప్రతికూల ప్రభావం చూపొచ్చనే భయాలు పెరిగాయి. ఆంత్రోపిక్ చేసిన ప్రకటన ప్రపంచ టెక్ షేర్లను వణికించింది. ముఖ్యంగా ఐబీఎం షేరు సోమవారం 13% క్షీణించింది. గత 25 ఏళ్లలో ఆ కంపెనీ షేరుకు ఇదే అత్యంత భారీ పతనం. ఫలితంగా దాదాపు 40 బిలియన్ డాలర్ల (సుమారు రూ.3.60 లక్షల కోట్ల) మార్కెట్ విలువను కోల్పోయింది. ఈ ప్రభావం మంగళవారం మన ఐటీ షేర్లను తాకింది. అయితే భారత కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి 11.45 గంటల సమయానికి అమెరికా ఐటీ కంపెనీల షేర్లు 4–10% వరకు కోలుకున్నాయి.

**తక్కువ విలువలు ఒక్కటే సరిపోవు**

ఐటీ కంపెనీల షేర్ల ధరలు క్షీణించినా, మదుపర్లు తొందరపడి కొనుగోలు చేయవద్దని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'ఒక రంగం మార్పులకు లోనవుతున్నప్పుడు, తక్కువ ధరకే షేర్లు దొరుకుతున్నాయని కొనుగోలు చేయడం సరికాదు. భవిష్యత్తులో వృద్ధి ఎలా ఉంటుందో స్పష్టత వచ్చాకే నిర్ణయం తీసుకోవాలి' అని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ ఈడీ, సీఐఓ నరేన్ సూచించారు. గత 3, 5, 10 ఏళ్లలో ఐటీ కంపెనీల ఆదాయ వృద్ధి ఒక అంకె స్థాయిలోనే ఉందని, దీనికి తోడు ఏఐ ప్రభావం తోడవ్వడం వల్ల ఆదాయ అంచనాలు మరింత బలహీనపడతాయని ఆల్కెమి క్యాపిటల్ హెడ్ అలోక్ అగర్వాల్ అభిప్రాయపడ్డారు.

**సాంకేతిక అంశాలు ఏం చెబుతున్నాయంటే..**

ప్రస్తుతానికి అప్రమత్తత పాటించాలని సాంకేతిక విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతానికి నిఫ్టీ ఐటీకి 29,961 వద్ద మద్దతు ఉంది. అది కోల్పోతే 28,800 స్థాయికి పడిపోవచ్చని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ చీఫ్ మార్కెట్ స్ట్రాటజిస్ట్ ఆనంద్ జేమ్స్ అన్నారు. సాంకేతిక చార్టుల్లో డెత్ క్రాస్ ఏర్పడిందని, ఇది ట్రెండ్ రివర్సల్‌ను సూచిస్తోందని ఛాయిస్ బ్రోకింగ్‌కు చెందిన సచిన్ గుప్తా తెలిపారు.

## సెమాగ్లుటైడ్ కోసం నాట్కోతో ఎరిస్ లైఫ్‌సైన్సెస్ భాగస్వామ్యం

**హైదరాబాద్:** దీర్ఘకాలిక ఊబకాయం, టైప్–2 మధుమేహం నియంత్రణ కోసం వినియోగిస్తున్న సెమాగ్లుటైడ్ ఔషధాన్ని భారత మార్కెట్లో విక్రయించేందుకు ఎరిస్ లైఫ్‌సైన్సెస్, నాట్కో ఫార్మా కీలక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచి, చక్కెర స్థాయిలను నియంత్రించే జీఎల్‌పీ–1 రిసెప్టార్ అగోనిస్ట్ అయిన సెమాగ్లుటైడ్.. బరువు తగ్గించడంలోనూ వైద్యపరంగా మెరుగైన ఫలితాలను ఇస్తుండటంతో.. ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక చికిత్సగా ఆవిర్భవించింది. దీన్ని దేశీయంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఈ రెండు దేశీయ సంస్థలూ చేతులు కలిపాయి. నాట్కో ఫార్మాకు ఉన్న ఔషధ తయారీ నైపుణ్యంతో దీన్ని ఉత్పత్తి చేస్తుంది. ఎరిస్ లైఫ్‌సైన్సెస్‌కు డయాబెటిస్ విభాగంలో ఉన్న బలమైన పంపిణీ వ్యవస్థతో మార్కెట్లోకి తీసుకెళ్తుంది. 'ఇటీవలి కాలంలో జీవక్రియ (మెటబాలిక్) సంరక్షణ విభాగంలో వచ్చిన అత్యంత ముఖ్యమైన చికిత్సా విధానంలో సెమాగ్లుటైడ్ ఒకటి. వినూత్న, అత్యంత ప్రభావవంత చికిత్సలతో మా డయాబెటిస్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యానికి ఈ భాగస్వామ్యం తోడ్పడుతుంది' అని ఎరిస్ లైఫ్‌సైన్సెస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ బక్షి తెలిపారు. ఎరిస్‌కున్న వాణిజ్య మౌలిక సదుపాయాలు, దీర్ఘకాలిక చికిత్సల విభాగంలో ఉన్న విస్తృత అనుభవంతో ఈ ఔషధ వినియోగాన్ని వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, దేశీయంగా సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.

## మాస్టర్‌మైండ్ అతడే..!

ఐడీఎఫ్‌సీలో రూ.590 కోట్ల మోసంపై సంచలన విషయాలు వెలుగులోకి...



**న్యూఢిల్లీ:**ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో రూ.590కోట్ల మోసం ఘటన బ్యాంకింగ్ రంగంలో సంచలనం సృష్టించింది. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు బయటపడ్డాయి. ఈ కుంభకోణం సూత్రధారి బ్యాంకు మాజీ ఉద్యోగేనని తేలింది. బ్యాంకింగ్ ప్రక్రియను తారుమారు చేసి ప్రభుత్వానికి చెందిన ఈ నిధులను అతడు షెల్ కంపెనీలకు మళ్లించినట్లు వెల్లడైంది. దీంతో ఆ మాస్టర్‌మైండ్ సహా అతడికి సహకరించిన మరో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. హరియాణాలో చండీగఢ్‌లోని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ శాఖలో జరిగిన మోసం కేసులో నలుగురు నిందితులను పోలీసులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. నిందితులను రిభవ్ రిషి, అభయ్ కుమార్, అభిషేక్ సింగ్లా, స్వాతి సింగ్లాగా గుర్తించారు. వీరిలో ఇద్దరు గతంలో ఐడీఎఫ్‌సీ బ్యాంకులో పనిచేసిన ఉద్యోగులు కాగా.. మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులని పోలీసులు తెలిపారు. ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకులో మాజీ మేనేజర్ అయిన రిభవ్ రిషి ఈ మోసానికి మాస్టర్‌మైండ్ అని, అతడే ఈ కుట్ర మొత్తాన్ని అమలుచేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రిషి చండీగఢ్‌లోని ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో నిందితులను విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.

**మోసం జరిగిందిలా..**

హరియాణా ముఖ్యమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన–2.0 స్కీమ్‌కు సంబంధించిన నిధులను జమ చేసేందుకు ఆ విభాగం అధికారులు 2025 సెప్టెంబరు 26న ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో రెండు ఖాతాలు తెరిచారు. తొలుత ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో రూ. 50కోట్లు, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో రూ. 25 కోట్లు జమ చేశారు. అయితే, ఆ నిధులను వినియోగించేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాకపోవడంతో ఈ ఖాతాలను మూసివేయాలని ప్రభుత్వ అధికారులు నిర్ణయించుకున్నారు. ఆ ఖాతాల్లో ఉన్న డబ్బు మొత్తాన్ని వడ్డీతో సహా మరో ఖాతాకు బదిలీ చేయాలంటూ ఈ రెండు బ్యాంకులకు ఈ ఏడాది జనవరి 13న లేఖలు పంపారు. దీంతో జనవరి 16న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రూ. 25.45 కోట్లను హరియాణా ప్రభుత్వానికి చెందిన మరో అకౌంట్‌కు బదిలీ చేసి తమ ఖాతాను మూసేసింది. అయితే, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ మాత్రం కేవలం రూ. 1.27 కోట్లను మాత్రమే ట్రాన్స్‌ఫర్ చేసింది. దీంతో ఖాతాలో ఉన్న రూ. 50 కోట్ల నిధులు ఏమయ్యాయని హరియాణా ప్రభుత్వ విభాగం బ్యాంకును ప్రశ్నించింది. దీనికి బ్యాంకు నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో విచారణ కమిటీ వేసింది. ఈ విచారణలో విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. ప్రభుత్వ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి ఆ ఖాతా నుంచి నిధులను షెల్ కంపెనీలకు చెందిన మరో బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసినట్లు తేలింది. ఈ కుట్రంతా రిభవ్ రిషినే చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా బ్యాంకులో నిర్వహణపరమైన లోపాలు కూడా బయటపడ్డాయి. తప్పుల తడకగా కొన్ని లావాదేవీలను నిర్వహించినట్లు తెలిసింది. దీంతో గుట్టు లాగగా.. ప్రభుత్వ ఖాతాల్లోని మొత్తం రూ. 590 కోట్ల నిధులను దారి మళ్లించినట్లు తేలింది. దీనిపై దర్యాప్తు చేపట్టిన అధికారులు.. ఇప్పటికే ఆ సొమ్ము మొత్తాన్ని రికవరీ చేసినట్లు హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ వెల్లడించారు. ఈ మోసం నేపథ్యంలో ప్రభుత్వ ఖాతాలను నిర్వహించకుండా ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌పై నిషేధం విధించినట్లు పేర్కొన్నారు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.15 | ₹ 5.17 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,48,400 | ₹ 1,61,890 |
| --- | --- |
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 2,95,000

# ఏఐతో ఉద్యోగాలు పోవు

**ఆంథ్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్**



**న్యూఢిల్లీ:** కృత్రిమ మేధ (ఏఐ) ఒక సునామీలా ప్రపంచం మీదికి దూసుకొస్తోందని, కానీ, దానిని ఎదుర్కొనేందుకు సమాజం ఇంకా సిద్ధం కాలేదని ఆంత్రోపిక్ సీఈఓ డారియో ఆమోడెయ్ పేర్కొన్నారు. ఆన్‌లైన్ బ్రోకరేజీ ప్లాట్‌ఫామ్ జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఏఐ భవిష్యత్తు, భారత ఐటీ రంగం, స్టార్టప్‌లు, కొత్త నైపుణ్యాలు, బయోటెక్నాలజీ వంటి అంశాలపై డారియో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యాంశాలివీ.. 'అయిదేళ్ల క్రితం కంప్యూటర్‌తో సొంతంగా ఒక వ్యాసం రాయించడం/వీడియోను విశ్లేషించడం దాదాపు అసాధ్యం. ఇప్పుడు ఏఐ మోడల్స్ మానవ మేధస్సుకు సరిసమాన స్థాయికి చేరుకుంటున్నాయి. ఏఐ ఒక రసాయన చర్యలాంటిది. ఒక రసాయన చర్యకు ముడిపదార్థాలు అవసరమైనట్లే.. డేటా, కంప్యూటింగ్ శక్తి అనే ముడిపదార్థాల అందుబాటు పెరిగే కొద్దీ, ఏఐ సామర్థ్యం అద్భుతంగా మారుతుంది. ఈ అనూహ్య మార్పుల వల్ల రాబోయే ఆర్థిక, భౌగోళిక, భద్రతాపరమైన పరిణామాలపై ప్రభుత్వాలు – ప్రజలకు ఇంకా పూర్తి అవగాహన రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఏఐని అత్యంత సురక్షితంగా, బాధ్యతాయుతంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే నేను ఓపెన్ ఏఐ నుంచి బయటకు వచ్చి, ఆంత్రోపిక్‌ను స్థాపించాను. చాలా బహుళజాతి సంస్థలు భారతదేశాన్ని వినియోగదారుల మార్కెట్‌గానే చూస్తుంటాయి. కానీ, భారతీయ ఐటీ, కన్సల్టింగ్ కంపెనీలతో మేము (ఆంత్రోపిక్) కలిసి పనిచేయాలనుకుంటున్నాం. భారతీయ కంపెనీలకు మా ఏఐ టూల్స్ అందించి, వారి సేవలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నాం. ఇందువల్ల వారి సంస్థాగత సామర్థ్యాన్ని, మార్కెట్ నైపుణ్యాలను అద్భుతంగా పెంచొచ్చు. అంతేకానీ, ఉద్యోగులను తొలగించాల్సిన పని ఉండదు. గత అక్టోబరులో తొలిసారి భారత్‌ను సందర్శించినప్పటితో పోలిస్తే.. ఇప్పుడు ఇక్కడ మా వినియోగదారుల సంఖ్య, రాబడి రెట్టింపు అయ్యింది. ఏపీఐ మోడల్స్ ద్వారా భారత్‌లో ఎంతోమంది సొంత పరిష్కారాలను నిర్మించుకుంటున్నారు. భారతీయ స్టార్టప్‌లు ఏపీఐలను ఉపయోగించుకుని, అప్లికేషన్ లేయర్‌లో కొత్త టూల్స్ నిర్మించొచ్చు. ప్రతి రెండు, మూడు నెలలకు వచ్చే కొత్త ఏఐ మోడల్స్ వాడుకుంటూ, ఇంతకు ముందు సాధ్యం కాని కొత్త పరిష్కారాలను కనుక్కోవాలి. ఏఐ మోడల్స్ చుట్టూ ఒక చిన్న యూజర్ ఇంటర్‌ఫేస్ (యూఐ), ర్యాపర్‌లాంటి సాధారణ అప్లికేషన్లు చేయకూడదు. ఫైనాన్స్, బయాలజీ వంటి రంగాలపై దృష్టి పెట్టి, సులభంగా అనుకరించలేని బలమైన నమూనాలతో స్టార్టప్‌లను నిర్మించుకోవాలి. ఏఐ మోడల్స్ మరింత సంక్లిష్టంగా అభివృద్ధి చెందే కొద్దీ, మనుషుల్లాగే నిర్ణయాలు తీసుకునే స్థాయి వస్తుందని నేను నమ్ముతున్నాను. ఓపెన్ వెబ్‌లో దొరికే సమాచారం కంటే, ఏఐ తనంతట తాను నేర్చుకునే సింథటిక్ డేటా ప్రాముఖ్యం భవిష్యత్తులో పెరుగుతుంది. ఏఐ సాంకేతికత భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రభుత్వాలు, ప్రజల పాత్ర కచ్చితంగా ఉండాలి. అభివృద్ధి వేగం నెమ్మదించకుండా, అర్థవంతంగా, చురుకైన నియంత్రణ అవసరం. నేను బయాలజిస్టును. 15 ఏళ్ల క్రితం న్యూరల్ నెట్‌వర్క్ పనితీరు చూశాక, జీవశాస్త్రంలోని అత్యంత క్లిష్టమైన సమస్యలకు ఏఐ ద్వారా పరిష్కారం కనుగొనగలమని నమ్మాను. భవిష్యత్తులో ఏఐ సాయంతో బయోటెక్నాలజీ ద్వారా ఎన్నో మొండి వ్యాధులకు చికిత్స అందుబాటులోకి వస్తుంది. శరీరంలో అవసరమైన చోటే మార్పులు చేయగల ప్రోగ్రామబుల్ 'పెప్టైడ్–ఆధారిత థెరపీ'లూ అభివృద్ధి చెందుతాయి. శరీరం నుంచి కణాలను బయటకు తీసి, క్యాన్సర్‌లాంటి నిర్దిష్ట వ్యాధులపై పోరాడేలా, జన్యుపరంగా మార్పులు చేసి, తిరిగి శరీరంలోకి ప్రవేశపెట్టే సెల్–ఆధారిత (కార్–టి) థెరపీలు, ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లూ వస్తాయని నమ్ముతున్నా' అని డారియో పేర్కొన్నారు. ఏఐ రాకతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల స్వరూపం మారుతుంది. కోడింగ్ వంటి పనులను ఏఐ పూర్తిస్థాయిలో ఆక్రమిస్తుంది. భవిష్యత్తులో యాంత్రికం కాని 'మానవ సంబంధిత నైపుణ్యాలు', భౌతిక ప్రపంచంతో ముడిపడి ఉన్న పనులు, సంస్థల మధ్య సంబంధాలను నిర్వహించే నైపుణ్యాలకు భారీ గిరాకీ ఉండబోతోంది. ఏఐ సృష్టించే ఫేక్ కంటెంట్‌ను, మోసాలను పసిగట్టేందుకు యువతకు క్రిటికల్ థింకింగ్ నైపుణ్యాలు అవసరం.

## పాక్ ప్రధాని ప్రాణాలను ట్రంప్ కాపాడారా?

**అమెరికా అధ్యక్షుడి మాటలకు అర్థమేంటి?**

**వాషింగ్టన్:**భారత్–పాకిస్థాన్ ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పాతపాటే పాడారు. ఈ రెండు దేశాల మధ్య అణు యుద్ధాన్ని తానే అడ్డుకున్నానని అన్నారు. అయితే, ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు గందరగోళానికి దారితీశాయి. తాను లేకపోతే పాక్ ప్రధాని చనిపోయేవారనే అర్థం వచ్చేలా ట్రంప్ మాట్లాడటం గమనార్హం. అసలేం జరిగిందంటే..అమెరికా కాంగ్రెస్ 'స్టేట్ ఆఫ్ యూనియన్' ప్రసంగంలో ట్రంప్.. యుద్ధాల అంశాన్ని ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో తాను ఎనిమిది యుద్ధాలు ఆపాగలిగానని అన్నారు. ఈ సందర్భంగా భారత్–పాక్ ఉద్రిక్తతల గురించి ప్రస్తావిస్తూ.. "పాకిస్థాన్ ప్రధాని చెప్పారు.. నేను జోక్యం చేసుకోకపోతే 35 మిలియన్ల మంది ప్రాణాలు కోల్పోయేవారని" అంటూ వ్యాఖ్యానించారు. అయితే, ఈ మాట అనేటప్పుడు ఆయన విరామం లేకుండా చెప్పేసరికి.. "నేను లేకపోతే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పోయేవారని 35 మిలియన్ల మంది చెప్పారు" అనే అర్థం ధ్వనించింది. దీంతో ఒకింత గందరగోళం ఎదురైంది. కాగా.. భారత్–పాక్ ఉద్రిక్తతల గురించి గతంలోనూ పలు మార్లు ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ఆపకపోతే 200 శాతం టారిఫ్‌లు విధిస్తానని ఆ రెండు దేశాలను తాను బెదిరించానని అన్నారు. అందువల్లే ఉద్రిక్తతలు ఆగిపోయాయంటూ ప్రచారం చేసుకున్నారు. అయితే, ట్రంప్ మాటలను భారత్ ఇప్పటికే ఖండించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌తో కాల్పుల విరమణకు సంబంధించి మూడో దేశం జోక్యం లేదని స్పష్టం చేసింది. కాంగ్రెస్‌లో ప్రసంగం సందర్భంగా అమెరికా అధ్యక్షుడు పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఆధునిక ఆదాయపు పన్ను వ్యవస్థను భర్తీ చేయడానికి టారిఫ్‌లు విధించినట్లు తెలిపారు.

## చంద్రశేఖరన్ పునర్నియామకంపై నిర్ణయం వాయిదా

**టాటా సన్స్ బోర్డు సమావేశంలో భేదాభిప్రాయాల వల్లే!**



**న్యూఢిల్లీ:**టాటా గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్ ఛైర్మన్‌గా ఎన్.చంద్రశేఖరన్‌ను మూడోసారి పునర్నియమించడంపై నిర్ణయాన్ని బోర్డు వాయిదా వేసినట్లుగా తెలుస్తోంది. మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో 'కొత్త వ్యాపారాల్లో నష్టాలపై భేదాభిప్రాయాలు తలెత్తడమే' ఇందుకు కారణమని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అలాగే చంద్రశేఖరన్ పునర్నియామకానికి టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయల్ టాటా కొన్ని షరతులు పెట్టినట్లు అవి వెల్లడించాయి. టాటా గ్రూపులో కొన్ని కంపెనీలకు నష్టాలు వస్తున్న అంశాన్ని కూడా సమావేశంలో నోయల్ లేవనెత్తారు. అయితే ఏ కొత్త వ్యాపారమైనా, పెట్టుబడులపై ప్రతిఫలాలు రావాలంటే కొంత కాలం వేచిచూడాల్సి ఉంటుందని చంద్రశేఖరన్ పునర్నియామకానికి మద్దతిస్తున్న బోర్డు సభ్యులు పేర్కొన్నట్లు సమాచారం. పునర్నియామక కమిటీకి సారథ్యం వహిస్తున్న అనితా జార్జ్ కూడా చంద్రశేఖరన్ పునర్నియామకానికి అనుకూలంగా మాట్లాడుతూ.. కొత్త ప్రాజెక్టుల్లో నష్టాలు ఊహించినవేనని తెలిపారు. ఒకటి రెండు కంపెనీలు నష్టాల్లో ఉన్నంత మాత్రాన, గ్రూపు మొత్తం పనితీరుకు దానిని సంకేతంగా చూడలేమని కొందరు బోర్డు సభ్యులు వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇన్నేళ్లుగా సంస్థ పురోగతిలో ఛైర్మన్ అందించిన సహకారాన్ని తక్కువ చేసి చూడకూడదని వాళ్లు పేర్కొన్నట్లు సమాచారం. కాగా.. చంద్రశేఖరన్ పునర్నియామకం అంశంపై ఓటింగ్ నిర్వహించాలని బోర్డు సభ్యులు ప్రతిపాదించినా, 'దీనికంటే, ఆ నిర్ణయాన్ని వాయిదా వేయడమే ఉత్తమమని' చంద్రశేఖరన్ అన్నట్లు తెలుస్తోంది. నిర్ణయాలు తీసుకోవడంలో టాటా సన్స్, టాటా ట్రస్ట్స్ ఐక్యంగా ఉంటేనే.. టాటా గ్రూపు సమర్థంగా పనిచేయగలదని ఆయన చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. టాటా సన్స్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ ప్రస్తుత పదవీకాలం ముగియడానికి ఇంకా ఏడాది సమయం (2027 ఫిబ్రవరి) ఉంది. 2017 నుంచి ఈ బాధ్యతల్లో ఆయన కొనసాగుతున్నారు. చంద్రశేఖరన్ హయాంలో టాటా గ్రూపునకు చెందిన 15 అతిపెద్ద నమోదిత కంపెనీల ఆదాయాలు, లాభాలు దాదాపు రెట్టింపయ్యాయి.

నోయల్ టాటా షరతులు..

చంద్రశేఖరన్ పునర్నియామకం కావాలంటే, టాటా ట్రస్ట్ ఛైర్మన్ నోయల్ టాటా పెట్టిన షరతులివే..టాటా సన్స్‌ను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదుచేయకూడదు. అదనపు అప్పుల జోలికి వెళ్లకూడదు. అధిక ముప్పు ఉండే వ్యాపారాల్లో భారీగా మూలధన వ్యయాలను వెచ్చించడాన్ని అదుపులో పెట్టుకోవాలి. ఎయిరిండియా, బిగ్‌బాస్కెట్ లాంటి సంస్థల కొనుగోళ్ల వల్ల వస్తున్న నష్టాలు నివారించాలి.

## ఏప్రిల్ 1 నుంచి ఈ20 పెట్రోల్ విక్రయం తప్పనిసరి

అయితే ప్రత్యేక పరిస్థితుల్లో, కొన్ని నిర్దిష్ట ప్రాంతాలకు పరిమిత కాలంపాటు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చే అధికారం కేంద్రానికి ఉంటుందని స్పష్టం చేసింది. ఇథనాల్‌ను చెరకు, మొక్కజొన్న, ఇతర ధాన్యాల నుంచి తయారు చేస్తారు. అందుకే దీనిని పునరుత్పాదక ఇంధన వనరు అని చెప్పవచ్చు. పైగా దీనిని దేశీయంగా తయారు చేయవచ్చు. సాధారణ పెట్రోల్ కంటే ఇది తక్కువ కాలుష్యాన్ని విడుదల చేస్తుంది. దేశంలో చమురు దిగుమతులు తగ్గించడంతోపాటు, కాలుష్య ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ బ్లెండింగ్‌ను తప్పనిసరి చేసింది. ఈ నిర్ణయం చెరకు, మొక్కజొన్న, సహా అగ్రికల్చర్ సర్‌ప్లస్‌కు డిమాండ్‌ను పెంచి, రైతులకు ఆర్థికంగా బాగా మేలు చేస్తుంది.


వాహనాలపై ప్రభావం

2023–25 నుంచి భారతదేశంలో తయారైన మెజారిటీ వాహనాలు ఈ20 ఇంధనంతో నడిచేలా రూపొందించారు. కనుక వాటికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. అయితే పాత వాహనాల విషయంలో మైలేజీ (3 –7 శాతం) స్వల్పంగా తగ్గే ఛాన్స్ ఉంటుంది.

## దేశంలో ఐటీ ఉద్యోగుల సంఖ్య .. 59.50 లక్షలు

**2025-26లో 1.35 లక్షల కొత్త కొలువులు**

**ఈ రంగం విలువ రూ.28 లక్షల కోట్ల పైమాటే: నాస్‌కామ్ నివేదిక**



**న్యూఢిల్లీ:**అంతర్జాతీయ అనిశ్చితులు, ఏఐ ప్లాట్‌ఫామ్‌ల రాకతో మార్పులు.. వీటన్నిటి మధ్య కూడా భారత టెక్ రంగం రాణిస్తోంది. 2025–26లో ఈ రంగ ఆదాయం 6.1% వృద్ధితో 315 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 28.35 లక్షల కోట్ల)కు చేరొచ్చని పరిశ్రమ సంఘం నాస్‌కామ్ అంచనా వేస్తోంది. 2024–25లో ఐటీ రంగంలో నికరంగా 1.33 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు జత చేరగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య 1.35 లక్షలకు పెరిగింది. దేశంలోని మొత్తం ఐటీరంగంలోని ప్రత్యక్ష ఉద్యోగుల సంఖ్య 58.15 లక్షల నుంచి 59.50 లక్షలకు చేరుకున్నట్లు నాస్‌కామ్ తెలిపింది. కొత్త ఉద్యోగాల్లో నికర వృద్ధి 2,000 ఉద్యోగాలే. గత కొన్నేళ్లలో ఇది అత్యంత మందగమన స్థితి. ఉద్యోగ వృద్ధి 2.3%, ఆదాయ వృద్ధి 6.1% నమోదు కావడంపై నాస్‌కామ్ ప్రెసిడెంట్ రాజేశ్ నంబియార్ స్పందిస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లోనూ ఐటీ ఉద్యోగుల సంఖ్య నికరంగా పెరగడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నియామకాలు పెరుగుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం 59.5 లక్షల మంది ఐటీ ఉద్యోగుల్లో 20 లక్షల మంది ఏఐ (కృత్రిమమేధ) సాంకేతికతలో నైపుణ్యం సాధిస్తున్నారని, ఇందులో 3 లక్షల మంది అధునాతన ఏఐ స్కిల్స్ నేర్చుకుంటున్నారనీ వివరించారు. 2025–26లో మొత్తం మీద దేశీయ సంస్థలకు ఏఐ ఆదాయాలు 10–12 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 90,000–1,08,000 కోట్ల) మేర ఉండొచ్చని నాస్‌కామ్ అంచనా వేసింది. అన్ని కంపెనీలూ ఏఐ ఆదాయాలను వెల్లడించలేదన్నారు. సాధారణంగా అమెరికా నుంచి మన కంపెనీలకు అధిక వృద్ధి లభిస్తుంటుందని, అయితే ఈసారి ఆసియా పసిఫిక్, మధ్య ప్రాచ్య ప్రాంతాలు వేగవంతమైన వృద్ధిని నమోదుచేశాయని నంబియార్ పేర్కొన్నారు. దేశీయంగా ఐటీ కంపెనీలకు ఆదాయం 2025–26లో 7.9% వృద్ధి చెందింది. ఇది ప్రపంచ స్థాయి సగటు కంటే అధికం. రంగాల వారీగా చూస్తే ఆరోగ్య సంరక్షణ, పర్యాటక, రవాణా రంగాల్లో అధిక వృద్ధి కనిపిస్తోంది. కృత్రిమ మేధ(ఏఐ)తో జరిగే మార్పుల వల్ల ఐటీ రంగంలో 'ఇబ్బందికర' పరిణామాలు ఎదురుకావొచ్చని హెచ్‌సీఎల్ టెక్ ఎండీ, సీఈఓ సి. విజయ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. అయితే ఐటీ రంగానికి 'సంస్మరణ' సమయం ఏమీ రాలేదని, సంక్లిష్ట ఎంటర్‌ప్రైజెస్ టెక్నాలజీ ఆర్కిటెక్చర్స్‌ను నిర్వహించగలిగే సామర్థ్యం వల్ల నిలదొక్కుకోగలదని అన్నారు. వై2కే తర్వాత పరిశ్రమ ఎలాగైతే మార్పులు స్వీకరించి ముందుకెళ్లిందో.. అలాగే ఇప్పుడు కూడా తనకు తాను పునర్ నిర్వచించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

## నన్ను క్షమించండి..!

**ఎప్‌స్టీన్‌తో సంబంధాలపై బిల్‌గేట్స్**



**న్యూఢిల్లీ:**ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన పత్రాల్లో తన పేరు ఉండడంపై మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ స్పందించారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉండడంపై ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పినట్లు తాజాగా వెల్లడైంది. తాను చట్టవిరుద్ధంగా ఏ పని చేయలేదని పేర్కొన్నారు. అయితే, ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయని అంగీకరించిన ఆయన.. ఎప్‌స్టీన్ నేరాల్లో మాత్రం భాగస్వామ్యం కాలేదని స్పష్టం చేసినట్లు సమాచారం. 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ ఈ అంశాలను పేర్కొన్నారు.



# గ్యారేజీకి తరలిన చెత్త సేకరణ ఆటోలు

- మరమ్మతులు చేపట్టాం.. ఇబ్బందులు లేవు
- ట్రాక్టర్లతో సేకరణ కొనసాగుతోంది
- తడి, పొడి చెత్త వేరు చేసి ఇంటి వద్దకు ఇవ్వండి
- త్వరలో పూర్తి స్థాయి ఆటోలతో సేవలు

**వేములవాడ, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** చెత్త సేకరణ కోసం వినియోగిస్తున్న ఆటోలు మరమ్మతులకు గురై గ్యారేజీకి తరలించడంతో పట్టణంలో ఎదురవుతున్న ఇబ్బందులపై జనం సాక్షి పత్రికలో బుధవారం ప్రచురితమైన కథనానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ సంపత్ కుమార్ స్పందించారు. రిపేర్లకు గురైన ఆటోలను త్వరగా మరమ్మతు చేసి తిరిగి సేవలోకి తీసుకురావడానికి గ్యారేజీకి పంపించినట్లు చైర్మన్ తెలిపారు.

ప్రస్తుతం చెత్త సేకరణలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఉన్న ఆటోలతో పాటు ట్రాక్టర్లను కూడా వినియోగిస్తున్నామని ఆయన వివరించారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటి వద్దకు వచ్చే ఆటోలు, ట్రాక్టర్లకు అందించాలని చైర్మన్ పుల్కం రాజు ప్రజలకు సూచించారు. స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, వేములవాడను మరింత స్వచ్ఛంగా మార్చేందుకు అందరూ సహకరించాలని కోరారు. కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. త్వరలోనే రిపేర్ అయిన ఆటోలను పూర్తిస్థాయిలో చెత్త సేకరణకు వినియోగిస్తామని, స్వచ్ఛత సేవలు మరింత సమర్థవంతంగా అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు.



## గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై ఇ.వై టీం నిశాంత్‌లి, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు,ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీపీ రాంరెడ్డి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, డిపిఓ వీర బుచయ్య,గోదావరిఖని ఏ.సి. పి.రమేష్, ఈఈఆర్అండ్‌బి భావ్ సింగ్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలకు వాట్సాప్ చాట్ బాట్ సౌలభ్యం

- 'హాయ్' అని మెసేజ్ పంపితే చాలు
- ఫిర్యాదు నమోదు, ట్రాకింగ్, ఏజెంట్‌తో చాట్
- కంప్లైంట్ ఐడీతో త్వరిత పరిష్కారం
- కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) అత్యాధునిక వాట్సాప్ చాట్ బాట్ సేవను ప్రవేశపెట్టింది. ఇకపై వినియోగదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, మొబైల్ నుంచే సులభంగా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. గంగాధర్ తెలిపారు. వినియోగదారులు తమ మొబైల్‌లోని వాట్సాప్‌లో 790162 8348 నంబరుకు సందేశం పంపి 'Hi' అని టైప్ చేసి పంపితే సరిపోతుంది. వెంటనే 'హాయ్.. ఎన్‌పీడీసీఎల్ కాల్ సెంటర్‌కు స్వాగతం' అనే సందేశంతో పాటు మూడు ఆప్షన్లు వస్తాయి: Register Complaint, Track Complaint, Chat with Agent.Register Complaintµ ఎంచుకుని, విద్యుత్ కనెక్షన్ యూనిక్ సర్వీస్ నంబర్ (USC నంబర్) నమోదు చేస్తే వినియోగదారుని వివరాలు స్వయంచాలకంగా కనిపిస్తాయి. వాటిని నిర్ధారించి (OK) చేసిన తర్వాత మెనూలో సమస్య రకాన్ని ఎంచుకోవాలి.

ఫిర్యాదు నమోదు అయిన వెంటనే ఒక కంప్లైంట్ ఐడీ జనరేట్ అవుతుంది. ఈ సమాచారం సంబంధిత అధికారికి వెంటనే చేరుతుంది. సమస్య పరిష్కారమైన తర్వాత వినియోగదారునికి వాట్సాప్ సందేశంతో పాటు IVRS ద్వారా కాల్ కూడా వస్తుంది. పరిష్కారంపై సంతృప్తి చెందకపోతే ఫిర్యాదును రీ-ఓపెన్ చేసే సౌకర్యం లేదా ఫీడ్‌బ్యాక్ ఇచ్చే వెసులుబాటు కూడా ఉందని ఎస్ఈ వివరించారు. అదనంగా ఎన్‌పీడీసీఎల్ అధికారిక వెబ్‌సైట్ www.tgnpdcl.comలోని వాట్సాప్ ఐకాన్‌పై క్లిక్ చేసినా ఈ సేవలు పొందవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్ 1912ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకొని వినియోగదారులకు మరింత మెరుగైన, పారదర్శక సేవలు అందించడమే సంస్థ లక్ష్యమని గంగాధర్ స్పష్టం చేశారు.

*యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి బంగారు జీవితాన్ని నాశనం చేసుకోకుండా వీటికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలిఉల్లాఖాద్రీ, రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర పిలుపు నిచ్చారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా మార్చి 1వ తేదీ నుంచి 23వ తేదీ వరకు యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ ఉత్సవాలకు సంబం ధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగింది.*

*- హిమాయత్‌నగర్*

## బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయరమణారావు
- కలిసి పని చేద్దాం పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం: చైర్మన్ మల్లయ్య



**పెద్దపల్లి,ఫిబ్రవరి 25(జనంసాక్షి) :** అందరి సహకారంతో పెద్దపల్లి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని మున్సిపల్‌చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య అన్నారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ రమణారావు సమక్షంలో చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించారు. ముందుగా చైర్మన్ చాంబర్‌లో వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం చైర్మన్, వైస్‌చైర్మన్ బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో తన పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపి, చైర్మన్, పాలకవర్గం కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆదరించి ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలను అప్పగించిన విజన్నకు రుణపడి ఉంటామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ పట్టణంలో సామాన్య రైతు కుటుంబంలో పుట్టి పెరిగాను.ఇక్కడి రోడ్ల మీద నడిచాను,కంచెర బావి నీళ్లు తాగి పెరిగినవాడినని, ఇక్కడి సమస్యలను దగ్గరగా చూశానన్నారు.అందుకే ఈ పదవిని 'అధికారం'గా కాకుండా, సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని తెలిపారు. పట్టణంలో ఇంకా చాలా మెరుగుపరచాల్సిన అంశాలు ఉన్నాయని వాటి అన్నిటిని అందరి సహకారంతో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు, మంచి డ్రైనేజీ వ్యవస్థ, పక్కాగా తడి, పొడి చెత్త అమలు, రోడ్లు, వీధుల దీపాలు, పార్కుల అభివృద్ధి, మెరుగైన ఆరోగ్యం, విద్యా సౌకర్యాలు, యువతకు ఉపాధి అవకాశాలు, స్వచ్ఛతకు పెద్దపీట వేస్తా అన్నారు. ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయనని, పారదర్శకంగా, నిజాయితీగా, పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా పనిచేస్తానని మాట ఇస్తున్నానని తెలిపారు. బాధ్యతలను స్వీకరించిన చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌ను తోటి కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్,సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక వేత్త దోమల మల్లేష్‌కు అశ్రునివాళి

- కుల నిర్మూలన, మాదిగ ఉద్యమాల్లో కుడిభుజం
- విద్యార్థులకు హాస్టల్‌లో ఆసరాగా నిలిచిన మానవతావాది
- గుండె సమస్యలున్న పట్టుదలతో పోరాడిన ధైర్యం
- మరణానంతరం నేత్రదానంతో ఇద్దరికి చూపు ప్రసాదం



**కాచిగూడ, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** నల్లగొండ జిల్లా పల్లెపాడు గ్రామంలో జన్మించిన దోమల మల్లేష్ మూడు దశాబ్దాలుగా సామాజిక అసమానతలపై పోరాడిన నిజమైన సామాజిక వేత్త. ఎంఆర్‌పీఎస్ ఉద్యమంలో మంద కృష్ణ మాదిగకు కుడిభుజంగా నిలిచి, ఎస్‌డబ్ల్యూఏఈఆర్వోలో సక్రియంగా పనిచేసిన ఆయన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్‌కు సన్నిహితుడిగా కూడా పేరు పొందారు. కులాంతర వివాహం చేసుకుని అలివేలు మంగను జీవిత భాగస్వామిని చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. కుమార్తె భాను ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతుండగా, కుమారుడు యశ్వంత్ బీటెక్ పూర్తి చేసి అమెరికాలో ఎంఎస్ చదువుతున్నాడు.

కాచిగూడ సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో చదువుకున్న మల్లేష్ గ్రామాల నుంచి హైదరాబాద్‌కు చదువుకు వచ్చే విద్యార్థుల కోసం దిల్సుఖ్‌నగర్‌లో భార్యాభర్తలు కలిసి హాస్టళ్లు ఏర్పాటు చేసి విజయవంతమైన వ్యాపారాన్ని నిర్మించారు. ఇరవై ఏళ్ల క్రితం మానవతా సొసైటీ, కుల నిర్మూలన సంఘంలో చురుకైన సభ్యుడిగా కొనసాగారు. రాజకీయాల్లో రాణించాలని ఆశించినా పరిస్థితులు అనుకూలించలేదు. చాలా కాలంగా గుండె సంబంధ సమస్యలతో బాధపడుతున్న మల్లేష్ అసాధారణ పట్టుదలతో పోరాడారు. వైద్యులు కూడా ఆయన ధైర్యానికి ఆశ్చర్యపోయేవారు. హాస్టల్ వ్యాపారమే ఆయన జీవితంలో ప్రాణం. 2013 నుంచి ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాల యజమానులు వైవీ గోపాలకృష్ణ మూర్తి గాడ్‌ఫాదర్‌లా నిలిచి 2018లో అపోలో హాస్పిటల్‌లో బైపాస్ సర్జరీ చేయించడంలో సహాయం అందించారు. కోవిడ్ సమయంలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులు, ఖాళీ భవనానికి నెలకు రూ.3.80 లక్షల అద్దె, రూ.1.50 లక్షల విద్యుత్ బిల్లులు, విద్యార్థులు రాకపోవడం వంటి సమస్యలు తీవ్ర వత్తిడికి కారణమయ్యాయి. 410 మంచాలు, వంటసామగ్రి, ర్యాక్స్, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లతో సహా రూ.20 లక్షల అడ్వాన్స్ వదిలి భవనం ఖాళీ చేయాల్సి వచ్చింది. మూడేళ్ల తర్వాత కూడా భవన యజమానులు అజయ్ కిషన్, సంజయ్ కిషన్, స్వరూప్‌రెడ్డి, జగన్‌రెడ్డి రూ.1.18 కోట్ల అద్దె చెల్లించాలని నోటీసులు పంపడం, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ బిల్లులు రాకపోవడం, భద్రాచలంలో శరత్ వద్ద ఐదేళ్లుగా రూ.14 లక్షలు రావాల్సి ఉండడం వంటివి ఆయనపై ఒత్తిడిని పెంచాయి.



ఇంట్లో ఆరోగ్యంగా టీ తాగి వెళ్లిన మల్లేష్ మృతదేహంగా తిరిగి రావడం జీర్ణించుకోలేని వాస్తవమని భార్య మంగ ఆవేదన వ్యక్తం చేశారు. "ఇంకా ఇరవై ఏళ్లు బతుకుతాను" అని ఆయన చెప్పేవారని గుర్తుచేసుకున్న మంగ, నేత్రదానం చేస్తే ఆ అవకాశం ఉంటుందని ప్రతిపాదించగా వెంటనే మంగ, భాను ఇద్దరూ అంగీకరించారు. రఫీ, బీవీకే కిషోర్ (అమ్మ ఐ, బాడీ డోనర్స్ సంస్థ) ద్వారా ఏర్పాట్లు చేసి, వాసన్ ఐకేర్ వారు వచ్చి కార్నియాలు సేకరించారు. మరణించినా మరో ఇద్దరికి చూపును ప్రసాదించిన దోమల మల్లేష్ నిజమైన ధన్యజీవి. నేత్రదానం గుర్తు చేసిన గుత్తా జ్యోత్స్న, ఏర్పాట్లు చేసిన రఫీ, కిషోర్, వాసన్ ఐకేర్ ప్రతినిధులకు కుటుంబం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆయన సామాజిక సేవా ఆత్మ శాశ్వతంగా స్ఫూర్తిగా నిలిచిపోతుంది.

## ప్రమాద ఘటనలో డ్రైవర్‌కు రెండేండ్ల జైలుశిక్ష

**రూ.10 వేల జరిమానా.. 5గురి మృతి కేసులో ఖని కోర్ట్ తీర్పు**



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నియోజకవర్గం లో 11 ఏండ్ల క్రితం జరిగిన రోడ్ ప్రమాదం లో 5 గురి మృతికి కారణమైన కార్ డ్రైవర్ బెల్లంపల్లికి చెందిన చిప్ప హరీష్ కు రెండేండ్ల సాధారణ జైలు శిక్ష ,రూ.10 వేల జరిమానా విధిస్తూ గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి బుధవారం తీర్పునిచ్చారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..డిసెంబర్ 13 ,2015 అప్పటి రామగుండం మండలం సోమనపల్లి శివారులో బెల్లంపల్లికి చెందిన ఇండికా కార్ డ్రైవర్ చిప్ప హరీష్.. అతివేగంగా ,అజాగ్రత్తగా తన కార్‌ను నడుపుతూ ..ఎదురుగా వస్తున్న.. ఆటోను ఢీకొట్టాడు.దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆటో నడుపుతున్న సోమనపల్లికి చెందిన ఆటో డ్రైవర్ ఉప్పులేట్ రాజేందర్‌తో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న పోట్యాలకు చెందిన సి .హెచ్ .మధునమ్మ,ఉప్పులేటి భూదమ్మ,కారులో ప్రయాణిస్తున్న ఎలిగేడు మండలం శివపల్లి కి చెందిన పీఎంపీ వైద్యులు ,బెల్లం పల్లి వ్యవ సాయ మార్కెట్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ అమ్జద్ పాషాలు అక్కడికక్కడే కాలిన గాయాలతో మంటలు చెలరేగి మృతి చెందారు. ఈ ఘటన ఇక్కడ గతంలో సంచలనం సృష్టించింది.కాగా ఆటో డ్రైవర్ భార్య సోమనపల్లికి చెందిన ఉప్పులేటి సుమలత పిర్యాదు మేరకు అప్పటి రామగుండం ఎస్ ఐ,సిహెచ్ విద్యాసాగర్ కేసు నమోదు చేయగా అప్పటి రామగుండం సీఐ,ప్రస్తుత భూపాలపల్లి వెర్టికల్ డీఎస్పీ నారాయణ నాయక్ ఈ కేసు విచారణ చేయగా ప్రస్తుత సిద్దిపేటలో సీఐ గా పనిచేస్తున్న అప్పటి సీఐ ఎస్.వాసుదేవరావు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి నేతృత్వంలో లో అంతర్గాం కోర్ట్ కానిస్టేబుల్ వి.నాగరాజు 15 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ఇంచార్జ్ ఏపీపీ.సిహెచ్ సందీప్ ప్రాసిక్యూషన్ తరుపున తన వాదాలను వినిపించగా నిందితుడైన చూపబడుతుంది పై నేరం రుజువు కావటంతో నిందితునికి న్యాయమూర్తి శిక్షా ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు.

# పారదర్శకంగా, పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తు న్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఆర్ట్స్ అండ్ కామర్స్), ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్‌కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. ఒకేషనల్ కోర్సులు కలుపుకొని జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15,389 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటిరోజు 400 మంది గైర్హాజరయ్యారు. 14,989 మంది పరీక్షలు రాశారు. మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు ఏమీ చోటు చేసుకోలేదు.

## అనారోగ్యాన్ని భరించలేక కెనాల్‌లో దూకి మహిళ ఆత్మహత్య



**చిగురుమామిడి ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న అనారోగ్యాన్ని భరించలేక ఓ మహిళ కెనాల్ లో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ పరిధిలోని బండారు పల్లిలో బుధవారం చోటు చేసు కుంది. బండారుపల్లికి చెందిన చెందిన బండారు కవిత(48) అనే మహిళ 24న రాత్రి తన కొడుకుతో కలిసి తిని పడుకుంది.ఉదయం అందాదా ఐదున్నర గంటలకు ఆమె కొడుకు ప్రవీణ్ లేచి చూడగా ఆమె ఇంట్లో కనిపించలేదని,చుట్టుపక్కల ఎంత వెతికిన ఆచూకీ తెలియలేదన్నారు. వారి ఇంటి దగ్గర్లో గల కెనాల్‌లో వెతకగా ఆమె మృతదేహం లభ్యమైనట్లు చెప్పారు.కవిత భర్త పదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారని,తాను కూడా గత కొద్ది రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతున్నదని, దీనివల్ల ఆమె తీవ్ర మనస్థాపానికి గురై ఎప్పుడు తనకు బతకాలని లేదని నేను చనిపోతానఅంటూ చెప్పేదని మృతురా లి కుమారుడు బండారి ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టంకై కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చిగురుమామిడి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ వివరించారు.

## ప్రజా ప్రభుత్వంలో నెరవేరిన పేదోడి సొంతింటి కల

**గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**



**షాబాద్, ఫిబ్రవరి 25(జనం సాక్షి) :** ప్రజా ప్రభుత్వంలో పేదింటి వారి చిరకాల ఇల్లు కలలు నెరవేరుతున్నాయని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ అచిని సత్తయ్య కు ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని, మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి ఇంటికి అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచ్ యాదయ్య, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,సూర్య ,సత్తయ్య, అంజయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.



## కేసును చేదించిన ఓయూ పోలీసులు

**95.4 గ్రాములు బంగారం స్వాధీనం**

**సికింద్రాబాద్(జనం సాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును ఓయూ పోలీసులు చేధించారు. ఈ మేరకు ఓయూ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓయూ ఏసీపీ జగన్ వివరాలు వెల్లడించారు. హబ్సిగూడ గ్రీన్ హిల్స్ కాలనీకి చెందిన రిటైర్డ్ శాస్త్రవేత్త డాక్టర్ పి.ఎల్.కె.ఎం. రావు ఇంట్లో గత ఏడాది జూన్ నెల నుంచి బడంగ్‌పేటలోని ఆల్మాస్‌గూడకు చెందిన అల్లం తేజస్వి పని మనిషిగా చేరింది. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల కారణంగా అక్టోబర్ 2025 నుంచి 2026 ఫిబ్రవరి 23 వరకు ఇంటిని శుభ్రం చేసే సమయంలో అల్మారాలో ఉన్న బంగారు గొలుసులు, గాజులు, ఉంగరాలు, రెండు వరుసల చంద్రహారం వంటి ఆభరణాలను దశలవారీగా అపహరించింది. ఇంట్లో బంగారం కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన యజమాని సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై పి. కరుణాకర్ తన బృందంతో కలిసి బుధవారం ఉదయం హబ్సిగూడ బస్ స్టాప్ వద్ద నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. ఆమె నుంచి 95.4 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసును చాకచక్యంగా, త్వరితగతిన ఛేదించిన ముగ్గురు కానిస్టేబుళ్లను ఏసీపీ ప్రశంసించి రివార్డులు అందించారు.

## చేవెళ్ల మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించాలి

**భాజపా మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్వెల్లి అనంత్ రెడ్డి**



**చేవెళ్ల, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలని భాజపా మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్వెల్లి అనంత్ రెడ్డి తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని భాజపా కౌన్సిలర్లు దేవర మనీషా, కరికె మీనాక్షి, పెద్దోళ్ల దయాకర్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అత్వెల్లి అనంతరెడ్డితో కలిసి బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, మున్సిపల్ ఛైర్పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని వార్డుల్లో మంచి నీటి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అధికారులతో పాటు మున్సిపల్ చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి, 15 వార్డు కౌన్సిలర్ బండారి శైలజాఆగి రెడ్డి, భాజాపా కౌన్సిలర్లను రత్నం సన్మానించారు. ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా అందరూ కలసికట్టుగా చేవెళ్ల పురపాలిక అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ నాయకులు మాణిక్యరెడ్డి, వైభవ్ రెడ్డి, సత్యనారాయణ, ఇంద్రసేనా రెడ్డి, మధుసూధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్, చందు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల అంతం అసాధ్యం

- కేంద్రం పగటి కలలు కాంటున్నది
- మోడీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో పరిపాలన
- కొమ్మెర ఘటనకు అహంకారమే కారణం
- రైతులకు భరోసా, సంక్షేమ పథకాల అమలు చేయాలి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు తక్షణ మరమ్మతులు అవసరం



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** దేశంలో మావోయిస్టులను పూర్తిగా అంతం చేయడం అసాధ్యమని, అసమానతలు, ఆకలి కేకలు ఉన్నంత కాలం ఉద్యమాలు కొనసాగుతూనే ఉంటాయని సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో పరిపాలన కొనసాగిస్తోందని, మావోయిస్టుల ఏరివేతపై డెడ్‌లైన్ పెట్టి పోలీసులను ఉసిగొల్పడం అప్రజాస్వామికమని ఆయన విమర్శించారు.

బుధవారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధ పాలన వదిలి నియంతృత్వ పాలనతో అలజడి రేపాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. వేలాది మంది పోలీసుల బూట్ల చప్పుళ్లు, తుపాకీ తూటాలతో సామాన్య అమాయకులు సమిదలవుతున్న నేపథ్యంలో మావోయిస్టులు తీసుకున్న నిర్ణయం తాత్కాలిక విరామమే కానీ ఉద్యమం అంతం కాదని తేల్చి చెప్పారు. కరీంనగర్ పార్లమెంటు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మావోయిస్టులపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు అవివేకానికి నిదర్శనమని, అవి సమర్థనీయం కావని అన్నారు. మావోయిస్టుల ఏరివేత బీజేపీకి గగనకుసుమంగా మారుతుందని స్పష్టం చేశారు. రజాకార్లతో పోరాడి కమ్యూనిస్టులు చేసిన రక్త తర్పణం, సాయుధ పోరాటం, త్యాగాల చరిత్ర ఉన్న తెలంగాణలో రాజకీయ పట్టు సాధిస్తామని అనుకోవడం కలగా మారుతుందన్నారు. ఉచితాలపై సుప్రీం కోర్టు చివాట్లు పెడుతున్నా, పశ్చిమ బెంగాల్‌లో పాగా వేసేందుకు బీజేపీ ఇప్పటినుంచే కుట్రలు కుతంత్రాలకు తెరలేపుతోందని, ఉచిత పథకాల పేరుతో అక్కడి ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తోందని ధ్వజమెత్తారు. పోటీ యుగంలో మానవ రహితంగా రాకెట్లు అంతరిక్షంలోకి దూసుకుపోతుంటే, తెలంగాణలో ఇంకా కుల రక్కసి రాజ్యమేలుతున్నది శోచనీయమని అన్నారు. సామాజిక అసమానతలు సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కొన్ని వర్గాలు పావులు కదుపుతున్నాయని, దానికి నిదర్శనమే నాగర్‌కర్నూలు జిల్లాలోని కుమ్మెర గ్రామంలో జరిగిన ఘటన అన్నారు. అగ్రవర్ణ అహంభావానికి రెండు నెలల చిన్నారి బలి కావడం దురదృష్టకరమని, ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎఫ్ఐఆర్ కాపీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని, రైతులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన రైతు బంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చి సాయం పెంచినా విడుదల చేయకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, యాసంగి పంట కోతకు వచ్చినా రైతు భరోసా మొత్తం ఖాతాల్లో జమ కాకపోవడం దారుణమని విమర్శించారు. రైతు బిడ్డని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కాకపోవడం సముచితం కాదని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ యంత్రాంగాన్ని పటిష్టం చేసి భూభారతి పథకాన్ని వెంటనే అమలు చేయాలని, సాదా బైనమాలతో కబ్జాలో ఉన్నవారికి పట్టాలు అందించాలని కోరారు.

తెలంగాణ వరప్రదాయిని అంటూ చెప్పుకునే కాళేశ్వరం ప్రాజెక్టు కూలేశ్వరంగా మారడంతో ఉత్తర తెలంగాణ నుంచి దక్షిణ తెలంగాణ వరకు పూర్వస్థితికి చేరే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరంతో పాటు దేవాదుల, మల్లన్న సాగర్ ప్రాజెక్టులకు మరమ్మతులు చేసి నీటిని పంపింగ్ చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, టేకుమల్ల సమ్మయ్య, నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని తిరుపతి, న్యాలపట్ల రాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, నాయకులు గామినేని సత్యం, కూన రవి, శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కానిస్టేబుల్‌పై దాడి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** మద్యం మత్తులో పోలీస్ కానిస్టేబుల్ పై దాడి చేసిన ఘటన మంగళవారం అర్ధరాత్రి వేములవాడలో చోటు చేసుకుంది. సీఐ వీర ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం రాత్రి 11:30 సమయంలో పట్టణ పోలీస్ స్టేషన్ కు చెందిన బ్లూ కోట్ కానిస్టేబుల్ మహేందర్ విధి నిర్వహణలో భాగంగా జాతర గ్రౌండ్ లోని నందిశ్వర వసతి గదుల ప్రాంతంలో ఉండగా వరంగల్ జిల్లాకు చెందిన బానోత్ పవన్,గూగునోత్ రాహుల్, వాలోత్ సుమన్ లు మద్యం మత్తులో కానిస్టేబుల్ ను బూతులు తిడుతూ దాడి చేశారన్నారు.కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో చిన్నారి మృతి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25(జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్ నిర్లక్ష్యం వల్ల 8 నెలల పసికందు మృతి చెందింది. కడుపులోనే బేబీ మృతి చెందిందని.. డాక్టర్కు తెలిసిన హైదరాబాద్లోని ఆసుపత్రికి వెళ్లాలంటూ.. రిఫర్ చేశారని బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే.. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని సాయి హర్ష ఆసుపత్రిలో బాలాపూర్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కడారి శ్రీహరి తన భార్య మహేశ్వరి గర్భం దాల్చిన నుంచి గత ఎనిమిది నెలలుగా (సాయి హర్ష) ఆసుపత్రిలో డాక్టర్ మంజుల వద్ద వైద్యం తీసుకుంటుంది. ఆమె నిండు గర్భిణీ కాబట్టి వైద్యం కోసం ఆసుపత్రికి రాగా డాక్టర్ నిర్లక్ష్యం వల్ల గర్భంలోని శిశువు మరణించిన విషయం డాక్టర్ మంజులకు తెలిసిన హైదరాబాద్ లోని ఆసుపత్రికి తీసుకెళ్లాలని ఆమె సూచించారని బంధువులు ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలోని మరో ప్రైవేట్ విజయలక్ష్మి హాస్పిటల్ కు తీసుకెళ్లగా.. అప్పటికే శిశువు మరణించిందని ఆసుపత్రిలో చెప్పారని తెలిపారు. దీంతో శిశువు తల్లిదండ్రులు, వారి బంధువులు ఆసుపత్రి ముందు ఆందోళనకు వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా.. సాయి హర్ష ఆసుపత్రిలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని వెంటనే ఆసుపత్రిని సీజ్ చేసి తమకు న్యాయం చేయాలని బంధువులు డిమాండ్ చేశారు.

## నిత్యం పేద ప్రజల, కార్మికుల సమస్యపై పోరాడేది కమ్యూనిస్టు మాత్రమే

**సిపిఐ మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఇ. ఉమా మహేష్.**



**నిజాంపేట్ ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రజల సమస్యల పై ప్రగతి నగర్ పంచవటి అపార్ట్మెంట్స్లో సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల సమితి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా సిపిఐ మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఇ. ఉమా మహేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో అనేక ప్రజా సమస్యలు వున్నాయని అన్నారు. ముఖ్యంగా చెత్త పెరుకపోవడం, గుర్రపు డెక్కలు పెరగడంతో దోమలు బెడద పెరుగుతుంది అని గుర్తు చేశారు. వెంటనే దోమల నివారించే విదంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో అనేక చోట్ల రోడ్డు , డ్రైనేజ్, వీధి దీపాల పనులు పెండింగ్లో వున్నాయ న్నారు. పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, రెవిన్యూ కార్యాలయానికి స్థలం కేటాయించారు, కానీ కార్యాలయం నిర్మాణం పెండింగ్లో ఉందిని తెలిపారు.నిజాంపేట్ సర్కిల్ కార్యాలయానికి స్థలం కేటాయించి నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. పై సమస్యలు వెంటనే పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పోరాటం నిర్వహిస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి యాదయ్య, కె. వాసు, పొన్నకంటి దస్తగిరి, శివారెడ్డి, కె. మల్లేష్, పి. సింధూరీ, పి. కవిత, నర్సమ్మ, కుమార్, చంద్రయ్య, నందు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో కుల సంఘం హక్కుల కోసం కృషి చేయాలి

**దర్శనం శంకర్ లాంటి వ్యక్తులు సంఘానికి ఎంతో అవసరం**

**తెలంగాణ రాష్ట్ర మాస్టీ,మాస్టిన్ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు నాగిళ్ల నరసయ్య**



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన ఉద్యమ స్ఫూర్తితో మాస్టి,మాస్టిన్ హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని,ఎలాంటి ఇబ్బందులు ఉన్న సంఘం అండగా ఉంటుందని అధైర్యపడవద్దని తెలంగాణ రాష్ట్ర మాష్టి,మాస్టిన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగిళ్ల నరసయ్య తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శనం శంకర్ రెండు రోజుల క్రితం ఆ సంఘానికి రాజీనామా చేసినట్లు ప్రకటించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యక్షుడు నాగిళ్ల నరసయ్యతోపాటు రాష్ట్ర కమిటీ దర్శనం శంకర్ ఇంటి వద్దకు వెళ్లి రాజీనామాకు గల కారణాలను అడిగి తెలుసుకుని, రాజీనామా చేయడం సరైనది కాదని దర్శనం శంకర్ లాంటి వ్యక్తులు సంఘానికి ఎంతో అవసరమని శంకర్ అలాగే కొనసాగాలని వారికి నచ్చ చెప్పారు.దర్శనం శంకర్ కడు పేదరికంలో ఉన్నప్పటికీ కుల సంఘం కోసం ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు.కుల సంఘంలో సమాఖ్య రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ కోసం శంకర్ అనేక పోరాటాలు చేశరాని వారు గుర్తు చేశారు.మాష్టి,మస్టిన్ జాతి కోసం చేసిన ఉద్యమాలు మరిచిపోలేనివి అని,ఎన్ని ఇబ్బందులు ఉన్నా మేము అండగా ఉంటాం వారు శంకర్ కు అభయం ఇచ్చారు.శంకర్ తాను ఇచ్చిన రాజీనామాను తిరస్కరిస్తున్నామని,అన్ని రంగాల్లో వెనుకబడ్డ జాతికి శంకర్ లాంటి వాళ్లు ఎంతో ముఖ్యమని,మాష్టి,మాస్టిన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దర్శనం శంకర్ కొనసాగాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల నరసయ్య, రాష్ట్ర కన్వీనర్ బుద్ధుల రమేష్,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ దర్శనం రాములు, తదితరులు ఉన్నారు.



## ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ వేదికగా గ్రీవెన్స్ సెల్

- కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నూతన రిసెప్షన్, గ్రీవెన్స్ సెల్‌ను ప్రారంభించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం
- ట్రాఫిక్ సేవలన్నీ ఒకే చోట పొందేలా ఏర్పాటు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్, గ్రీవెన్స్ సెల్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సామాన్య ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా అధికారులకు విన్నవించుకునేందుకు ఈ గ్రీవెన్స్ సెల్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులపై ప్రజలు ఇక్కడ నేరుగా ఫిర్యాదు చేయవచ్చు అని, నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రజలు తమ విలువైన సలహాలను, సూచనలను అందించవచ్చు అన్నారు. బాధితుల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును రికార్డ్ చేసి, నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. చలాన్ల వివరాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన వంటి అన్ని రకాల ట్రాఫిక్ సంబంధిత సేవలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని, పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రజలు ఈ గ్రీవెన్స్ సెల్ సేవలను వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, భీంరావు, ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్ ఇతర పోలీసు అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్‌పై డయాబెటిస్ బాధితులకు అవగాహన అవసరం

- అవగాహన చికిత్స లేకుంటే కాలు పోయే ప్రమాదం ఉందని యశోద హాస్పిటల్స్
- ఏండోవాస్కులర్ సర్జన్ డా.ఎస్. శ్రీకాంత్ రాజు వెల్లడి



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పిఏడి) పై అవగాహన అత్యవసరమని సీనియర్ కన్సల్టెంట్ వాస్క్యులర్ సర్జన్, ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) డా.ఎస్ శ్రీకాంత్ రాజు తెలిపారు. మంగళవారం రోజు కరీంనగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎండోవాస్కులర్ సర్జన్, క్లీనికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్స్ డా. ఎస్. శ్రీకాంత్ రాజు మాట్లాడుతూ... డయాబెటిస్ ఉన్న వారిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పిఏడి) సమస్య వేగంగా పెరుగుతోందని, డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని హెచ్చరించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండటం, మానని గాయాలు, వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ల రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయవచ్చని, డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టుదిట్టంగా నియంత్రించుకోవాలని, పొగతాగడం పూర్తిగా మానాలని, అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని వారు తెలిపారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో యశోద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌వి సన్‌ఫ్లవర్ రాజకీయాలు మానుకోవాలి

- కాంగ్రెస్ నాయకులు పొద్దుతీరుగు పువ్వులా మారారు
- ముందుది ముసళ్ల పండుగే.. బిఆర్ఎస్ తడాఖా చూపిస్తాం
- హామీలు నెరవేర్చకపోతే నిద్రలేవు రోజులే
- మనోహర్ రెడ్డిని 2028లో తిరుమలపూర్ పంపేస్తాం



**తాండూరు, ఫిబ్రవరి 25 (జనం సాక్షి) :** కాంగ్రెస్ నాయకులు సన్‌ఫ్లవర్ (పొద్దుతీరుగు పువ్వు) రాజకీయాలు మానుకోవాలని జిల్లా మాజీ గ్రంథాల చైర్మన్ రాజుగౌడ్ స్పష్టంగా హెచ్చరించారు. బుధవారం తాండూరు పట్టణం మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతలు మిడిమిడి జ్ఞానంతో కొట్టుమిట్టాడుతున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు.

సీనియర్ నాయకుడు పట్లోళ్ల నర్సింలు, ఇతర బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడిన రాజుగౌడ్, మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చిందని, అయినా కాంగ్రెస్ నాయకులు గతాన్ని మరచి మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. రెండేళ్ల క్రితం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. రోహిత్ రెడ్డి పక్కా లోకల్ అయితే మనోహర్ రెడ్డి నాన్ లోకల్ అని, రోహిత్ రెడ్డి అడ్డా తాండూరు అడ్డ అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పట్టణ అభివృద్ధిపై ధ్యాస పెట్టాలని, లేకపోతే అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల్లో వార్డు ప్రజలకు 200 ఇళ్లు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులకు నిద్రలేని రోజులు వస్తాయని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలోకి 25 మందితో వెళ్లడం, పోలింగ్ కేంద్రాల్లోకి వేలాది మందిని అనుమతించడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీకి 41 శాతం ఓట్లతో మిడిమిడి ఫలితాలు వచ్చాయని, అయినా విర్రవిగుతున్నారని, బిఆర్ఎస్ పార్టీ బలంగానే ఉందని విశ్లేషించారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. పైలట్ రోహిత్ రెడ్డి హయాంలోనే అభివృద్ధి జరిగిందని, 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఏమీ జరగలేదని, మైనారిటీలకు ఎలా న్యాయం చేశారో చూపాలని డిమాండ్ చేశారు. నిన్నటి దాకా బిఆర్ఎస్ మోకాలిచేతినీళ్లు తాగి ఇప్పుడు విమర్శలు చేస్తున్నారని వ్యంగ్యం విసిరారు. బయటోడు బయటోడే.. ఇంటోడు ఇంటోడే అని, పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలకడం మానుకోవాలని సూచించారు. పోలీసులకు చిత్తశుద్ధి ఉంటే అందరికీ న్యాయం చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, 2028లో మనోహర్ రెడ్డిని తిరుమలపూర్‌కు పంపేస్తామని రాజుగౌడ్ ధీమాగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రస్తుత కౌన్సిలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడలో 'స్వీపింగ్' యంత్రం స్లీపింగ్

- రహదారులపై దుమ్ము దూళి...
- ప్రజలకు కంటి,శ్వాస సమస్యలు..
- మూలకు పడిన యంత్రం
- కొత్త పాలకవర్గం స్పందిస్తుందా...?




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** వేములవాడ మున్సిపల్ పరిధిలో రహదారులపై దుమ్ము, దూళితో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది.రోడ్లపై పేరుకుపోతున్న ధూళిని తొలగించేందుకు మున్సిపాలిటీ వద్ద స్వీపింగ్ (రోడ్ స్వీపింగ్) యంత్రం ఉన్నప్పటికీ అది వినియోగించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక యంత్రం దాదాపు ఏడాది కాలంగా మున్సిపల్ కార్యాలయ స్లాబ్ కింద తుప్పు పట్టి ఉండటం గమనార్హం.ప్రతిరోజూ మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత శాఖ సిబ్బంది పార్కింగ్ ప్రదేశంలో ఈ నిరుపయోగ యంత్రని చూస్తున్నప్పటికీ,అది మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావడంలో చురుకుదనం కనిపించడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.సుమారు 40 లక్షల విలువ చేస్తున్న నిరుపాయోగంగా ఉండడంతో ప్రభుత్వ నిధులు వృథా కావడంతో పాటు,రహదారులపై దుమ్ము సమస్య మరింత తీవ్రరూపం దాల్చుతోంది. చెక్కపల్లి బస్టాండ్ నుంచి కోరుట్ల బస్టాండ్ వరకు గతంలో నిత్యం దుమ్ములోనే ప్రయాణించాల్సి వచ్చేదని, మున్సిపల్ ఎన్నికల ముందు తారు రోడ్డు వేయడంతో కొంత ఉపశమనం లభించిందని దుకాణదారులు చెబుతున్నారు. అయితే రెండో బైపాస్‌లో మార్కెట్ నుంచి బ్రిడ్జి వరకు పరిస్థితి మరింత దారుణంగా ఉందని, కంటి అద్దాలు లేకుండా వాహనాలు నడపడం కష్టమైందని వాహనదారులు వాపోతున్నారు. మాస్కులు లేకుండా నడవలేని స్థితి నెలకొంది. మొదటి బైపాస్‌లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోందని ప్రజలు అంటున్నారు.పారిశుధ్య కార్మికులు ప్రతి రోజు చేతితో ఊడ్చినప్పటికీ దుమ్ము పూర్తిగా తొలగడం లేదని, వాహనాల రాకపోకలతో మళ్లీ గాల్లోకి ఎగసిపడుతోందని ప్రజలు అంటున్నారు. దీంతో కంటి ఇన్‌ఫెక్షన్లు,దగ్గు,దుమ్ము వంటి శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు సూచిస్తున్నారు.మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారులతో పాటు కాలనీ రోడ్లను కూడా స్వీపింగ్ యంత్రాలతో శుభ్రం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన ఈ సమయంలోనైనా మూలకు పడిన యంత్రాలను మరమ్మతు చేసి వినియోగంలోకి తెచ్చి, దుమ్ము సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## కందకుర్తి పుష్కర ఘాట్‌ను సందర్శించిన కలెక్టర్



**బోధన్, ఫిబ్రవరి 25 ( జనంసాక్షి ) :** బోధన్ నియోజకవర్గం రెంజల్ మండలంలోని కందకుర్తి పుష్కర ఘాట్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వచ్చే ఏడాది 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ను క్షేత్రస్థాయిలో సందర్శించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. పుష్కర ఘాట్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కరాల సమయంలోనే కాకుండా ఈ ప్రదేశానికి సాధారణ సమయాలలోనూ భక్తులు తరలివస్తారని, వారి సౌకర్యార్థం పరిసరాల పరిశుభ్రతతో పాటు కనీస సదుపాయాలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గోదావరి పుష్కరాలకు ఈ ఘాట్ వద్ద వీ.వీ.ఐ.పీలు, లక్షలాదిగా భక్తులు పుణ్య స్నానాలకు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, భక్తులు బస చేసేందుకు వీలుగా తగిన వసతి, షామియానాలు వంటివి పక్కాగా అందుబాటులో ఉండాలన్నారు. భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు వంటలు చేసుకునేందుకు వీలుగా కిచెన్ షెడ్ నిర్మించాలని సూచించారు. పుష్కర ఘాట్ వద్ద మెట్లు, ఘాట్ వంటి వాటికి అవసరమైన మేర మరమ్మతులు చేయించాలని అన్నారు. ఘాట్ వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రహదారికి మరమ్మతులు జరిపించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు, బోధన్ ఏసిపి శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
26 ఫిబ్రవరి 2026

# బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్ కక్కుర్తి

- ప్రయాగ్ రాజ్ పర్యటనలో వ్యక్తిగత పనులకు సిబ్బంది
- ఏర్పాట్లకు పురమాయించడంతో వైరల్
- షోకాజ్ నోటీస్ జారీచేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ వివేక్ బంజల్ వివాదంలో చిక్కుకున్నారు. యూపీలోని ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లేందుకు ఆయన విస్తృత ఏర్పాట్లు చేసుకోవడం, ఇందుకు సంబంధించిన ఆయన చేసిన డిమాండ్లు వైరల్ కావడంతో కేంద్రం సీరియస్ అయింది. ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ వ్యవహారం తమకు దిగ్భ్రాంతి కలిగించిందని, ఇదెంతమాత్రం ఆమోదయోగ్యం కాదని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. అధికారి వివరణ తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం వివేక్ బంజాల్ ఈనెల 25-26 తేదీల్లో ప్రయాగ్‌రాజ్ పర్యటనకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆయన పర్యటనకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ మేనేజర్ స్థాయి కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లాయి. సుమారు 50 మంది బీఎస్ఎన్ఎల్ సిబ్బందిని కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. సిబ్బందికి 20 పనులు కూడా కేటాయించారు. ప్రయాగ్‌రాజ్‌లో అడుగుపెట్టగానే సంగమంలో స్నానం, పడవపై విహారం, హనుమాన్ మందిరం, అక్షయ్ వాత్, పాటల్పురి ఆలయాల దర్శనం చేయించడం వంటి పనులు సిబ్బంది చూసుకోవాల్సి ఉంటుంది. తువాలు, అండర్ గార్మెంట్స్, చెప్పులు, దువ్వెన, అద్దం, షాంపూ, ఆయిల్ బాటిల్, ఘాట్ వద్ద వినియోగానికి ఒక బెడ్‌షీటు వంటివి అందుబాటులో ఉంచాలి. హోటల్, సర్క్యూట్ హౌస్ వంటి సదుపాయాలు కల్పించాలి. బంజల్ పర్యటనకు సంబంధించిన ఆదేశాలు ఆన్‌లైన్‌లో వెలుగుచూడటంతో ఈ వ్యవహారం సంచలనమైంది. కేంద్ర వెంటనే చర్యలకు దిగడం, షోకాజ్ నోటీస్ జారీచేయడంలో బంజల్ పర్యటన రద్దయింది. అయితే, అధికారిక పర్యటనలో ఇచ్చే స్థాయి ఉత్తర్వులనే తాము ఇచ్చినట్టు బీఎస్ఎన్ఎల్ ఇండియా వర్గాలు చెబుతున్నాయి. బంజల్ 1987 బ్యాచ్ ఇండియన్ టెలికమ్యూనికేషన్ సర్వీస్ అధికారి. ఎలక్ట్రానిక్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ, కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ డిగ్రీ చేసారు. ఎంబీఏ కూడా చదివారు. ఇండియాలో టెలికామ్ నెట్‌వర్క్ నిర్వహణలో 34 ఏళ్ల అనుభవం ఉంది.

# ఉదయ్‌పూర్‌లో విరోష్ పెళ్లిసందడి

- హాజరవుతున్న అంబానీ కుటుంబం



**ఉదయ్‌పూర్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ,రష్మిక మందన్న వివాహ వేడుకలు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఘనంగా కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 26న జరగనున్న ఈ ప్రైవేట్ వెడ్డింగ్‌కు సంబంధించిన ప్రీవెడ్డింగ్ వేడుకలు ఇప్పటికే పీక్స్‌కు చేరుకున్నాయి. కేవలం 100 మంది అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరగనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ కుటుంబం ఉదయ్‌పూర్‌కు చేరుకోవడంతో జోరుగా చర్చ మొదలైంది. ఆయనతో పాటు నీతా అంబానీ, కోకిలాబెన్ అంబానీ, ఆకాశ్ అంబానీ, శ్లోకా అంబానీ కూడా వచ్చినట్లు ప్రచారం సాగింది. దీంతో అంబానీ కుటుంబం విరోష్ వెడ్డింగ్‌కు హాజరవుతున్నారన్న వార్తలు వైరల్ అయ్యాయి. అయితే తాజా సమాచారం ప్రకారం అంబానీ కుటుంబం ఉదయ్‌పూర్ సందర్శనకు ఈ వివాహంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైంది. ఉదయ్‌పూర్ సమీపంలోని నాథ్‌ద్వారాలో ఉన్న శ్రీనాథ్ జీ ఆలయంలో దర్శనం కోసం అంబానీ కుటుంబ సభ్యులు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆలయం వద్ద తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు వాటిని విరోష్ వెడ్డింగ్‌కి అటాచ్ చేశారు. అయితే ఇది కేవలం యాదృచ్ఛికమేనని, పెళ్లికి సంబంధం లేదని సమాచారం. ఈ సెలబ్రిటీ వివాహం పూర్తిగా ప్రైవేట్ వేడుకగా జరుగుతోంది. ఇప్పటికే ఉదయ్‌పూర్ విమానాశ్రయంలో కనిపించిన వారిలో దర్శకుడు తరుణ్ భాస్కర్, నటి ఈషా రెబ్బా, నటి ఆషికా రంగనాథ్, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తదితరులు ఉన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా హాజరయ్యే అవకాశమున్నట్లు టాక్ వినిపిస్తోంది.వివాహ విందు పూర్తిగా దక్షిణాది శైలిలో ఉండబోతోందని సమాచారం. అతిథులకు అరిటాకుల్లో భోజనం వడ్డించనున్నారు. ప్రత్యేకంగా కొబ్బరి నీళ్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి సరదా క్రీడలతో సందడి చేశారు. ఫిబ్రవరి 26, 2026న ప్రధాన వివాహం జరగనుండగా, సినీ పరిశ్రమ స్నేహితుల కోసం మార్చి 4న ప్రత్యేక విందు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. మొత్తానికి, అంబానీలు ఉదయ్‌పూర్‌లో ఉన్నారన్న విషయం నిజమే అయినప్పటికీ, అది విజయ్ దేవరకొండ,రష్మిక మందన్న పెళ్లితో సంబంధం లేదని సమాచారం.

## విరోష్ జంటకు ప్రధాని శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరికొన్ని గంటల్లో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. వీరి వివాహం ఉదయ్ పూర్ లో జరగనుంది. రష్మిక, విజయ్ వివాహం రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్ లో ఉన్న ఐటీసీ హోటల్లో గ్రాండ్ గా జరగనుంది. వారి వివాహ వేదిక వద్ద మూడు అంచెల భద్రతను మోహరించినట్లు తెలుస్తోంది. స్థానిక పోలీసులు, హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం, అంతర్జాతీయ భద్రతా మధ్య ఈ వేడుక జరగనుంది. వీరి వివాహానికి కొద్దిమంది అతిథులు మాత్రమే హాజరుకా నున్నారు. అంబానీకి కుటుంబం విజయ్ దేవరకొండ వివాహానికి హాజరు కానున్నారు. ఇప్పటికే అంబానీ ఫ్యామిలీ ఉదయ్ పూర్ కు చేరుకుంది. అదేవిధంగా విజయ్ దేవరకొండ , రష్మిక వివాహానికి శుభాకాంక్షలు తెలుపుతూ.. ప్రధాని మోడీ లేఖ రాశారు. ఫిబ్రవరి 26 న విజయ్ , రష్మిక వివాహం జరగనుంది. కాబోయే వధూవ రులకు మోడి శుభాకాంక్షలు తెలిపారు. సప్తపదితో జీవితాంతం స్నేహంతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందజేశారు. అలాగే విజయ్ రష్మిక జీవితం అద్భుతంగా ఉండాలని కోరుకుంటూ.. పరస్పరం గౌరవం, ప్రేమ, బాధ్యతలను పంచుకోవాలని మోడి సూచిం చారు. కాగా విజయ్, రష్మిక వివాహానికి కేవలం 100 మంది అతిథులను మాత్రమే ఆహ్వానించారు. అతిథులు, సన్నిహితుల కోసం మార్చి 4న హైదరాబాద్ లో రిసెప్షన్ నిర్వహించనున్నారు. అభిమానుల కోరిక మేరకు తమ పెళ్లి వేడుకకు 'విరోష్' అని పేరు పెట్టినట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

# యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

- ప్రేమికుడి తిరస్కరణతోనే అఘాయిత్యం



**హైదరాబాద్, ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** రాయదుర్గం పరిధిలో ప్రముఖ యూట్యూబర్ కోమలి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మణికొండ చిత్రపురి కాలనీలో తన మామ ఇంట్లో ఉంటోంది. మల్లారెడ్డి యూనివర్సిటీలో డిగ్రీ చదువుతు.. పార్ట్ టైమ్‌లో యూట్యూబ్ వీడియోలు చేస్తుంది. అయితే.. కోమలి అఖిల్ రెడ్డి అనే యువకుడిని ప్రేమించింది. పలు కారణాల వల్ల వీరిద్దరూ విడిపోయారు. ప్రస్తుతం అఖిల్ అండ్ ఫ్యామిలీ పరారీలో ఉంది. కోమలి ఆత్మహత్యకి ఒకరోజు ముందు కోమలి ఫ్లాట్‌కు అఖిల్ వెళ్లి ఆ యువతితో మాట్లాడాడు. తనను ప్రేమించి.. మరో అమ్మాయితో ప్రేమలో ఉండటాన్ని కోమలి జీర్ణించుకోలేక పోయింది.. ఇద్దరు అమ్మాయిలతో ప్రేమాయణం నడిపించాడు అఖిల్.. ఆత్మహత్యకి ముందు అఖిల్‌కి కోమలి మెసేజ్ చేసింది. ఈ విషయాన్ని తన అక్కకు చెప్పాడు అఖిల్.. అఖిల్ అక్క కోమలి ఫ్లాట్‌కి వెళ్ళి డోర్ కొట్టింది. ఎంతసేపటికీ తీయకపోవడంతో తిరిగి వెళ్లిపోయింది కానీ.. పోలీసులకు సమాచారం ఇవ్వలేదు. కోమలికి ఫ్లాట్‌లో సూసైడ్ లెటర్ లభ్యమైంది. దీన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 'నేను ముందుకు సాగడానికి భయపడుతున్నాను.. ఎందుకంటే అతను తిరిగి వస్తే? వదిలేయాలి అని నాకు తెలుసు. అతను నా వాడు కాదు అని తెలుసు.. అతను నాతో ఉండడానికి కూడా ప్రయత్నించడం లేదు అని తెలుసు.. కానీ నా లోపల చిన్న భాగం ఇంకా ఎదురు చూస్తోంది.. ఇంకా ఆశిస్తోంది.. ఒక రోజు అతను నన్నే ఎంచుకుంటాడని నా మనసు ఊహిస్తోంది. అందుకే ముందుకు సాగడం అసాధ్యంగా అనిపిస్తోంది.. ఎందుకంటే నేను చివరికి వెనక్కి తిరిగి నడిచి వెళ్లిన క్షణంలో.. అతను తిరిగి వచ్చి నన్ను వెతికితే..' అని సూసైడ్ లెటర్‌లో రాసుకొచ్చింది.

# చెవినొప్పితో ఆస్పత్రికి వెళితే ప్రాణంపోయింది!

- డాక్టర్ల నిర్లక్ష్యంతో యువకుడు మృతి





**నిజామాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** జిల్లాలో ఘోరం జరిగిపోయింది. చెవి నొప్పితో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేరిన యువకుడు మృతి చెందటం తీవ్ర విషాదాన్ని నింపింది. చేతికొచ్చిన కొడుకు అర్ధాంతరంగా చనిపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. దీంతో హాస్పిటల్ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. వివరాల్లోకి వెళ్తే.. భీంగల్ మండలం పల్లికొండ గ్రామానికి చెందిన గంగం అజయ్ మంగళవారం చెవి నొప్పితో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరాడు. అజయ్ కండిషన్ చూసిన వైద్యులు ఆపరేషన్ చేయాలని చెప్పారు. ఆపరేషన్ కోసం మత్తు మందు ఇచ్చిన తర్వాత అజయ్ చనిపోయాడు. దీంతో ఆస్పత్రి వైద్యులు, మత్తు వైద్యుల నిర్లక్ష్యం మూలంగా అజయ్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రిలో వెంటిలేటర్, ఎలాంటి సౌకర్యాలు లేవు అంటూ కుటుంబ సభ్యులు ఆరోపించారు. చేతికొచ్చిన కొడుకు చనిపోయాడని.. న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు హాస్పిటల్ ముందు ఆందోళనకు దిగారు. హాస్పిటల్ ఎదుటనే అజయ్ మృతదేహాన్ని దహనం చేస్తామని డీజిల్ డబ్బాతో ఆందోళనకు దిగారు కుటుంబ సభ్యులు. దీంతో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. వైద్యుల నిర్లక్ష్యంతో అజయ్ మృతి చెందారని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆపరేషన్ సమయంలో ఎక్కువ మోతాదులో మత్తు మందు ఇవ్వటం వల్లనే అజయ్ మృతి చెందారని ఆందోళనకు దిగారు. ఆ క్రమంలో పోలీసులకు, కుటుంబ సభ్యులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది.

# యూట్యూబర్ అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు

- విదేశాల్లో ఉండడంతో పంజాగుట్ట పోలీసుల వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** యూట్యూబర్ అన్వేష్ పై పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఆయన విడుదల చేసిన ఒక వీడియోలో అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన ఆ వ్యాఖ్యలు సమాజంలో వివాదాస్పదంగా మారడంతో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పంజాగుట్ట పోలీస్ అధికారులు, అన్వేష్ చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆయన విదేశాల్లో ఉండడంతో దేశంలోకి ప్రవేశించిన వెంటనే అదుపులోకి తీసుకునేలా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల అన్వేష్ తన సోషల్ మీడియా ద్వారా వీడియో విడుదల చేసి.. తనకు రెండు ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు, రెండు యూట్యూబ్ ఛానల్స్ ఉన్నాయని వెల్లడించారు. ఇందులో ఆయన ప్రధాన అకౌంట్‌ను ఇన్‌స్టాగ్రామ్ బ్లాక్ చేసినట్లు తెలిసింది. దీనిపై కూడా పోలీసులు దృష్టి సారించారు. ఈ కేసు దర్యాప్తు భాగంగా, అన్వేష్‌కు సంబంధించిన అకౌంట్ల వివరాలు, వీడియోల సమాచారం అందించాలని యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ సంస్థలకు పోలీసులు అధికారికంగా లేఖ రాయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో చట్టవిరుద్ధ కంటెంట్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన పరిణామాలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# చెరువుల అభివృద్ధిని వేగం చేయండి

- రెండో విడత 14 చెరువుల అభివృద్ధికి సన్నాహం
- మురుగు నీటిని తొలగించాలన్న హైడ్రా కమిషనర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** నగరంలో చెరువుల అభివృద్ధిని వేగం చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. చెరువులలో మురుగు నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి ఎక్కడా తగ్గకుండా చూడాలన్నారు. రామచంద్రాపురంలోని గంగారం చెరువుతో పాటు.. ఈర్ల చెరువును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హైడ్రా రెండో విడత చేపడుతున్న14 చెరువులలో ఈ రెండు చెరువులు కూడా ఉన్నాయనే విషయం విధితమే. వరద కాలువ ద్వారానే కాకుండా... నేరుగా మురుగు వివిధ ప్రాంతాల్లో చెరువులోకి ప్రవేశించడం, గుర్రపు డెక్కతో చెరువులు దుర్గంధభరితంగా మారడానికి గల కారణాలను పరిశీలించారు. చెరువుల్లోకి నేరుగా మురుగు నీరు చేరకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. మురుగు కాలువలన్నిటినీ అనుసంధానం చేసి ఎస్‌టీపీ (మురుగునీటి శుద్ధి కేంద్రం) వద్ద ట్రీట్ అయిన తర్వాతే చెరువులోకి చేరేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

### ఎఫ్‌టీఎల్ తగ్గొద్దు..

గంగారం చెరువు 111 ఎకరాల మేర విస్తరించి ఉంది. అలాగే ఈర్ల చెరువు 32 ఎకరాల వరకూ ఉంది. ఈ చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలు ఎట్టి పరిస్థతుల్లోనూ తగ్గవద్దని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. బఫర్ జోన్‌తో పాటు..చెరువుల వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని కూడా కాపాడాలన్నారు. పార్కులు, పిల్లల ప్లే ఏరియాలు, అన్ని వయసులవారు సేద దీరేలా సీటింగ్ ఏర్పాట్లు అన్నీ అందుబాటులోకి రావాలని సూచించారు. చెరువుచుట్టూ ఎత్తుగా పెరిగి నీడనిచ్చే చెట్లను కూడా పెంచేందుకు అవసరమైన స్థలం ఉండేలా చూడాలని సూచించారు. చెరువుల్లోకి మురుగు నీరు నేరుగా చేరకుండా ఎస్‌టీపీలు ఏర్పాటుకు, మురుగు నీరు సెడిమెంటేషన్ పాండ్ నిర్మాణానికి అవసరమైన స్థలం ఉండేలా చూసుకోవాలని సూచించారు. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్లపాపయ్యతో పాటు పలువురు అధికారులు ఈ పర్యటనలో ఉన్నారు.

# కుమ్మెర ఘటనపై కవుల కన్నీటి ప్రకటన



**నాగర్ కర్నూల్ (జనంసాక్షి) :** 'పశువులు సిగ్గుపడేలా కాళ్లతో తన్ని / పసికూనతోపాటు / రాజ్యాంగాన్ని ఖననం చేసినారు కదా' అని కుమ్మెర ఘటనపై బహుజన ఉద్యమ కవి,తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్ జూలూరు గౌరీ శంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ అంబెడ్కర్ సెంటర్ లో కుమ్మెర బాధితుల దీక్షా శిబిరంలో రెండునెలల బిడ్డను కోల్పోయి బాధితురాలైన తల్లి మౌనికను జూలూరు గౌరీశంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వసత్తాక గణతంత్ర కులాతీత / మతాతీత జన రాజ్యాంగమా / ఈ ప్రవేశిక ఆ పాపతో పాటు పంపించేయ్ " అని తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. మానవత్వానికి మానని గాయం చేసిన కుమ్మెర లాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకూడదని కలత చెంది కన్నీళ్ళతోనే రాస్తున్నామని పేర్కొన్నారు. వేయి పడగలు విప్పి పగతో బుస కొట్టే ఆధిపత్య కొమ్ములను విరిచేందుకు 'వెనుకబడిన కులాలు -వెంటాడే కలాలై' పదునెక్కుతాయని, బడుగుల యుద్ధకావ్యాలను ఆవిష్కరిస్తాయని కవితాత్మకంగా జూలూరు పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ బడుగుల బిడ్డల పొలిటి శవాల డిక్లరేషన్‌గా మారిందని ధ్వజమెత్తారు. గంగా జమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడెందుకు, ఆధిపత్య పెత్తందారు తనాలను కూకటివేళ్లతో పెకలించెందుకు సాహిత్యరంగాన్ని సమాయత్తం చేస్తామని జూలూరు తెలిపారు. ఈ దీక్షా శిబిరంలో కవులు రచయితలు తెలంగాణ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య ,ప్రఖ్యాత రచయిత రమేష్ బాబు,కవి సామాజిక ఉద్యమకారులు ఎదిరెపల్లి కాశన్న,తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వహీద్ ఖాన్,తెలంగాణ అరసం రాష్ట్ర నాయకులు కల్వకోల్ మద్దిలేటి,పార్థసారథి,క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు

- బాన్సువాడలో శృతిమించిన ఎంఐఎం ఆగడాలు
- కామారెడ్డి, నిజామాబాద్ ఘటనలపై డీజీపీకి బీజేపీ ఫిర్యాదు



**హైదరాబాద్, ఫిబ్రవరి25 (జనంసాక్షి) :** తెలంగాణలో శాంతిభద్రతలు దెబ్బతి న్నాయని, హిందువులు లక్ష్యంగా దాడులు పెరిగాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. కామారెడ్డి ఘటనలో కాంగ్రెస్ గూండాగిరి బయటపడిందన్నారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిని రామచంద్రరావు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి, నిమాజాబాద్ జిల్లాల్లో జరిగిన ఘటనలపై డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రామచంద్రరావు మీడియాతో మాట్లాడుతూ.. కొన్నిరోజుల క్రితం బాన్సువాడలో ఎంఐఎం నేతలు ఆందోళనలు సృష్టించారని తెలిపారు. ఈ ఘటనపై నిరసన తెలిపిన హిందూ యువకులను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దాదాపు 27 మంది హిందూ యువకులను జైలుకు పంపారని తెలిపారు. హిందూ కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ నేతలు దాడి చేసేందుకు యత్నించారని ఆయన అన్నారు. నిజామాబాద్‌లో అడ్వకేట్ కళ్యాణిపై ఎంఐఎం నేతలు దాడి చేశారని ఆరోపించారు. 'నామ్ కే వాస్తే' దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నారని రామచంద్రరావు మండిపడ్డారు. హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని రామచంద్రరావు తెలిపారు. చాంద్రాయణ గుట్ట, ముత్యాలమ్మ గుడి, సికింద్రాబాద్‌లో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. వీటిని ప్రోత్సహిస్తున్నది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం వద్దే హోం శాఖ ఉందని.. తెలంగాణలో మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని ఆయన విమర్శలు గుప్పించారు. పోలీసులు అరెస్ట్ చేసిన హిందూ యువకులను వెంటనే విడుదల చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రామచంద్రరావు డిమాండ్ చేశారు.

## శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అరెస్ట్

- 2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసులో చర్యలు

**కొలంబో, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** 2019 ఈస్టర్ బాంబు పేలుళ్ల కేసులో శ్రీలంక మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం తెల్లవారుజామున రాజధాని శివారులో రిటైర్డ్ మేజర్ జనరల్ సురేష్ సల్లేను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈస్టర్ ఆదివారం పేలుళ్లకు కుట్ర పన్నడం, సహాయం చేయడం మరియు ప్రోత్సహించినందుకు ఆయనను అరెస్ట్ చేశారని అన్నారు. గోటబయ రాజపక్స అధ్యక్షుడైన తర్వాత 2019లో స్టేట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ (ఎస్ఐఎస్) చీఫ్‌గా సురేష్ పదోన్నతి పొందారని, ఆత్మాహుతి బాంబుదాడులకు సహకారం అందించారని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. సురేష్ ఇస్లామిక్ బాంబర్లతో సంబంధం కలిగి ఉన్నాడని, దాడికి ముందు వారిని కలిశారని బ్రిటన్ మీడియా 2023లో వెల్లడించింది. ఆ ఏడాది జరిగిన అధ్యక్ష ఎన్నికలను రాజపక్సకు అనుకూలంగా ప్రభావితం చేసేందుకు ఈ దాడిని కొనసాగించేందుకు ఆయన అనుమతించాడని ప్రజావేగు ఒకరు మీడియాకు తెలిపారు. 2019లో ఈస్టర్ పండుగ సమయంలో దేశవ్యాప్తంగా జరిగిన బాంబు పేలుళ్లలో 45మంది విదేశీయులు మరణించగా, 500మందికి పైగా గాయపడిన సంగతి తెలిసిందే.

## ఆస్పత్రి నుంచి శరద్ పవార్ డిశ్చార్జ

**ముంబయి, ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** ఇటీవల అనారోగ్య కారణాల రీత్యా చికిత్స కోసం ఎన్‌సిపి నేత శరద్‌పవార్ పూనెలోని రూబీ హాల్ ఆసుపత్రిలో చేరారు. డీహైడ్రేషన్‌కు గురైన ఆయన్ను కుటుంబ సభ్యులు ఆదివారం ఈ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడడంతో బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం శరద్‌పవార్ బాగానే ఉన్నారు. అందుకే ఆయనను డిశ్చార్జ్ చేశాం. రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించాం అని రూబీ హాల్ ఆసుపత్రి చీఫ్ కార్డియాలజిస్ట్, ఛైర్మన్ మేనేజింగ్ ట్రస్టీ అయిన డాక్టర్ పర్వేజ్ గ్రాంట్ అన్నారు. ఃూగా, శరద్‌పవార్ ఈ నెల్లోనే ఫిబ్రవరి 9న ఛాతి ఇన్ఫెక్షన్ వల్ల ఇదే ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు. ఆరోగ్యం మెరుగుపడగానే ఆయన ఫిబ్రవరి 14న డిశ్చార్జ్ అయ్యారు.

## యూరియా కోసం సిపిఎం ధర్నా

**నల్లగొండ, ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** రాష్ట్రంలో రైతుల యూరియా కష్టాలు తప్పడం లేదు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలకు కాంగ్రెస్ పాలనలో యూరియా కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. వానకాలం, యాసంగిలోనూ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఒక్క బస్తా యూరియా కోసం ఉదయం నుంచి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి దాపురించింది.ప్రభుత్వం కొత్తగా యాప్ తీసుకొచ్చి ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని సూచించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా నల్లగొండలో యూరియా సమస్యలు తీర్చాలని సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. పానగల్లు పీఏసీఎస్ గోదాం దగ్గర స్మార్ట్ ఫోన్ పట్టుకుని బుకింగ్ కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370